RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




02.05.2024 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:19 | సంచిక:283

# రాజ్యాంగ మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు

## ఎస్సి, ఎస్టి, బిసిలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకే తనపై కేసు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మే 1అంబేడ్కర్? ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయాలని ఆరెస్సెస్? మూల సిద్ధాంతమని, ఆ సిద్ధాంతాలను అమలు చేయడానికే బీజేపీని ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. కోరుట్ల కాంగ్రెస్? సభలో సంచలన వ్యాఖ్యలు చేసిన అనంతరం హైదరాబాద్?లో ప్రెస్?మీట్? పెట్టి బీజేపీ కుట్రలను బయటపెట్టారు. కేంద్రం చేస్తున్న దాడులను మీరందరూ చూశారని, ఆరెస్సెస్? మూల సిద్ధాంతాలపై నిర్దిష్టమైన ఆరోపణ చేస్తున్నానని అన్నారు.రిజర్వేషన్లను రద్దు చేయాలనేదే బీజేపీ అజెండానని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల రద్దుపై చర్చ జరగకుండా బీజేపీ శాయశక్తులా ప్రయత్నించిందని తెలిపారు. రిజర్వేషన్ల రద్దుపై చర్చించినందుకే తనపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. గాంధీభవన్?కు వచ్చి కాంగ్రెస్? నేతలకు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. వాజ్?పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కేఆర్? నారాయణన్? ప్రసంగించారని, రాష్ట్రపతి ప్రసంగం సారాంశంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉందని తెలిపారు. రిజర్వేషన్ల రద్దు గురించి ఆధారాలతో సహా నేను వాదిస్తున్నాని అన్నారు. తన వాదనలపై సరైన వివరణ ఇచ్చుకోవాల్సిన బాధ్యత మోదీ, అమిత్? షాకు ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐ, దిల్లీ పోలీసులను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ కుట్రను తిప్పికొట్టడానికి తాను కచ్చితంగా పోరాడుతానని హెచ్చరించారు.2000 సంవత్సరంలో వాజ్?పేయి గెజిట్? నోటిఫికేషన్? విడుదల చేశారు. మీ ముందు లొంగిపోతానని ఈ దిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావట్లేదు. రాజ్యాంగంపై సమీక్షించాలని వాజ్?పేయి ప్రభుత్వం గెజిట్? ఇచ్చారు. రాజ్యాంగాన్ని మార్చడానికి జస్టిస్? వెంకటాచలయ్య కమిషన్?ను వేశారు. 2002లో వెంకటాచలయ్య కమిషన్? స్పష్టమైన నివేదిక ఇచ్చింది. రాజ్యాంగాన్ని ఏ విధంగా సవరించాలని వెంకటాచలయ్య కమిషన్? నివేదిక ఇచ్చింది. 2002లో ఇచ్చింది నివేదిక అందుబాటులో లేదు. 2004లో కాంగ్రెస్? ప్రభుత్వం రావడంతో రాజ్యాంగాన్ని మార్చే అవకాశం బీజేపీకు లేకుండా పోయింది. 2015లో పదేళ్ల తర్వాత రిజర్వేషన్లు తొలగించాలని గోల్వాల్కర్? సూచించారు. దళితులకు సమానత్వం, హక్కులు లేని హిందూ రాష్ట్రం కావాలని ఆర్?ఎస్?ఎస్? రెండో సర్?సంఘ్? చాలక్? గోల్వాల్కర్? రాశారు. గోల్వాల్కర్? చెప్పిన గడువు దగ్గరికి వచ్చింది. ఇప్పుడు రిజర్వేషన్లు రద్దుకు యత్నిస్తున్నారని' ? స్పష్టం చేశారు.

రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లు : బీజేపీ రిజర్వేషన్లు తొలగించాలనుకుంటే తాము పెంచాలనుకుంటున్నామని చెప్పారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను సవరించాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ రావాలని తెలిపారు. రిజర్వేషన్లను రద్దు కోసమే బీజేపీ 400 సీట్లు గెలవాలని చూస్తోందని ధ్వజమెత్తారు. దేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలని ఆరెస్సెస్? మౌలిక సిద్ధాంతమన్నారు.

ఇప్పటికే కొన్ని ఆరెస్సెస్? మౌలిక సిద్ధాంతాలను మోదీ, అమిత్? షా అమలు చేశారని చెప్పారు. ఎవరో ఫిర్యాదు చేస్తే తనపై నాన్? బెయిలబుల్? సెక్షన్ల కింద కేసు పెట్టారని మండిపడ్డారు. దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు ఆగమేఘాల మీద తనపై కేసు పెట్టారని దుయ్యబట్టారు. తనపై కేసు పెట్టేందుకు దిల్లీ పోలీసులను ఎంచుకున్నారు, ఎందుకంటే వారు కేంద్ర హోంశాఖ పరిధిలోనే ఉంటారు కదా అంటూ ఎద్దేవా చేశారు.

"గత లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారు. రిజర్వేషన్లు దేశాభివృద్ధికి దోహదం చేస్తాయా అని సుమిత్రా మహాజన్ అనుమానం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. 2002లో రాజ్యాంగాన్ని మారుస్తున్నామని గతంలో వాజ్‌పేయి చెప్పారు. 50 ఏళ్లు అయ్యిందనే రాజ్యాంగాన్ని మారుస్తున్నామని వాజ్‌పేయి చెప్పారు. ఈసారి బీజేపీకు ఓటు వేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడతాయి. రిజర్వేషన్లు పెంచాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి. ఈ ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలు పక్కకెళ్లాయి. ఈ ఎన్నికలు రాజ్యాంగాన్ని మార్చాలా? మార్చకూడదా అనే అంశంపై మాత్రమే జరుగుతున్నాయి. మోదీ, అమిత్? షా పోలీసులతో నన్ను బెదిరించాలని చూస్తే అది జరగదు. అలాంటి ప్రయత్నాలను విరమించుకోవాలి అని అన్నారు

## కేసీఆర్‌పై 48 గంటల పాటు ప్రచారం చేయకుండా ఈసీ నిషేధం




హైదరాబాద్, మే1బీఆర్ఎస్ అధినేత కేసీఆర్?పై 48 గంటల పాటు ప్రచారం చేయకుండా ఈసీ నిషేధం విధించింది. కాంగ్రెస్? నేతల ఫిర్యాదు మేరకు కేసీఆర్?పై ఈసీ ఈ విధంగా చర్యలు తీసుకుంది. కాంగ్రెస్? నేతలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని నిరంజన్? రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈసీ నిషేధం విధించింది. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసీఆర్?పై చర్యలకు ఈసీ పూనుకుంది.

## దండకారణ్యంలో కాల్పుల మోత

రాయ్ పూర్, మే 1 ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. కాంకేర్, నారాయణ్‌పుర్ జిల్లాల సరిహద్దుల్లో మావోయిస్టులు, భద్రతా సిబ్బంది మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నక్సల్స్ పెద్ద సంఖ్యలో హతమయ్యారు. 2 వారాల వ్యవధిలో ఈ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరగడం ఇది రెండోసారి. మహారాష్ట్ర సరిహద్దుకు సమీపంలోని తెక్‌మేట అటవీ ప్రాంతంలో మావోయిస్టులు నక్కినట్లు పోలీసులకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గ్రూప్ డీఆర్‌జీ దళాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. గాలింపు చేస్తూ నక్సల్స్ ఉన్న ప్రాంతానికి చేరుకున్నాయి. వీరిని చూసి మావోయిస్టులు కాల్పులు జరిపారు. భద్రతా దళాల ఎదురు కాల్పుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు చనిపోయారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఎన్‌కౌంటర్ సమయంలో మరికొందరు నక్సల్స్ పరారయ్యారని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో భద్రతా సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదన్నారు. ఘటనాస్థలం నుంచి ఏకే 47 తుపాకీ, పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతంలోని కాంకేర్ జిల్లాలో ఏప్రిల్ 16న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది.

## దోపిడీ అంతంకావాలంటే వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదు

**ప్రపంచములో ఉన్న కార్మికులు ఏకం కావాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి**

**మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు**

ములుగు ప్రజాబలం ప్రతినిధి 01 మే 2024 ఈ రోజు ములుగు జిల్లా కేంద్రములో ఏఐటీయూసీ మరియు గ్రామపంచాయతీ కార్మికులు మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ




శ్రమ లేకుండా మానవుడు లేడు. శ్రమ లేకుండా సంపద లేదు. శ్రమ లేకుండా మానవ జీవితమే లేదని అన్నారు. శ్రమైక జీవనసౌందర్యానికి సమానమన్నది లేనేలేదని, ఒక మనిషి శ్రమని మరో మనిషి దోచుకోవడం ప్రారంభమైన తర్వాత శ్రమతో సృష్టించబడిన సంపద పరాయికరణ చెంది ఎటువంటి శ్రమ చేయని కొద్ది మంది చేతుల్లో సంపద పోగుపడటం మొదలైందని శ్రమ పరాయీకరణతో క్రమంగా మనిషి పరాయీకరణ చెందాడని అన్నారు. దోపిడీ అంతంకావాలంటే వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదు. దోపిడీ రహిత సమాజం కోసం ఎర్ర జెండాను ఎత్తిని అమరవీరులకు జోహార్లు అర్పించారు. మేడే కేవలం ఎనిమిది గంటల పనిదినం కోసమే కాదు. శ్రామికుల శ్రమ దోపిడీని అంతం చేయాలని, కార్మిక వర్గ రాజ్యం స్థాపించడంతప్పచాలనే వారందరికీ స్ఫూర్తిని ఇచ్చేది మేడే. అందుకే ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తెంచి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు



## దేశములో కాంగ్రెస్ రాబోతుంది రాహుల్ గాంధీ గారు ప్రధాన మంత్రి కాబోతున్నారు

**హిందువుల పార్టీ అని చెప్పుకునే బీజేపీ అగరబత్తిపై కూడా జీఎస్టీ వేసింది**


**గ్యారెంటీలకే గ్యారెంటీ మన రాహుల్ గాంధీ**

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం లేదనే బీఆర్ఎస్‌ను ప్రజలు పక్కన పెట్టారు**

**జీఎస్టీ తీసుకువచ్చి 54 లక్షల కోట్లను పేదల నుంచి తీసుకున్నారు**

**ఉపాధి హామీ కూలీలతో సమావేశమైన మంత్రి వర్యులు సీతక్క గారు**

**మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ గారిని భారీ మెజార్టీ తో గెలిపించాలి అని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు విజ్ఞప్తి చేసారు.**



ములుగు ప్రజాబలం ప్రతినిధి 01 మే 2024 ఈ రోజు ములుగు మండలం లోని ఇంచేర్ల,జంగాల పల్లి జగ్గన్న పేట, మల్లం పల్లి మహమ్మద్ గౌస్ పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల దగ్గర ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే ఉపాధి హామీ పథకం తీసుఖచ్చి పేదలకు పని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు ఇస్తామని కేంద్రంలో అధికారంలోకి రాలేమని తెలిసిన బీజేపీ, ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతూ జైల్లో పెడుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. జీఎస్టీ తీసుకువచ్చి రూ.54 లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు పదేళ్లలో కూడా నెరవేరలేదన్నారు. జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేశారా ఒక్క సారి ప్రజలు ఆలోచన చెయ్యాలి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చెయ్యడమే మన లక్ష్యమని కాంగ్రెస్ నేతలకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు.

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేశారని విమర్శించారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు 10 లక్షల జీవిత భీమా ఇస్తామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

ప్రజాబలం

02.05.2024 గురువారం

# గాజాకు మద్దతుగా విద్యార్థుల నిరసన!

గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు వ్యతిరేకంగా అనేక చోట్ల ముఖ్యంగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో వెల్లడైన విద్యార్థుల నిరసన ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. దాని ప్రభావం ఇతర దేశాల మీద కూడా పడుతుండటంతో మొగ్గలోనే తుంచి వేయాలన్నట్లుగా అణచి వేసేందుకు దమనకాండ జరుపుతున్నారు. జనాన్ని తప్పుదారి పట్టించేందుకు వక్రీకరణలతో ప్రచారం చేస్తున్నారు.విద్యార్థులు, వారికి మద్దతు ఇస్తున్న అకడమీషియన్లు ముందుకు తెస్తున్న డిమాండ్లేమిటి? మొత్తంగా చూసినపుడు గాజా మీద ఇజ్రాయిల్ మారణకాండను తక్షణమే నిలిపివేయాలన్నది ప్రాథమిక అంశం. ఇజ్రాయిల్‌తో సంబంధం ఉన్న లేదా ప్రస్తుత దాడులతో లబ్ధి పొందుతున్న ఆయుధ సంస్థలలో వున్న వందల కోట్ల డాలర్ల పెట్టుబడులను విశ్వవిద్యాలయాలు ఉపసంహరించాలి. ఇజ్రాయిల్‌తో ఉన్న అకడమిక్ సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలి. గాజాలో దాడుల నిలిపివేతతో సహా మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమాలకు విశ్వవిద్యాలయాలు మద్దతు ఇవ్వాలి. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న విద్యార్థులపై దమనకాండ నిలిపివేయాలి.విద్యార్థుల ఆందోళన ఒక్క అమెరికాకే పరిమితం కాలేదు. ఐరోపాకూ విస్తరించాయి. లండన్ విశ్వవిద్యాలయ కాలేజీ విద్యార్థులు ప్రదర్శన చేశారు. గాజా మారణకాండ నిలిపివేయాలని, ఇజ్రాయిల్ నేరాలకు నిధులు ఇవ్వరాదంటూ బ్రిటన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రెంచి రాజధాని పారిస్‌లోని ప్రఖ్యాత పో యూనివర్సిటీలో పాలస్తీనా అనుకూల విద్యార్థుల ప్రదర్శనకు పోటీగా ఇజ్రాయిల్ అనుకూలురు రావటంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. పాలస్తీనా అనుకూలురు క్యాంపస్‌లోని భవనాన్ని ఆక్రమించి జెండాలను ఎగురవేశారు. విశ్వవిద్యాలయ పాలకవర్గం ఇజ్రాయిల్ దుశ్చర్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. అన్ని విశ్వవిద్యాలయాలకూ ఆందోళన విస్తరించనున్నదని చెప్పారు. టర్కీ, ఆస్ట్రేలియాలో కూడా నిరసన వెల్లడైంది. కెనడాలోని మాంట్రియల్, కాంకోర్డియా విశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఆందోళనకు దిగారు. పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ మెక్‌గిల్ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు 5,964 (మొత్తంలో 80 శాతం) మంది ఆమోదించిన విధానాన్ని విశ్వవిద్యాలయం గౌరవించాలని డిమాండ్ చేస్తూ ధర్నా ప్రారంభించారు. ఇజ్రాయిల్ కంపెనీలలో ఉన్న పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని, సంబంధాలను తెంచుకోవాలనేది కూడా ఆమోదించిన విధానంలో ఉందని వారు గుర్తు చేశారు. విద్యార్థుల అభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌పై విచారణ ముగిసేవరకు పాలస్తీనాకు అనుకూలంగా ఎలాంటి వివాదాస్పద విధానాన్ని ఆమోదించకూడదని విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాన్ని క్విబెక్ ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీన్ని అవకాశంగా తీసుకొని విశ్వవిద్యాలయం విద్యార్థులను బెదిరిస్తున్నది. ఇజ్రాయిల్‌కు యుద్ధ విమానాలను సరఫరా చేసిన లాక్‌హీడ్ మార్టిన్, సాఫ్రాన్ అనే ఒక ఫ్రెంచి కంపెనీలో రెండు కోట్ల డాలర్లకు పైగా ఉన్న మెక్ గిల్ విశ్వవిద్యాలయ పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ఓటింగ్‌ను గౌరవించేంత వరకు ధర్నా కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. లండన్‌లో వివిధ తరగతులకు చెందిన వారు రెండు లక్షల మంది ప్రదర్శన చేశారు. పాలస్తీనాకు సంఘీభావంగా జరుగుతున్నవాటిలో ఇది పన్నెండవది.

అమెరికా విశ్వవిద్యాలయాల్లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్నదని ఆరోపించిన అధికార యంత్రాంగం ఆ సాకుతో విద్యార్థులను అణచేందుకు పూనుకుంది. పలు చోట్ల వందలాది మందిని అరెస్టు చేసింది. అనుమతి లేకుండా ప్రాంగణాలలో ప్రవేశించారంటూ తప్పుడు కేసులు బనాయించారు. గుడారాలను తొలగించి ధ్వంసం చేశారు. ఈ చర్యలకు నిరసనగా బోస్టన్ తదితర చోట్ల అనేక మంది విద్యార్థులకు మద్దతుగా నినాదాలు చేశారు. తమ కాలేజీతో సంబంధం లేని వారు విద్యార్థుల్లో చొరబడి యూదు వ్యతిరేకతను రెచ్చగొట్టారని, యూదులను చంపాలని ప్రేరేపించారని దీన్ని సహించేది లేదంటూ కాలేజీ యాజమాన్యం ప్రకటన చేసింది. అలాంటిదేమీ లేదని విద్యార్థులు ఖండించారు. ఇజ్రాయిల్ అనుకూల ప్రదర్శకులే రెచ్చగొడుతూ మాట్లాడారని పేర్కొన్నారు. మసాచుసెట్స్ సాంకేతిక సంస్థ కూడా అలాంటి ఆరోపణలే చేసింది. తొలుత కొలంబియా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిరసన ప్రారంభించారు. తరువాత దేశమంతటా వ్యాపించింది. దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పట్టాల ప్రదాన కార్యక్రమాన్ని అడ్డుకుంది. సినీదర్శకుడు జాన్ ఎం చు ప్రధాన వక్తగా చేయాల్సిన ప్రసంగాన్ని రద్దు చేశారు. పాలస్తీనియన్లకు బహిరంగంగా మద్దతు తెలపటమే అతను చేసిన తప్పిదం.

ఇజ్రాయిల్ దురాగతాలకు వ్యతిరేకత వెల్లడిస్తున్న విద్యార్థుల నిరసనలను అణచివేస్తున్న తీరు అమెరికా చెప్పే మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య కబుర్ల వంచను వెల్లడిస్తున్నది. విద్యార్థుల మీదనే కాదు. కొన్ని చోట్ల రోడ్ల మీద ఉన్న ఇతర పౌరులను కూడా అమెరికా పోలీసులు వదల్లేదు. అట్లాంటా ఎమోరీ విశ్వవిద్యాలయంలో టాసర్ (విద్యుత్) తుపాకులు, భాష్ప వాయు ప్రయోగం కూడా చేశారు. కొన్ని చోట్ల రబ్బరు బుల్లెట్లను కాల్చారు, అశ్విక దళాన్ని మోహరించారు. మరికొన్ని చోట్ల విద్యా సంస్థల పరిసర భవనాలపై తుపాకులతో కాపాలా ఉన్న భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. పలు చోట్ల మిలిటరీ దుస్తులతో ఉన్న దళాల కవాతు జరిపి భయపెట్టాలని చూశారు. టెక్సాస్ విశ్వవిద్యాలయాన్ని పోలీసులు అదుపులోకి తీసుకోవటంతో తాము తరగతులను నిర్వహించేది లేదని, ఇతర విద్యా సంబంధ పని కూడా చేసేది లేదని అక్కడి సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవైపు ఎన్నికలు, మరోవైపు ఇజ్రాయిల్‌కు మద్దతుగా మరింతగా ముందుకెళితే నిరసనలు హింసాత్మకంగా మారితే తన పరిస్థితి ఏమిటన్న ఆందోళనలో జో బైడెన్ ఉన్నట్లుగా చెబుతున్నారు. న్యూయార్క్ విశ్వవిద్యాలయ గౌల్డ్ ప్లాజా భవనాన్ని ఆక్రమించి ధర్నాకు దిగిన వారు ఖాళీ చేయకపోతే శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అధికారులు చేసిన బెదిరింపులను ఖాతరు చేయలేదు. ఇలా అనేక చోట్ల జరిగింది. గాజా పౌరులు ఎదుర్కొంటున్న ముప్పు కంటే తామెదుర్కొంటున్నది చాలా స్వల్పమని విద్యార్థులు బదులు చెబుతున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా వెయ్యి మంది బోధనా సిబ్బంది విశ్వవిద్యాలయ అధ్యక్షుడికి ఒక లేఖ రాశారు. సమాజంలో ఆర్థిక పరమైన అంశాలతో జరిగే ఆందోళనలకు విద్యార్థులు మినహాయింపు కాదు. గత కొద్ది రోజులుగా అమెరికా, ఐరోపాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఆర్థిక డిమాండ్లు లేవు. గాజాలో మారణకాండ సాగిస్తున్న యూదు దురహంకార ఇజ్రాయిల్, దానికి సంపూర్ణ వత్తాసు పలుకుతున్న తమ పాలక వర్గాలకు వ్యతిరేకంగా చైతన్యయుతంగా సాగిస్తున్న ఉద్యమం ఇది. గతంలో వియత్నాంలో అమెరికా సాగించిన దురాక్రమణ మీద పెద్ద ఎత్తున విద్యార్థులు వెల్లడించిన తరువాత ఒక అంతర్జాతీయ సమస్య మీద మరోసారి ఈ పరిణామం సంభవించింది. ఇది కేవలం ఇజ్రాయిల్ తీరునే కాదు దానికి మద్దతుగా ఉన్న అమెరికా మధ్యప్రాచ్య వైఖరిని కూడా వ్యతిరేకించటమే.

## జగన్ గారు...నవసందేహాలు

### షర్మిల లేఖ

విజయవాడ, మే 1 సీఎం జగన్ కు ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలబుధవారం బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిపై తాము అడుగుతున్న 'నవ సందేహాలు'కు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

లేఖలో నవ సందేహాలివే

1) ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన విషయం వాస్తవం కాదా?
2) సాగు భూమినిచ్చే కార్యక్రమాన్ని ఎందుకు నిలిపేశారు?
3) 28 పథకాలను అర్ధంతరంగా ఎందుకు ఆపివేశారు ?
4) ఎస్సీ, ఎస్టీ పునరావాస కార్యక్రమం రాష్ట్రంలో ఎందుకు నిలిచిపోయింది?
5) ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం పెట్టిన విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు ఎందుకు తీసేశారు?
6) దళిత, గిరిజన సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి ఎందుకు సీట్లు నిరాకరించారు?
7) ాఅ, ాలపై రాష్ట్రంలో దాడులు పెరిగాయి. ఇది మీ వివక్ష కాదా?
8) దళిత డ్రైవర్ ను చంపి సూట్ కేసులో డోర్ డెలివరి చేసిన ఓఒఅని ఎందుకు సమర్థిస్తున్నారు?
9) స్టడీ సర్కిల్స్ కి నిధులు ఇవ్వకుండా వాటిని ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు?. అంటూ బహిరంగ లేఖలో ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానం చెప్పాలంటూ లేఖలో డిమాండ్ చేశారు.

మరోవైపు, వైఎస్ షర్మిల ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తోన్న ఆమె గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నారు. అటు, వైసీపీ తరఫున ఎంపీ అవినాష్ రెడ్డి బరిలో నిలిచారు.

## గాజు గ్లాసు గందరగోళం

విజయవాడ, మే 1 తంత్ర అభ్యర్థులకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించడంపై జనసేన హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై బుధవారం విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం హైకోర్టుకు వివరణ ఇచ్చింది. జనసేన పోటీ చేసే 21 అసెంబ్లీ స్థానాల్లో ఎంపీ అభ్యర్థులకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించబోమని ఎన్నికల సంఘం న్యాయస్థానానికి తెలిపింది. అలాగే, 2 లోక్ సభ స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులకు సైతం గాజు గ్లాస్ గుర్తు కేటాయించబోమని స్పష్టం చేసింది.

## స్కూళ్లకు బెదిరింపులు

న్యూఢిల్లీ, మే 1 ాంబు బెదిరింపులతో దేశ రాజధాని ఉలిక్కిపడింది. ఢిల్లీ, నోయిడా ప్రాంతాల్లో పదుల సంఖ్యలో స్కూళ్లకు ఏకకాలంలో బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. దాదాపు 50కి పైగా పాఠశాలలకు ఈ-మెయిల్ వచ్చినట్లు తెలుస్తోంది. బెదిరింపుల నేపథ్యంలో విద్యార్థులను ఇంటికి పంపించారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు ఆయా స్కూళ్లకు చేరుకుని పిల్లలను తీసుకెళ్లారు. ఆపై పాఠశాలల్లో బాంబు స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. షాలిమార్ గార్డెన్‌లో ఉన్న ఢిల్లీ కాన్వెంట్ స్కూల్‌కు ఈ-మెయిల్ వచ్చింది. ఈ మెయిల్ ఉదయం 7.00 గంటలకు వచ్చింది, దీనిని పాఠశాల యాజమాన్యం ఇప్పుడు చూసి 112కి కాల్ చేసింది. పోలీసులు స్కూల్‌లో సోదాలు చేసినా బాంబు లభ్యం కాలేదు. స్కూల్ యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అటు ఢిల్లీలోని ఫైర్ స్టేషన్ 60కిపైగా కాల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ స్కూళ్లకు బాంబు బెదిరింపుల వెనుక ఒకే వ్యక్తి హస్తం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# పోలవరం నిర్వాసితులకు పవన్ విరాళం

ఏలూరు, మే1 ఇల్లు, వాకిలి లేక తట్టా బుట్టా చేతబట్టుకుని నలిగిపోతున్న పోలవరం నిర్వాసితులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ విరాళం ప్రకటించారు. తన కష్టార్జితం నుండి 1 కోటి రూపాయల విరాళం ఇస్తున్నట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెంలో మంగళవారం నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం అనేది కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ప్రాజెక్టును నిర్మించడానికి కేంద్రం సుముఖంగానే ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిర్వాసితులైన 1.6 లక్షల మందికి పునరావాసం కల్పించడం అనేది ప్రాజెక్టులో కీలకమన్నారు. ఇందుకోసం సుమారు రూ. 33వేల కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అవసరం అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తగిన మొత్తంలో భరించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఒక ఏటీఎంలా వినియోగించుకుంది తప్పితే ... ప్రాజెక్టు పూర్తికి కనీసం చొరవ చూపలేకపోయిందని విమర్శించారు. ఈ అద్భుతమైన ప్రాజెక్టును అందించేందుకు వారే చొరవ తీసుకొని ప్రతి వస్తువు కొనుగోలులో ఒక పైసా చొప్పున పోలవరం ఆర్ అండ్ ఆర్ సెస్ నిధికి సొమ్ములు అందించాలన్నారు. ఇలా 6 నెలలు సెస్ నిధికి డబ్బు జమ అయితే ప్రాజెక్టును 2027 కల్లా పూర్తిస్థాయిలో నిర్మించుకోవచ్చని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 72 శాతం మేర పూర్తయ్యింది. మిగతా పనుల్ని పూర్తి చేయకుండా వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే రివర్స్ టెండరింగ్ అంటూ కొత్త విధానాల పేరు చెప్పి ప్రాజెక్టును అటకెక్కించారు. నిధులు అవసరమైనప్పుడు బిల్లులు పెట్టుకోవడం కేంద్ర నుంచి నిధులు తెచ్చుకోవడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ఏటీఎం యంత్రంలా వైసీపీకి పోలవరం ఉపయోగపడింది. అతి పెద్ద ప్రాజెక్టును, ఆంధ్రప్రదేశ్ కు తలమానికంగా మారే అద్భుత ప్రాజెక్టు నిర్మాణాన్ని వైసీపీ పూర్తి నిషేధిత ప్రాంతంగా చేసి అక్కడ ఏమి జరుగుతుందో కూడా బయటకు వారు తెలుసుకోలేని విధంగా చేసింది. ప్రాజెక్టు గురించి మంత్రులను అడిగితే వెటకారపు సమాధానాలు, వెకిలి భావాలు పలికించడం తప్ప ప్రాజెక్టు గురించి ఎప్పుడు మాట్లాడలేదని' పవన్ కళ్యాణ్ విమర్శించారు.వైసీపీ పాలనలో మద్యం అమ్మకాల్లో రూ. 41వేల కోట్లు, ఇసుక దోపిడీలో రూ. 45 వేల కోట్లు పక్కదారి పట్టాయని పవన్ ఆరోపించారు. అవినీతి చేయకపోతే పోలవరం ఎప్పుడో ప్రజలకు అందుబాటులోకి వచ్చేదన్నారు. కేంద్రం పెద్దలను పోలవరం గురించి అడిగితే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సంక్లిష్టత తెలియజేశారు. ప్రాజెక్టు నిర్మాణం కంటే పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయడం ప్రధానమన్నారు. పోలవరం ప్రాజెక్టును నిర్మించుకోవడం 5 కోట్ల ఆంధ్రుల బాధ్యతగా తీసుకుందాం, ప్రాజెక్టు ముంపులో సర్వం కోల్పోయి ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేసిన గిరిజనులకు అండగా నిలిచే బాధ్యతను తీసుకుందామని పిలుపునిచ్చారుప్రజల వద్ద నుంచి పైసా పైసా కూడబెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి ముందడుగు వేయాలన్న పవన్... ఈ సెస్ నిధికి మొదటగా తాను సొంత డబ్బు రూ.1 కోటిని పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సెస్ నిధికి జమ చేస్తానని స్పష్టం చేశారు. మోదీతో ఉన్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకొని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి తగిన సాయం కోరతాను.

ఆరు నెలల్లో సెస్ ద్వారా సేకరించిన సొమ్మును పునరావాసానికి వినియోగించి 2027 కల్లా పోలవరంతో పాటు అనుబంధ ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత తీసుకుందామని పవన్ కళ్యాణ్ అన్నారు. వైసీపీ పాలనలో జలవనరుల శాఖ మంత్రికి నీళ్ల గురించి తెలియదు. పోలవరం ప్రాజెక్టు బతుకు వ్యథలు కనిపించవు అని ఎద్దేవా చేశారు. ప్రతి సభలోనూ తండ్రిలేని బిడ్డను అని చెప్పుకొనే జగన్ కు... పోలవరం ప్రాజెక్టు ముంపులో ఊళ్లు లేని బిడ్డలు, రోడ్డున పడ్డ బిడ్డలు కనిపించలేదా అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ రూ. 33 వేల కోట్ల ఇవ్వడానికి ముందుకురాని వైసీపీ ప్రభుత్వం... ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేసేందుకు రూ.1300 కోట్లు, మళ్లీ వాటిని తొలగించేందుకు మరో 1000 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

# మాడు పగిలే ఎండలు

హైదరాబాద్, మే 1 మే నెల వచ్చేసింది. మాడు పగిలిపోతోంది.. బయటికెళ్తే ఎండ, వేడి మూమూలుగా లేవు..! అప్పుడే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండల ధాటికి ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. వడగాలులు, ఉక్కపోత తారెత్తిస్తున్నాయ్. పలుచోట్ల 45 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాయలసీమ, ఉత్తర తెలంగాణలో ఎండ తీవ్రత గరిష్ఠ స్థాయికి చేరింది. అయితే మరో 4 రోజులపాటు ఎండలు మరింత పెరగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడంతోపాటు.. తీవ్ర వడగాలులు వీచే అవకాశముంది. తెలంగాణలో మరో నాలుగు రోజులపాటు వడగాలులు తప్పవని, ఎండల తీవ్రత కూడా పెరిగే అవకాశముందని పేర్కొంది. హైదరాబాద్‌లో పెరిగిన ఎండతీవ్రత నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఎండలు మండుతున్నాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే.. ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, ాఖూఖీ నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది. అటు కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, బాపట్ల జిల్లాల్లో 44 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయి.తెలంగాణ, ఏపీ అనే కాదు.. దేశంలోని చాలా ప్రాంతాలు నిప్పుల కొలిమిలా మారిపోయాయి. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 45డిగ్రీల మార్కును దాటి.. ఎక్కువగా నమోదవుతున్నాయి. గత ఏడాది నమోదైన రికార్డులను బద్దలు కొడుతూ వేసవిలో దేశం భగభగ మండిపోతోంది. ఈ వేడి వాతావరణానికి కారణం కాలుష్యం, తత్ఫలితంగా జరుగుతున్న వాతావరణ మార్పులు అని నిపుణులంతా చెప్పే సమాధానం..

సమ్మర్ హీట్.. ఎలక్షన్ హీట్..

మొత్తంగా.. ఆంధ్రా, తెలంగాణల్లో సమ్మర్ హీట్.. ఎలక్షన్ హీట్.. రెండూ ఓ రేంజ్‌లో ఉన్నాయ్.. ఇటు చూస్తే ఎలక్షన్లు.. ఇంట్లో కూర్చుంటే ఓట్లు పడవ్.. అటు చూస్తే మండే ఎండలు.. బయటికెళ్తే మంటెక్కిపోతోంది.. ఈ పరిస్థితుల్లో అభ్యర్థులు, కార్యకర్తలు, బహిరంగసభలకు వచ్చే జనాలు ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

## హైపర్ ఆది ప్రచారం

రాజోలు నియోజవర్గ జనసేన కూటమి అసెంబ్లీ అభ్యర్థి దేవా వరప్రసాద్ ఎన్నికల ప్రచార ర్యాలీలో జనసేన స్టార్ క్యాంపెనర్ హైపర్ ఆది పాల్గొని ప్రచారం చేసారు. మలికిపురం మండలం రామరాజులంకలో, సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లెలో భారీగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైపర్ ఆదికి ఘన స్వాగతం పలికారు. రామరాజులంకలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైపర్ ఆది మాట్లాడుతూ వైసిపి పై పంచుల వర్షం కురిపించారు.. రాజోలు విద్యావంతుడు దేవర ప్రసాద్ ను గెలిపించాలనీ, పిఠాపురంలోనూ రాజోలు లోను బ్యాలెట్ మిషన్లో నాలుగో నెంబర్ వచ్చిందని ఆయన అన్నారు, కచ్చితంగా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన సూచించారు. నేను వృత్తి రీత్యా కమెడిన్ నీ అనీ, రాజకీయాలలో వైసిపి నాయకులు నిజమైన కమిడియన్ల అని విమర్శించారు. దేవ వరప్రసాద్ మాట్లాడుతూ తన ప్రచారానికి వచ్చిన హైపర్ ఆదికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని నియోజకవర్గ సమస్యలపై తనకు అవగాహన ఉందని, కచ్చితంగా ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడతానని దేవ వరప్రసాద్ అన్నారు.

## 5.5 కోట్ల గంజాయి లిక్విడ్ పట్టివేత

అల్లూరి అన్నవరం సమీపంలో 52 కేజీలు గంజాయి లిక్విడ్ ను స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు చింతపల్లి ఏ ఎస్ పి ప్రశాంత్ శివ కిషోర్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో, సమావేశంలో మాట్లాడుతూ ఒరిస్సా సరిహద్దు లోని తయారవుతున్న, రవాణాకు సిద్ధంగా ఉన్న లిక్విడ్ గంజాయిని, అది తయారు చేసే పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.దీని విలువ సుమారు 5.5 కోట్లు ఉంటుందని, అలాగే వేరే రాష్ట్రలలో దీని విలువ ఇంకా ఎక్కువ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దీనికి సంబందించి,శ్రమించి సక్సెస్ అయిన చింతపల్లి సీఐ రమేష్ ను, అన్నవరం ఎస్సైను, మరియు సిబ్బందిని యాఖ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందచేశారు.

## చిరుత సంచారం రికార్డు

రంగారెడ్డి శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఆవరణలో ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన కెమెరా లో చిరుత సంచారహిస్తున్న చిత్రాలు రికార్డయ్యాయి. మూడు రోజులుగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ ప్రాంతంలో చిరుత కోసం గాలింపు చేస్తున్నారు. చిరుత జాడ కోసం ఫారెస్ట్ అధికారులు 25 కెమెరాలు, ఐదు బోన్లు ఏర్పాటు చేశారు . ఓ బోన్ ముందు చిరుత సంచరిస్తున్న ఫోటోలు లభ్యం అయింది. గొల్లపల్లి, రషీద్ గూడ, బహదూర్ గూడ,చిన్న గోల్కొండ ఎయిర్ పోర్ట్ చుట్టుపక్కల ప్రాంతాల రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ప్రజలు ఉదయం, రాత్రి, వేళల్లో ఒంటరిగా రోడ్డుపైకి వెళ్లవద్దని ఫారెస్ట్ అధికారుల విజ్ఞప్తి చేసారు.

## కుప్పం ప్రచారంలో లక్ష్మీ పార్వతి

చిత్తూరు జిల్లా కుప్పంలో ఎన్నికల ప్రచారంలో తెలుగు అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మీపార్వతి పాల్గోన్నారు. 23, 24 వ వార్డుల్లో పర్యటించారర. లక్ష్మీపార్వతి కి రేస్కో చైర్మన్ సెంథిల్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న లక్ష్మీపార్వతి, రాబోయే ఎన్నికల్లో కుప్పంలో ఎమ్మెల్యేగా భరత్ ను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, భరత్ సతీమణి దుర్గ,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి మరియు కౌన్సిలర్లు సయ్యద్ అలీ, హంసా సోమశేఖర్, మణి, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## కూటమి మేనిఫెస్టో తో అందరికీ న్యాయం

నరసాపురం కూటమి మేనిఫెస్టో తో అందరికీ న్యాయం జరుగుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సభ్యులను గెలిపించడం తోనే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉంటారన్నారు.కూటమి అభ్యర్థులు గుర్తులు కమలం, గాజుగ్లాసు ను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.రాజధాని, పోలవరం పూర్తి కావాలంటే చంద్రబాబు నాయుడు రావాలి అన్నారు.

# సమాజ సేవలో పద్మజా నాయుడు

పద్మజా నాయుడు (నవంబర్ 17, 1900- మే 2, 1975) స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ గా పని చేసిన మహిళ. ఆమె హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంయుక్త వ్యవస్థాపకురాలు. పురుషుల ఆధిపత్య ప్రజా రంగంలో, సామాజిక సేవకురాలిగా, రాజకీయ నాయకురాలిగా, పాలకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.పద్మజా నాయుడు 1900 నవంబర్ 17న హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె (బెంగాలీ) తల్లి ప్రఖ్యాత కవి, భారత స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు. ఆమె (తెలుగు) తండ్రి ముత్యాల గోవిందరాజులు నాయుడు వైద్యుడు. ఆమెకు జైసూర్య, లీలమణి, ఆదిత్య, రణధీర అనే నలుగురు తోబుట్టువులు.పద్మజా నాయుడు పెద్దగా చదువు కోలేదు. చిన్ననాడు చేరిన మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ళు మాత్రమే చదివారు. బాల్యంలో తరుచుగా అనారోగ్యానికి గురికావడంతో ఆమె చదువు సరిగా సాగలేక పోయింది. ఆమె నేర్చుకున్న విద్య, సంస్కారం అంతా తన తల్లి వివాసమైన గోల్డెన్ థ్రెషోల్డ్‌కు వచ్చి పోయే వారి మధ్యే సాగి పోయింది.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వర్క్స్ శాఖను ఏర్పాటు చేసి ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రజారోగ్య పరిరక్షణకై ఆమె ఎంతో మంది ముస్లిం స్త్రీలను సభ్యులుగా చేర్చుకొని ప్లేగు రిలీఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. పౌరుల స్వేచ్ఛ కొరకు, జాగిర్దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించ బడిన స్వదేశీ లీగ్ అనే సంస్థకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలోనే, ఆమె తన సంపాదకత్వంలో 'వన్ వరల్డ్' అనే పత్రికను నడిపారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితులైన కొందరు ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించగా, సంస్థకు పద్మజా నాయుడు సహకారాన్ని అందించారు. 1935లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడి నప్పుడు, రైతుల దుర్భర పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి ఏర్పడిన హైదరాబాద్ సహాయక సంఘానికి ఆమె అధ్యక్షురాలుగా వ్యవహరించారు. అనేక ప్రాంతాలు పర్యటించి, భాధితులకు తక్షణ సహాయం అందేలా ఏర్పాట్లు చేశారు.

1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. అప్పటికి మహిళలకు ప్రత్యేకమైన జైళ్ళు లేకపోవడం, పలుకుబడి కలిగిన కుటుంబానికి చెందిన వారు కావడం మూలాన ఆమెను హయత్ నగర్ లోని బేగం గారి దేవిడిలో సకల సౌకర్యాలు కలిగిన రాజభవనంలో నిర్బంధించారు. దానికి ఆమె సంతోషించక తనతో పాటు అరెస్ట్ అయిన తక్కిన మహిళలకు ఎందుకు ఆ వసతులు కల్పించలేదని ప్రశ్నించారు. చైనా యుద్ధ సమయంలో ఆమె తనకున్న విలువైన బంగారు ఆభరణాలను నేషనల్ డిఫెన్స్ ఫౌండేషన్ కు సమర్పించారు. భారతదేశం నుండి " క్రమబద్ధమైన బ్రిటీష్ ఉపసంహరణ" కోరుతూ మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఖాదీ గురించి గాంధీ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేందుకు, విదేశీ వస్తువులను బహిష్కరించడానికి కృషి సల్పారు.

పద్మజా నాయుడు భారత రాజ్యాంగ సభకు 1950 లో ఎన్నికై రెండేళ్ళు ఆ పదవిలో కొనసాగారు. ఆ తరువాత ఆమె 1956 నుండి 1967 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా తల్లితో పాటు పనిచేసిన పద్మజ, 21 యేళ్ల వయసులోనే హైదరాబాదులో భారత జాతీయ కాంగ్రెస్ సహ వ్యవస్థాపకురాలు అయ్యారు. స్వాతంత్ర్యానంతరం పద్మజా నాయుడు పార్లమెంటుకు ఎన్నికైనారు. కానీ అనారోగ్యం వల్ల రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. అర్ధ శతాబ్దానికి పైగా ఉన్న ఆమె ప్రజా జీవితంలో, స్వచ్ఛంద సేవలో ఔత్సాహికురాలై, ఆమె మానవ సంక్షేమ నిర్దేశిత, అంతర్జాతీయ మానవతా సంస్థ రెడ్‌క్రాస్ సొసైటీ తో సంబంధం కలిగి ఉండేది. బంగ్లాదేశ్ శరణార్థుల సహాయచర్య లప్పుడు భారత రెడ్ క్రాస్ సంస్థ ఛైర్ పర్సన్ గాను పని చేసి, ప్రముఖ పాత్ర పోషించారు. పద్మజా నాయుడుకు భారత్ సేవక్ సమాజ్, అఖిల భారత హస్తకళల బోర్డు, నెహ్రూ స్మారక నిధి వంటి సంస్థలతో అనుబంధం ఉండేది. పద్మజ తన కవితా సంకలనం "ది ఫెదర్ ఆఫ్ డాన్" పేరుతో 1961లో ప్రచురించారు. 1975లో పద్మజా నాయుడు స్మృత్యర్థం డార్జిలింగులోని జంతు ప్రదర్శన శాలను పద్మజా నాయుడు హిమాలయ జంతు ప్రదర్శన శాలగా మార్చగా, నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేశారు. పద్మజా నాయుడు తన తల్లి (సరోజిని నాయుడు) నివాసం ది గోల్డెన్ థ్రెషోల్డ్‌ను 1970 లలో హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి (యుఒహెచ్) అప్పగించారు. భారతజాతికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. పద్మజా నాయుడు 1975 మే 2 న పరమపదించారు.

# పత్రికా స్వేచ్ఛయే ప్రగతికి సోపానమా!

ప్రపంచవ్యాప్తంగా ఐరాస సారథ్యంలో ప్రతి ఏటా 03 మే రోజున 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం' నిర్వహించుట ఆనవాతీగా వస్తున్నది. 1991లో యునెస్కో నిర్వహించిన పత్రికా స్వేచ్ఛ సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం ఐరాస జనరల్ అసెంబ్లీ 1993లో 03 మే రోజున ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం జరుపుకోవాలని నిర్ణయించారు. 30వ దినోత్సవాన్ని సభ్యదేశాల 03 మే 2023న ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం-2024 నినాదంగా 'పర్యావరణ పరిరక్షణ పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛ ప్రాధాన్యం' అనే అంశాన్ని తీసుకున్నారు. పత్రికలు ప్రజా గొంతుకలుగా ఎనలేని సేవలను అందిస్తున్నాయి. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రభుత్వ పథకాల విశ్లేషణలు/విమర్శలు, అనుకూల ప్రతికూలతలు, అవినీతిపరుల/ స్కామ్ బండారాల్ని బయట పెట్టడం, మానవ హక్కుల పరిరక్షణ సేవలు, విజ్ఞాన/వినోద/క్రీడ/రాజకీయ సమాచార వితరణలు, ప్రజా సమస్యలకు గళం కలపడం లాంటి అంశాల్లో పత్రికలు అద్వితీయ సేవలు అనుదినం అందిస్తున్నాయి. కరోనా పలు వేవ్‌ల విజృంభన అకాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడంతో జీవన చక్రం సజావుగా సాగేలా చూడడం, ప్రజలకు నిరంతరం అత్యవసర సేవలను అందించడం లాంటి సేవలను పత్రికలు బాధ్యతగా అందించడం చూసాం. లపత్రికా స్వేచ్ఛకు సంబంధించిన మౌళిక సూత్రాలు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ చర్యలు, పత్రికల స్వతంత్రతను కాపాడటం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన జర్నలిస్టులకు నివాళులు అర్పించడం లాంటి చర్యలను ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినం వేదికలను వాడుకుంటారు. 'కరోనా-పాండెమిక్' సంక్షోభంలో 'ఇన్ఫో-డెమిక్' తరహాలో పత్రికలు ప్రజలను చైతన్య పరచడం, కరోనా క్రమశిక్షణలను వివరించడం చూసాం. నేటి కొన్ని పత్రికలు తమ తమ స్వంత ఎజెండాలు/అనుబంధాలతో ప్రజలకు నమ్మదగిన సమాచారాన్ని అందించడంలో విఫలం అవుతున్నాయనే విమర్శలను మూట కట్టుకుంటున్నాయి. జర్నలిస్టుల విధి నిర్వహణ పలు సందర్భాల్లో ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా కూడా మారిన ఉదాహరణలు ఎన్నో చూశాం. ప్రపంచవ్యాప్తంగా అధిక దేశాల్లో పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లుతున్నట్లు తేలింది.

ప్రస్తుత ప్రభుత్వాలు పత్రికా వ్యతిరేక విధానాలతో కొందరిని జాతి-వ్యతిరేక జర్నలిస్టులుగా ముద్ర వేసి బెదిరింపులు, పత్రికల గొంతులను నొక్కడం, పత్రికారంగంపై ఆదిపత్య ధోరిణి పెరిగాయనే వార్తలు వింటున్నాం. ప్రభుత్వ ధోరిణిని విమర్శించే పత్రికా యాజమాన్యాలు, విలేకరులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టుల విధులకు ఆటంకంగా నిలుస్తూ, ప్రభుత్వంపై విమర్శనాత్మక వ్యాసాలను రచించే వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతూ, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తోందని పలు నివేదికలు తెలియజేస్తున్నాయి. పత్రికా విలేకరుల కదలికలపై నిఘా పెట్టడం, పోలీసుల బెదిరింపులు, రాజకీయ నాయకులు నిఘా పెట్టడం, హింసా ప్రవృత్తిని కనబర్చడం, నేర గ్రూపుల హింసలు, అవినీతి అధికారులు/రాజకీయ నాయకుల బెదిరింపులు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నాయని తెలిపింది. హిందుత్వ భావనలతో పత్రికా స్వేచ్ఛకు అడ్డుతగులుతూ, కొందరు విలేకరుల ప్రాణాలు తీసే స్థాయికి హింసా ధోరిణి పెరిగిందని నివేదికలు వివరిస్తున్నాయి. కరోనా నిబంధనల పేరుతో గత సంవత్సర కాలంగా పత్రిక విలేకరులపై దాడులు పెరిగాయని, కాశ్మీర్‌లో పోలీసులు, మిలిటరీ, పారామిలటరీ దాడులతో పత్రికా స్వేచ్ఛ పతన స్థాయిలోకి పడిపోయిందని వింటున్నాం.

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక-2023లో ఉన్న 180 దేశాల్లోని 52 దేశాలు మాత్రమే ప్రత్రికా స్వేచ్ఛను పూర్తిగా అనుభవిస్తున్నాయని నివేదిక తెలియజేసింది. సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం 31 దేశాల్లో పత్రికా గొంతు పూర్తిగా (వెరీ బ్యాడ్) నొక్కడం జరుగుతోందని, భారత్ లాంటి 97 దేశాల్లో పాక్షికంగా (బ్యాడ్) విఘాతం కలుగుతోందని వర్గీకరించింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో 1వ స్థానంలో నార్వే, 2వ స్థానంలో ఐర్లాండ్, 3వ స్థానంలో డెన్మార్క్, 4వ స్థానంలో స్వీడెన్, 5వ స్థానంలో ఫిన్‌లాండ్ దేశాలు సగర్వంగా నిలిచాయి. భారతదేశం 161వ స్థానంలో నిలువగా పొరుగు దేశాలు నేపాల్ 76వ స్థానం, పాకిస్థాన్ 150, బంగ్లాదేశ్ 163వ స్థానాల్లో ఉండడం జరిగింది. పత్రికా స్వేచ్ఛ జాబితాలో చివరన నార్త్ కొరియా(180 స్థానం), చైనా(179), వియత్నాం(178), ఇరాన్(177) దేశాలు పత్రికల గొంతును నొక్కడంలో ముందున్నాయి. పత్రికా స్వేచ్ఛకు విలువ ఉన్నపుడే ప్రభుత్వ పథకాల్లోనే కాకుండా ఇతర వ్యవస్థలో జరుగుతున్న లోపాలు బయట పడతాయని గమనించాలి. పత్రికా స్వేచ్ఛకు పట్టం కట్టిన దేశాల్లో అవినీతి అంతం కావడం, సుపరిపాలన సాధ్యపడడం, ప్రజానీకానికి మేలు జరగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయని గుర్తుంచుకోవాలి. పత్రికల గొంతును నులిమితే అన్యాయానికి పట్టాభిషేకం చేసినట్లే అని గమనించాలి. పత్రికలే ప్రజల గొంతులు, సమాచార మాధ్యమాలే అన్యాయ అంత సంకేతాలని అందరం నమ్ముదాం. పత్రికా స్వేచ్ఛను పెంచి పోషిద్దాం.

# కొత్త లేబర్ కోడ్‌లు.. కార్మికుల మెడకు ఉరితాళ్లు

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలస పాలనలో భారత కార్మికులు కూడా దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. రోజుకి 12 నుండి 15 గంటలు పనిచేశారు. ఎటువంటి హక్కులు లేవు. తమ పరిస్థితులను మెరుగు పరుచుకునే ఆలోచనకు కార్మికులు వచ్చారు. చికాగో కార్మికుల పోరాటానికి ముందే భారతీయ రైల్వే కార్మికులు 1862లో 8 గంటల పని డిమాండ్ చేస్తూ మొట్టమొదటి సమ్మె చేశారు. సమ్మెపై వలస పాలకులు తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. కొందరు కార్మికులు ప్రాణాలు కూడా కోల్పోయారు. దేశంలో, అధికార మార్పిడి తర్వాత భారత పాలకులు, వలస పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలనే అమలు జరిపారు. నెహ్రూ ప్రభుత్వం పాలనలో సంఘటిత రంగంలోని కార్మికులు 1960 జూలై 11 అర్ధరాత్రి నుంచి సమ్మె చేశారు. ప్రభుత్వం తీవ్రమైన అణచివేతకు పూనుకుంది. తుపాకులతో పోలీసులు కార్మికులపై విరుచుకు పడ్డారు. ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, 25వేల మంది కార్మికులు అరెస్టు చేయబడ్డారు. 1968 సెప్టెంబర్ 19న కేంద్ర ప్రభుత్వ రంగంలోని 25 లక్షల మంది కార్మికులు సమ్మె చేశారు. 1974లో చారిత్రాత్మకమైన రైల్వే కార్మికుల సమ్మె జరిగింది. ఇందిరా ప్రభుత్వాన్ని ఈ సమ్మె గడగడలాడించింది. తీవ్రమైన నిర్బంధంతో సమ్మె విరమించేలా ప్రభుత్వం చేసింది. పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలు కూడా కార్మిక వ్యతిరేక చట్టాలు, విధానాలు అమలు జరిపాయి. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం జరిపిన ఉద్యమంపై తీవ్ర నిర్బంధం ప్రయోగించి 700 రైతుల ప్రాణాలు హరించింది.

మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ సంస్థల, ఆస్తుల అమ్మకాలు తీవ్రం చేసింది. 49 ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టింది. అటవీ భూములను, సంపదలను కార్పొరేట్లకు కట్టబడుతున్నది . మినహాయింపులు లేకుండా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లోకి విదేశీ పెట్టుబడులు ఆహ్వానించింది. బడా వ్యాపారవేత్తలు బ్యాంకుల్లో తీసుకున్న 6లక్షల బ్యాంకుల అప్పులను మొండి బకాయిల పేరుతో రద్దు చేశాడు. వ్యవసాయ పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి చట్టబద్దత కల్పించ నిరాకరించింది. బీజేపీ పార్టీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను కలిగి ఉంది. కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా చేసింది. గత 9 సంవత్సరాల్లో 2 కోట్ల, 50 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారు.

2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తానని పేర్కొంది. 2015లో మోడీనే స్వయంగా ప్రకటించాడు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, భద్రత-ఆరోగ్యం -పని పరిస్థితుల సంబంధిత కోడ్ అని నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం హరిస్తున్నది. మందబలంతో, ప్రతిపక్ష పార్టీలను పార్లమెంట్ నుంచి బహిష్కరించి ఎటువంటి చర్చ లేకుండా వాటిని ఆమోదింప చేసుకుంది. పారిశ్రామిక సంబంధాల కోడ్ కార్మిక హక్కులను కాల రాస్తుంది. ఈ కోడ్ రావడానికి ముందు కార్మికుల డిమాండ్లపై సమ్మె నోటీసు ఇవ్వడానికి 14 రోజుల వ్యవధి సరిపోయేది. ఇప్పుడు దాన్ని 60 రోజులకు పెంచారు. సమ్మెకు వ్యతిరేకంగా ట్రిబ్యునల్ కు వెళ్లే అవకాశం యజమానులకు కల్పించారు. గతంలో 10 కంటే ఎక్కువ మంది పని చేసే సంస్థలను పరిశ్రమలగా గుర్తించే వారు. ఇప్పుడు ఆ సంఖ్య 20 మందికి పెంచారు. విద్యుత్ సంస్థల్లో అది 40 మందికి పెరిగింది.

ఏ సంఘానికైనా కార్మికుల డిమాండ్లపై చర్చించే అవకాశం ఇంతకు ముందు ఉంటే, ఇప్పుడు 51% సభ్యత్వమున్న సంఘాన్ని గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. నాలుగు కోడ్‌లు రాక ముందు పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలకు యజమానులే బాధ్యత వహించాలి. ఇప్పుడు కార్మికులే ప్రమాదాలకు బాధ్యత వహించాలి. ప్రమాదాలకు కారణం కార్మికులని తెలిస్తే, 10 వేల జరిమానా, జైలు శిక్ష విధించవచ్చు. ఎనిమిది గంటల పనికి స్వస్తి చెప్పి, యజమానులు కోరితే 10 నుంచి 12 గంటలు పని చేయాలి. అందుకు ప్రత్యేక వేతనం ఉండదు. ఈ విధంగా నాలుగు కోడ్‌ల పేరుతో కార్మిక హక్కులు హరించి కార్మికులను వెట్టి చాకిరి బానిసలుగా మోడీ ప్రభుత్వం మారుస్తున్నది. గత కార్మిక వర్గ ఉద్యమాలను అవగాహన చేసుకుని, మోడీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మిలిటెంట్ వర్గ పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలి. అందుకు 2024 సంవత్సరం మే 1 నాంది కావాలి.

# వేగంగా రామాయపట్నంపోర్టు పనులు

ఒంగోలు, మే 1 సముద్ర తీరంలో సంపద సృష్టించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సముద్ర తీరంలో లాజిస్టిక్స్ ఎగుమతుల, దిగుమతుల పనులు సులువు చేసేందుకు .. తీర ప్రాంతాలలో.. కొత్త పోర్టులు, హార్బర్ల నిర్మాణ పనులను చేపట్టింది.. ఇలా తీర ప్రాంతాలలో పోర్టులు నిర్మించడం ద్వారా .. రాష్ట్ర అభివృద్ధితో పాటు ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో ఉపాధి కార్యక్రమాలను చెప్పట్టారు. ఈ క్రమంలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా సుమారు రూ.20,000 వేల కోట్లతో కోస్తా తీరాన్ని అభివృద్ధి చేస్తోంది ఏపీ సర్కార్. అందుకోసం ఒకేసారి రాష్ట్రంలో.. గ్రీన్ ఫీల్డ్ పోర్టులతో పాటు.. 10 మినీ పోర్టుల రూపంలో షిప్పింగ్ హార్బర్స్ ను కూడా అభివృద్ధి చేస్తూ.. రాష్ట్ర ఆర్థిక ప్రగతిని పెంచుతోంది.ఈ క్రమంలో రాష్ట్రంలోని 974 కి.మీ సుదీర్ఘ ప్రాంతంలో ప్రతి 50 కి.మీ కు ఒక పోర్టును లేదా ఒక షిప్పింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే విశాఖలో ఉన్న మేజర్ పోర్టులతో పాటు.. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టులను కూడా.. అభివృద్ధి చేస్తోంది. ఈ క్రమంలో కొన్ని నెలల క్రితం రామాయపట్నం పోర్టు పనులు ప్రారంభించారు. అనుకున్న విధంగా కేవలం 18 నెలలోనే ఈ పోర్టును సిద్ధం చేసి చూపించారు. ప్రస్తుతం రామాయపట్నం పోర్టు ఫేస్-1 పనులు పూర్తయ్యాయి. ఇక రామాయపట్నం పోర్ట్ దాదాపుగా వాణిజ్యపరంగా.. కార్య కలాపాలు ప్రారంభించడానికి సర్వం సిద్ధం అయినట్లే. కేవలం 18 నెలలలోనే ఈ పోర్ట్ పనులు పూర్తి చేసి చూపించారంటే.. రాష్ట్ర వ్యాప్తంగా సాగే పనులన్నీ కూడా ఎంత వేగంగా కొనసాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.ఇక రామాయపట్నం పోర్టు విషయానికొస్తే.. ఈ పోర్టు సుమారు 850 ఎకరాల విస్తీర్ణంలో.. రూ. 4,902 కోట్ల పెట్టుబడితో ఈ పోర్టును అభివృద్ధి చేశారు. 2022 జూన్ లో ఈ పోర్ట్ నిర్మించేందుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మొదటి దశలో.. 34.04 మిలియన్ మెట్రిక్ టన్స్ పర్ ఆనమ్ సామర్థ్యంతో.. ఫేస్-1లో నాలుగు బెర్తులు అభివృద్ధి చేశారు. ఈ క్రమంలో ఇప్పటికే అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, సెంట్రల్ ఎక్స్ఛేంజ్ , కస్టమ్స్ బిల్డింగ్ పనులు కూడా పూర్తవడంతో.. త్వరలోనే తొలి నౌకను తీసుకువచ్చి.. వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించే దిశగా అడుగులు వేస్తున్నారు అధికారులు. భారీ ఓడలను తీరానికి సురక్షితంగా తీసుకుని వచ్చేలా .. 7.87 మిలియన్ క్యూబిక్ మీటర్ల డ్రెడ్జింగ్ , టర్నింగ్ సర్కిల్స్, అప్రోచ్ ఛానల్ ను నిర్మించారు. అనుకున్న విధంగా కేవలం 18 నెలలలోనే రామాయపట్నం పోర్టు ఫేస్-1 పూర్తి చేసి చూపించారు. ఇక అతి త్వరలోనే ఈ పోర్టుకు సంబంధించిన మిగిలిన పనులను కూడా .. వేగంగా పూర్తి చేసేందుకు సిద్ధం అవుతున్నారు

## లెక్క తేలింది...

విజయవాడ, మే 1,ఏపీలో ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. ఈ మేరకు సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసింది. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత లోక్ సభ ఎన్నికల బరిలో 454 మంది అభ్యర్థులు, 175 అసెంబ్లీ స్థానాలకు 2,387 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఈసీ ప్రకటించింది. అత్యధికంగా తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 46 మంది బరిలో ఉన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం అసెంబ్లీ నుంచి అత్యల్పంగా ఆరుగురు పోటీలో నిలిచినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అసెంబ్లీకి సంబంధించి 318 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. పులివెందుల నియోజకవర్గంలో సీఎం జగన్ సహా 27 మంది బరిలో ఉన్నట్లు ఈసీ తెలిపింది. కుప్పం నుంచి చంద్రబాబు సహా 13 మంది, మంగళగిరిలో నారా లోకేశ్ సహా 40 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

# ఏపీ ఎన్నికల్లో గేమ్ ఛేంజర్ ఏదీ....

విజయవాడ, మే 1,ఏపీ ఎన్నికల్లో అధికార వైసీపీ, విపక్ష టీడీపీ కూటమి హోరాహోరీ తలపడుతున్నాయి. మరోసారి అధికారం కైవసం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. పునర్వైభవం సాధించాలని టీడీపీ తహతహలాడుతున్నాయి. దీంతో అధికారమే లక్ష్యంగా హామీలు కురిపిస్తున్నాయి. వైసీపీ ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేయగా.. తాజాగా మంగళవారం టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి కూడా మేనిఫెస్టో ప్రకటించింది. ఇక రెండు పార్టీల మేనిఫెస్టోలను ఓసారి పరిశీలిస్తే.. అనేక ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి.టీడీపీ, వైసీపీ మేనిఫెస్టోలో సారూప్యత కనిపిస్తున్న పథకాలు.. అమ్మ ఒడి, తల్లికి వందనం. నవరత్నాల్లో భాగంగా వైసీపీ సర్కారు పిల్లలను అమ్మ ఒడి పథకం పేరిట బడికి పంపే తల్లుల ఖాతాల్లో ఏటా 15 వేలు జమచేస్తూ వస్తోంది. వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే ఈ మొత్తాన్ని 15 వేల నుంచి 17 వేలకు పెంచుతామని జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఇదే తరహా హామీ టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోలోనూ ఉంది. తల్లికి వందనం పేరుతో చంద్రబాబు దీనికి సంబంధించి హామీ ఇచ్చారు. తాము గెలిస్తే తల్లికి వందనం పేరుతో స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేలు చొప్పున సాయం అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.ఇక అత్యంత కీలకమైన హామీ ఏమింటటే పింఛన్లు. ఏపీవ్యాప్తంగా ఇప్పటికే వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద వైసీపీ నెలకు మూడు వేల రూపాయల పింఛన్ అందిస్తోంది. తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఈ మొత్తాన్ని రెండు దఫాల్లో నాలుగు వేలకు పెంచుతామని జగన్ ప్రకటించారు. 2028లో రూ.3500లకు, 2029 జనవరిలో రూ.4000 వేలకు పెంచుతామన్నారు. అయితే తాము అధికారంలోకి వస్తే 2024 ఏప్రిల్ నుంచే పింఛన్ మొత్తాన్ని రూ.4000 చేస్తామని టీడీపీ హామీ ఇచ్చింది. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల పింఛన్ బకాయిలు కలిపి జూన్ నెలలోనే రూ.7000 అందిస్తామంటోంది. అలాగే దివ్యాంగులకు నెలకు ఆరువేలు పింఛన్ అందిస్తామని.. వందశాతం దివ్యాంగులు అయితే రూ. 10,000 అందిస్తామని టీడీపీ కూటమి మేనిఫెస్టోలో ప్రకటించింది.ఇక రెండు పార్టీలు ప్రకటించిన హామీల్లో సారూప్యత ఉన్న మరో అంశం కూడా ఉంది. వైఎస్ఆర్ రైతు భరోసా పథకం కింద ప్రస్తుతం ఏడాదికి రూ.13500 చొప్పున వైసీపీ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తోంది. కేంద్రం అందించే ఆరువేలతో కలిపి ఈ మొత్తాన్ని నాలుగు విడతల్లో అందిస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో గెలిస్తే రైతు భరోసా మొత్తాన్ని ఏడాదికి రూ.16 వేలకు పెంచుతామని వైసీపీ మేనిఫెస్టోలో జగన్ హామీ ఇచ్చారు. ఇక టీడీపీ కూటమి విషయానికి వస్తే..తాము గెలిస్తే ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.మరోవైపు 45 నుంచి 60 ఏళ్లలోపు వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు వైఎస్ఆర్ చేయూత కింద వైసీపీ ప్రభుత్వం ఏడాదికి రూ.18,750 సాయం అందిస్తోంది. మొత్తంగా ఐదేళ్లలో రూ.75000 ఆర్థిక సాయం అందిస్తోంది. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే వైఎస్ఆర్ చేయూత పథకాన్ని కొనసాగిస్తామని వైఎస్ జగన్ 2024 మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అయితే టీడీపీ కూటమి మాత్రం ఇందుకు కాస్త భిన్నమైన పథకాన్ని ఎంచుకుంది. వైసీపీ 45 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు ఆర్థిక సాయం అంటూ హామీ ఇస్తే టీడీపీ మాత్రం 19 నుంచి 59 ఏళ్లలోపున్న ప్రతి మహిళకు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది.ఇక వైసీపీ మూడు రాజధానుల విధానానికి కట్టుబడగా.. టీడీపీ మాత్రం అమరావతే రాజధానిగా ఉంటుందని చెబుతోంది. ఇక వైసీపీ ప్రకటించని.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలను చంద్రబాబు తమ మేనిఫెస్టోలో ప్రకటించారు. మరి ఓటర్లు ఎవరిని ఆశీర్వదిస్తారనేదీ చూడాలి మరి.

# ముత్యాలనాయుడికి ఇంటిపోరు

కాకినాడ, మే 1, ఎన్నికల వేళ వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడికి ఇంటిపోరు తప్పడం లేదు. ముత్యాల నాయుడు కుమారుడు రవికుమార్ మాడుగుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.. అదే స్థానం నుంచి ముత్యాల నాయుడు కుమార్తె అనురాధ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. దీంతో అనకాపల్లి జిల్లాలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. మాడుగులలో స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న ముత్యాల నాయుడు కుమారుడు రవికుమార్ తండ్రికి మరో షాకిచ్చారు. ఈసారి రేకంగా తన తండ్రిని ఓడించండి అంటూ బూడి రవికుమార్ ప్రచారం చేస్తున్నారు. మంగళవారం ఆయన సోషల్ మీడియాలో విడుదల చేసిన ఓ పోస్టర్ కలకలంరేపుతోంది. 'కన్న కొడుకుకు న్యాయం చేయలేనివారు ఓటేసిన ప్రజలకు ఏం న్యాయం చేయగలరు? ఆలోచించి ఓటు వేయండి. మా నాన్న బూడి ముత్యాలనాయుడిని ఓడించండి' అని ఆ పోస్టర్‌లో పేర్కొన్నారు. జిల్లాలో ఈ ఫోటో వైరల్ అవుతోంది. బూడి ముత్యాల నాయుడు అనకాపల్లి జిల్లా మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆయన డిప్యూటీ సీఎంగా ఉన్నారు.. అయితే ఆయనకు ముందు మాడుగుల టికెట్ ప్రకటించారు. ఆ తర్వాత మళ్లీ ఆయన్ను ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించారు. దీంతో మాడుగుల స్థానం ఆయన రెండో భార్య కుమార్తె అనురాధకు కేటాయించారు. దీనిపై ఆయన మొదటి భార్య కుమారుడు రవి ఆగ్రహంగా ఉన్నారు. రవి గతంలో జడ్పీటీసీ సభ్యుడిగా పోటీచేయడానికి నామినేషన్ వేస్తే విత్‌డ్రా చేసుకునేలా చేసి.. అప్పుడూ అనురాధనే పోటీ చేయించారు. అప్పటినుంచి రవి తండ్రి తీరుపై అసంతృప్తితో ఉన్నారు. ఇప్పుడూ.. బూడి కుమార్తె వైపే మొగ్గుచూపడంతో రవి తన సోదరిపైనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తానని ప్రకటించారు. 'మా నాన్న తులసి మొక్క. 2019 తర్వాత ఆ మొక్కకి కొన్ని పురుగులు పట్టాయి. జగన్‌ని నమ్ముకొని 9 ఏళ్లు ఆయన వెంట తిరిగాను. ఏనాడూ ముత్యాలనాయుడి కుమారుడిగా పార్టీలో తిరగలేదు. అయిదేళ్ల నుంచి నన్ను రాజకీయంగా తొక్కడం మొదలుపెట్టారు' అని రవి ఘాటుగా స్పందించారు. తాత బూడి వెంకునాయుడు ఆశయాల మేరకు స్వతంత్ర అభ్యర్థిగా మాడుగుల నుంచి పోటీచేయడం ఖాయమన్నారు. చెప్పినట్లుగానే మాడుగుల స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచారు. దీంతో బూడి ముత్యల నాయుడు కుటుంబంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. మాడుగులలో పోటీ చేస్తున్న రవికుమార్ ఇలా తండ్రిని ఓడించాలంటూ పోస్టర్ వైరల్ చేయడం ఆసక్తికరంగా మారింది. ఓ వైపు తన సోదరిపై పోటీ చేస్తూనే.. ఇటు తండ్రికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం చర్చనీయాంశం అయ్యింది.

# పులివెందులలో పీక్ చేరిన పోరు

కడప, మే 1, నిన్నటి నుంచి పులివెందులలో వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తన భర్తను మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు. కడప జిల్లా వ్యాప్తంగా ఆమె ప్రచారం నిర్వహిస్తారని వైసీపీ వర్గాలు వెల్లడించాయి. పులివెందులలో తన భర్త జగన్ కు మద్దతుగా ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. అది ఎప్పుడూ జరిగేదే. గత ఎన్నికల సమయంలోనూ వైఎస్ భారతి పులి వెందుల నియోజకవర్గంలో మాత్రమే పర్యటించి తన భర్త జగన్ ను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ప్రజలను కోరారు. ఆమె గత ఎన్నికల్లో పులివెందుల నియోజకవార్గానికే పరిమితమయ్యారు. కానీ ఈసారి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఆమె పర్యటించి కార్నర్ మీటింగ్ లలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెప్పాయి. అంటే కడప పార్లమెంటు ఎన్నికల్లో వైసీపీని గెలపించేందుకు ప్రచారం నిర్వహిస్తున్నట్లవుతుంది. అయితే ఇక్కడ ఒక విషయం ఏంటంటే.. కడప పార్లమెంటు పరిధిలో వైఎస్ అవినాష్ రెడ్డి వైసీపీ నుంచి పోటీ చే?స్తుండగా, కాంగ్రెస్ నుంచి వైఎస్ షర్మిల పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. తన ఆడబిడ్డ ఓటమికి వైఎస్ భారతి నేరుగా రంగంలోకి దిగినట్లయింది. వైఎస్ షర్మిలను ఓడించాలని నేరుగా ఆమె చెప్పకపోయినా.. వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డికి ఓటు వేయమంటే వైఎస్ షర్మిలను ఓడించమన్నట్లే కదా? అన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కడప నియోజకవర్గంలో వైఎస్ కుటుంబంలో చీలిక వచ్చిన నేపథ్యంలో వైఎస్ భారతి ఎంట్రీ చర్చకు దారి తీసింది. ఒకవైపు వైఎస్ షర్మిల, వైఎస్ సునీత కాంగ్రెస్ తరుపున ప్రచారం చేస్తుంటే వైఎస్ భారతి మాత్రం తన భర్తను గెలపించాలని, వైసీపీ అభ్యర్థులకు మద్దతివ్వాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇది చూసేవారికి కొంత ఆశ్చర్యంగా కనిపిస్తున్నా.. వైఎస్ భారతిని ఆప్యాయంగా పలకరిస్తూ పులివెందుల ప్రజలు తమ ఇంట్లోకి రావాలని ఆహ్వానిస్తున్నారు. షర్మిల పేరు నేరుగా ప్రస్తావించకపోయినా అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ముందుకు వెళుతున్నారు. పులివెందుల ప్రజలు ఈ కుటుంబసభ్యుల రాజకీయాలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఈసారి పులివెందులలో జగన్ కు లక్షకు పైగా మెజారిటీ వస్తుందని తెలిపారు. ఇక్కడి ప్రజలు జగన్ ను మరోసారి అత్యధిక మెజారిటీతో ఆదరిస్తారన్న నమ్మకం తనకు ఉందని అన్నారు. జగన్ అమలు చేస్తున్న పథకాలకు మంచి ఆదరణ లభించిందన్నారు. వైఎస్ కుటుంబానికి పులివెందుల ఎప్పుడూ అండగా ఉంటుందని ఆమె అన్నారు. పులివెందులకు వైఎస్ కుటుంబం.. వైఎస్ కుటుంబానికి పులి వెందుల ఒక భరోసా అని వైఎస్ భారతి కామెంట్ చేశారు. ఈసారి కూడా జగన్ అధికారంలోకి రావడం ఖాయమన్న వైఎస్ భారతి చంద్రబాబును ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. జగన్ పేదల పక్షపాతిగా ఉండి పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని చెప్పారు. మొత్తం మీద పులివెందుల గడ్డ మీద ఆడబిడ్డతో వైఎస్ భారతి ఢీ అంటే ఢీ అంటున్నారు.

# పిఠాపురంలో ఎత్తులు... చిత్తులు

కాకినాడ, మే 1, కాకినాడ జిల్లా పిఠాపురంలో వైసీపీ వ్యూహం బెడిసి కొట్టింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్న నియోజకవర్గం కావడంతో మొదటి నుంచి వైసీపీ ఎత్తులు వేస్తూనే ఉంది. అయితే అనూహ్యంగా గాడిలో పడిపోతుంది. మొన్నటి వరకూ కోటి రూపాయల మద్యంతో రాజకీయం చేద్దామనుకుంటే, అది కాస్త అధికారుల కళ్లకు చిక్కడంతో దెబ్బ తగిలింది. తాజాగా నామినేషన్ల ఆఖరి రోజు సింబల్స్ కేటాయింపు సందర్భంగా అనూహ్యంగా గాజు గ్లాసును పోలిన సింబల్‌ను ఓ అభ్యర్థికి కేటాయించడానికి నానా అవస్థలు పడినప్పటికీ అది కాస్త విఫలం కావడంతో వైసీపీ ఎత్తు చిత్తయ్యింది. పిఠాపురం నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ, సింబల్స్ కేటాయింపుకు సంబంధించి ఆఖరి రోజు సోమవారం ప్రక్రియ నిర్వహించారు. తెలుగు జనతా పార్టీ అభ్యర్థి పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తనకు పెన్‌స్టాండ్ సింబల్ కావాలని ఆర్వోను కోరారు. అయితే నామినేషన్ పత్రం దాఖలు చేసినప్పుడు ఆయన కోరిన గుర్తులలో పెన్ స్టాండ్ గుర్తు పెట్టుకోలేదు. ఆతర్వాత ఆయన లేఖ ద్వారా తనకు పెన్ స్టాండ్ సింబల్ కావాలని కోరారు. దీనిపై పరిశీలిస్తామని చెప్పి, ఇతర పార్టీ నేతలను పిలిచి ఆర్వో చర్చించారు. దీంతో అనుమానం వచ్చిన జనసేన నాయకులు అభ్యంతరం తెలిపారు. నామినేషన్ పత్రంలో ఆప్షన్ పెట్టకుండా, ఉన్నట్టుండి గుర్తు కావాలని లేఖ ఇస్తే కేటాయింపు ఎలా చేస్తారని జనసేన నాయకులు ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కోరడంతో ఆర్వో రూల్ పుస్తకం పరిశీలించి పెన్‌స్టాండ్ ఇవ్వడం కుదరదని చెప్పారు. నామినేషన్ పత్రంలో కోరిన సింబల్స్‌లో ఉన్న మైక్ గుర్తును కేటాయించారు. దీంతో అభ్యర్థి పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలు పోటీ చేయకుండా జనసేన అడ్డుపడుతోందని ఆరోపించారు. తనకు ఆర్వో పెన్ స్టాండ్ గుర్తు కేటాయిస్తున్నట్టు మొదట చెప్పారని, జనసేన నాయకులు అడ్డుకోవడంతో తనకు ఆ గుర్తు కేటాయించలేదన్నారు. ఇది ముమ్మాటికి బీసీలపై జనసేన దాడిగా పెద్దింశెట్టి అభివర్ణించారు. బీసీలను అణగదొక్కే కుట్ర అన్నారు. తనకు జరిగిన అన్యాయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. మొదట మూడు ఆప్షన్లలో పెన్ స్టాండ్ ను కోరని తెలుగు జనతా పార్టీ అభ్యర్థి పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు అనూహ్యంగా నామినేషన్లు ఉపసంహరణ రోజున తెరపైకి పెన్ స్టాండ్ గుర్తు కావాలని పట్టుబట్టడం ఎంత వరకూ సమంజసమని జనసేన జాతీయ మీడియా సలహాదారు వేములపాటి అజయ్ అన్నారు. ఆయన వెనుక వైసీపీ ఉందని ఆరోపించారు. ఆప్షన్లలో నమోదు చేయకుండా గ్లాస్ సింబల్‌ను పోలిన పెన్ స్టాండ్ సింబల్ కోరడం చూస్తుంటే, ఓట్లు చీల్చాలనే ఎత్తుగడ అన్నారు. వైసీపీకి అనుకూలంగా ఉండే వ్యక్తిని కావాలని నిలిపారని, పెద్దింశెట్టికి అనుకూలంగా వైసీపీ కార్యకర్తలు ఆర్వో కార్యాలయానికి రావడం చూస్తుంటే వైసీపీ ఎత్తులు అర్థమవుతున్నాయన్నారు. పవన్‌పై ఎన్ని కుట్రలు చేసినా పిఠాపురం నుండి పవన్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారన్నారు. సింబల్ కేటాయింపు అంశంలో ఆర్వో తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో వైసీపీ వ్యూహం

బెడిసి కొట్టింది. జనసేన పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్న నియోజకవర్గం కావడంతో మొదటి నుంచి వైసీపీ ఎత్తులు వేస్తూనే ఉంది. అయితే అనూహ్యంగా గాడిలో పడిపోతుంది. మొన్నటి వరకూ కోటి రూపాయల మద్యంతో రాజకీయం చేద్దామనుకుంటే, అది కాస్త అధికారుల కళ్లకు చిక్కడంతో దెబ్బ తగిలింది. తాజాగా నామినేషన్ల ఆఖరి రోజు సింబల్స్ కేటాయింపు సందర్భంగా అనూహ్యంగా గాజు గ్లాసును పోలిన సింబల్‌ను ఓ అభ్యర్థికి కేటాయించడానికి నానా అవస్థలు పడినప్పటికీ అది కాస్త విఫలం కావడంతో వైసీపీ ఎత్తు చిత్తయ్యింది. పిఠాపురం నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ, సింబల్స్ కేటాయింపుకు సంబంధించి ఆఖరి రోజు సోమవారం ప్రక్రియ నిర్వహించారు. తెలుగు జనతా పార్టీ అభ్యర్థి పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తనకు పెన్‌స్టాండ్ సింబల్ కావాలని ఆర్వోను కోరారు. అయితే నామినేషన్ పత్రం దాఖలు చేసినప్పుడు ఆయన కోరిన గుర్తులలో పెన్ స్టాండ్ గుర్తు పెట్టుకోలేదు. ఆతర్వాత ఆయన లేఖ ద్వారా తనకు పెన్ స్టాండ్ సింబల్ కావాలని కోరారు. దీనిపై పరిశీలిస్తామని చెప్పి, ఇతర పార్టీ నేతలను పిలిచి ఆర్వో చర్చించారు. దీంతో అనుమానం వచ్చిన జనసేన నాయకులు అభ్యంతరం తెలిపారు. నామినేషన్ పత్రంలో ఆప్షన్ పెట్టకుండా, ఉన్నట్టుండి గుర్తు కావాలని లేఖ ఇస్తే కేటాయింపు ఎలా చేస్తారని జనసేన నాయకులు ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కోరడంతో ఆర్వో రూల్ పుస్తకం పరిశీలించి పెన్‌స్టాండ్ ఇవ్వడం కుదరదని చెప్పారు. నామినేషన్ పత్రంలో కోరిన సింబల్స్‌లో ఉన్న మైక్ గుర్తును కేటాయించారు. దీంతో అభ్యర్థి పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలు పోటీ చేయకుండా జనసేన అడ్డుపడుతోందని ఆరోపించారు. తనకు ఆర్వో పెన్ స్టాండ్ గుర్తు కేటాయిస్తున్నట్టు మొదట చెప్పారని, జనసేన నాయకులు అడ్డుకోవడంతో తనకు ఆ గుర్తు కేటాయించలేదన్నారు. ఇది ముమ్మాటికి బీసీలపై జనసేన దాడిగా పెద్దింశెట్టి అభివర్ణించారు. బీసీలను అణగదొక్కే కుట్ర అన్నారు. తనకు జరిగిన అన్యాయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. మొదట మూడు ఆప్షన్లలో పెన్ స్టాండ్ ను కోరని తెలుగు జనతా పార్టీ అభ్యర్థి పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు అనూహ్యంగా నామినేషన్లు ఉపసంహరణ రోజున తెరపైకి పెన్ స్టాండ్ గుర్తు కావాలని పట్టుబట్టడం ఎంత వరకూ సమంజసమని జనసేన జాతీయ మీడియా సలహాదారు వేములపాటి అజయ్ అన్నారు. ఆయన వెనుక వైసీపీ ఉందని ఆరోపించారు.

ఆప్షన్లలో నమోదు చేయకుండా గ్లాస్ సింబల్‌ను పోలిన పెన్ స్టాండ్ సింబల్ కోరడం చూస్తుంటే, ఓట్లు చీల్చాలనే ఎత్తుగడ అన్నారు. వైసీపీకి అనుకూలంగా ఉండే వ్యక్తిని కావాలని నిలిపారని, పెద్దింశెట్టికి అనుకూలంగా వైసీపీ కార్యకర్తలు ఆర్వో కార్యాలయానికి రావడం చూస్తుంటే వైసీపీ ఎత్తులు అర్థమవుతున్నాయన్నారు. పవన్‌పై ఎన్ని కుట్రలు చేసినా పిఠాపురం నుండి పవన్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారన్నారు. సింబల్ కేటాయింపు అంశంలో ఆర్వో తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు

# మరోసారి అవకాశం ...

# చంద్రబాబుకు కనిపిస్తున్న సింపతి

ఏలూరు, మే 1,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఈ ఎన్నికల్లో సానుభూతి ఎక్కువగా ఉంటుందని అంచనాలు వినిపిస్తున్నాయా? ఏడుపదులు దాటిన వయసులో ఆయనకు ఒక్క అవకాశమిస్తే పోలా? అన్న సింపతీ జనాల్లో వస్తుందా? అంటే కొందరిలో అలాంటి అభిప్రాయమే వినిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. చంద్రబాబు ఇప్పటికే 75 ఏళ్ల వయసు దాటింది. అంటే ఆయన ముఖ్యమంత్రి పదవిలో ఉండేది ఈ ఒక్కసారి మాత్రమేనని ప్రజల్లో ఎక్కువగా వినిపిస్తుంది. చంద్రబాబుకు ఈ ఒక్కసారి అవకాశమిస్తే పోయేదేముందన్న ప్రశ్నను కొందరు వేస్తుండటంతో ఆయనకు బాగానే సింపతీ ఉన్నట్లు కనపడుతుంది. ఇందుకు మరో కారణం కూడా ఉంది. జగన్ కు వయసు ఉంది. ఇప్పుడు కాకుంటే మరొకసారి సీఎం అవుతారు. కానీ చంద్రబాబు ఈసారి ముఖ్యమంత్రి కాకుంటే ఆయన రాజకీయాల్లో ఉండటం కూడా కష్టమేనన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తుంది. పైగా ఆయన తాను ముఖ్యమంత్రిగానే శాసనసభలో అడుగుపెడతానని చేసిన శపథం కూడా కొంత పనిచేస్తుందని అంటున్నారు. ముఖ్యంగా యువత, పట్టణ ప్రాంత ప్రజల్లోనూ, ఎగువ మధ్యతరగతి, ధనికవర్గాల్లో ఎక్కువగా ఈ అభిప్రాయం వ్యక్తమవుతుందని చెబుతున్నారు. పేద వర్గాల్లో ఇంకా అంతటి సానుభూతిని చంద్రబాబు పొందలేకపోయినప్పటికీ ప్రధాన వర్గాల్లో ఆయన పట్ల సాఫ్ట్ కార్నర్ ఏర్పడిందంటున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందడం మాట ఎలా ఉన్నప్పటికీ ఎవరైనా వచ్చి మనకు చేసేదేముందన్న నిర్వేదంలో ఓటర్లు చంద్రబాబు వైపు మొగ్గు చూపుతున్నారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే బీజేపీతో పొత్తు పెట్టుకున్న తర్వాత కొంత గ్రాఫ్ తగ్గిన మాట వాస్తవమే. అంతకు ముందు జనసేన, టీడీపీ కూటమి పట్ల బాగా ఆకర్షితులయిన వారు బీజేపీతో కలవడంతో కొంత ఆలోచనలో పడినట్లు కూడా చెబుతున్నారు. అయితే ఈ రకమైన సానుభూతి కొన్ని వర్గాల్లోనే ఉండటంతో అది పార్టీ అధికారంలోకి రావడానికి సరిపోతుందా? ఆ తూకం సరిపోదన్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. టీడీపీ కూటమి రూరల్ ప్రాంతంలోనూ, పట్టణాల్లోని పేద వర్గాల్లోనూ కూటమి పట్ల ఏమాత్రం అనుకూలంగా లేదన్నది అనేక సర్వే సంస్థలు కూడా గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. రూరల్ లో బలంగా ఉన్న పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఎందుకంటే పట్టణ నియోజకవర్గాలకంటే రూరల్ పరిధిలో ఉన్న నియోజకవర్గాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటు ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకూ గ్రామీణ ప్రాంతంలో టీడీపీ కూటమి ఇంకా బలపడలేదు. గెలుచుకునే స్థాయిలో కనిపించడం లేదన్న వార్తలు వస్తున్నాయి. కానీ చంద్రబాబు పడుతున్న కష్టం చూసి కొందరు గ్రామీణప్రాంతాల్లోనూ ఆయనకు ఒకసారి ఛాన్స్ ఇస్తే పోలా అన్న అభిప్రాయానికి క్రమంగా వస్తున్నారని చెబుతున్నారు. అది మరింతగా పెరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక కూటమి పార్టీల నాయకత్వంపై ఉందన్నది వాస్తవం. మరి ఈ పదిహేను రోజుల్లో గ్రామీణ ప్రాంతంలో పరిస్థితి ఎటు టర్న్ అవుతుందన్న దానిపైనే గెలుపోటములు ఆధారపడి ఉంటాయన్నది వాస్తవమని అంటున్నారు. ఇప్పుడు సింపతీ కౌంట్

అయితే అంత ఈజీ కాదనే ...

బీజేపీ, టీడీపీ, జనసేన మూడు పార్టీలు కలిస్తే 2014 ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని తొలుత భావించారు. కానీ పదేళ్ల నాటి పరిస్థితి వేరు. నేటి పరిస్థితి వేరు. నాడు అంటే 2014లో మోదీ ఫ్రెష్ గా దేశ రాజకీయాల్లోకి వచ్చారు. అలాగే పవన్ కల్యాణ్ కూడా జనసేన పార్టీ పెట్టి పోటీ చేయకుండా ఆయన తొలి సారి ప్రత్యక్షంగా మద్దతు తెలిపారు. అందులోనూ కొత్త రాష్ట్రం. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం.. ఇలా అనేక రకాలైన ప్లస్ పాయింట్లు నాడు కూటమిని గెలిపించేలా చేశాయి. కానీ అత్యధిక స్థానాల్లో మాత్రం గెలవలేకపోయింది. 2014 లోనూ 60కి పైగా స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందంటే పెద్ద విజయం కాదనే చెప్పాలి. మోదీని పదేళ్ల పాటు ప్రధాన మంత్రిగా చూశారు. ఆయనపై ఉత్తరభారత దేశంలో పాజిటివ్ లుక్ ఉండవచ్చేమో కానీ, దక్షిణ భారత దేశంలో మాత్రం నెగిటివ్ ను బాగానే మూటగట్టుకున్నారు. ప్రధానంగా మోదీ ఏపీకి అన్యాయం చేశారన్న అభిప్రాయం అధిక శాతం మంది ప్రజల్లో ఉంది.

ప్రత్యేక హోదా ఇవ్వక పోవడం, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరించాలన్న నిర్ణయం, విశాఖ రైల్వే జోన్ ను ఏర్పాటు చేయకపోవడం వంటి కారణాలతో పాటు ముస్లిం, క్రిస్టియన్ ఓటర్లలో చాలా వరకూ ఆ పార్టీపై వ్యతిరేకత కనపడుతుంది. ఈ కారణాలతో చంద్రబాబుకు బీజేపీతో పొత్తు వల్ల కలసి వచ్చేది లేకపోగా, ఉన్న ఓట్లు పోయే అవకాశాలు స్పష్టంగా చంద్రబాబుకు కనుచూపు మేరలోనే కనిపిస్తున్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కూడా చంద్రబాబు భారీగా ఆశలు పెట్టుకున్నారు. కానీ పవన్ వైఖరి, ఆ పార్టీ తీసుకున్న నిర్ణయాలతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నది ఆయనకు అందుతున్న నివేదికలను బట్టి అర్థమవుతుంది. ఉభయ గోదావరి జిల్లాలలో తాము ఆశించిన స్థాయిలో స్థానాలు వస్తాయన్న నమ్మకం కూడా ఇప్పుడు లేదంటున్నారు. కాపు సామాజికవర్గం నుంచి కూడా పూర్తి స్థాయిలో మద్దతు కనిపించకపోవడంతో పవన్ తో పొత్తు వల్ల ప్రత్యేకంగా ఉపయోగం లేకపోయినా చంద్రబాబుకు మాత్రం నష్టం లేదని మాత్రం తెలుసు. ఎంతో కొంత ఓట్లు యాడ్ అవుతాయి కాబట్టి పవన్ తో పొత్తు ఓకే కానీ, బీజేపీతో పొత్తు వల్ల తాము ఈసారి జగన్ ను ఎదుర్కొనడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని కూడా ఆయన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానిస్తున్నట్లు తెలిసింది.

# పైన నవ్వులు...లోపల కత్తులు

విజయవాడ, మే 1, రెబల్స్ డేంజర్ బెల్స్ మోగిస్తున్నారు. సొంత పార్టీ అభ్యర్థులపై తిరుగుబాటు చేస్తూ హడలెత్తిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం 16 నియోజకవర్గాల్లో రెబల్స్ ఎఫెక్ట్ స్పష్టంగా కనపడుతుండగా, కూటమి అభ్యర్థులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. వాస్తవానికి 30కిపైగా నియోజకవర్గాల్లో రెబల్స్ ఉంటే, 14 మందిని సామ, దాన, భేద, దండోపాయాలను ఉపయోగించి తప్పించారు. ఇక మిగిలిన 16 మంది నామినేషన్ల ఉపసంహరణకు ససేమిరా అనటంతో ఆయా నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ అనివార్యమైంది. పైగా కొన్ని నియోజకవర్గాలకు రెబల్స్‌కు గ్లాసు గుర్తు కేటాయించడం రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది. ఏపీలో కూటమి కట్టిన మూడు పార్టీల మధ్య తొలి నుంచి ఏదో కనిపించని అగాధమే కనిపిస్తోంది. ముఖ్యంగా కూటమిలోని మిగిలిన రెండు పార్టీలపై టీడీపీ అధిపత్యం చలాయిస్తోందనే భావన వ్యక్తమవుతోంది. జనసేనకు కేటాయించిన 21 సీట్లలో సగం చోట్ల, బీజేపీకి కేటాయించిన 10 సీట్లలో కొన్నిచోట్ల టీడీపీ నుంచి ఆయా పార్టీల్లో చేరిన వారికే టికెట్లు కట్టబెట్టారు. తొలి నుంచి జనసేన, బీజేపీలను నమ్ముకున్న వారికి న్యాయం జరగలేదనే టాక్ నడుస్తోంది. ఇదే సమయంలో కూటమి పొత్తులంటూ తమ సీట్లకు ఎసరు పెట్టడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో పైకి నవ్వులు? కడుపులో కత్తులు అన్నట్లే పొత్తు రాజకీయం నడుస్తోంది. ఇక నామినేషన్ల ఉప సంహరణ తర్వాత ఇది మరింత స్పష్టంగా కనిపిస్తోందిపొత్తుల్లో సీట్లు దక్కలేదనే ఆగ్రహంతో 16 చోట్ల రెబల్స్ రంగంలో ఉండగా, ఇందులో టీడీపీ ప్రధాన నేతలైన నందమూరి బాలకృష్ణ, రఘురామకృష్ణ రాజు, పరిటాల సునీత, పూసపాటి ఆదితి గజపతిరాజు తదితరులను రెబల్స్ షేక్ చేస్తున్నారు. ఉండిలో రఘురామపై మాజీ శివరామరాజు శివాలెత్తిపోతున్నారు. పార్టీలో చేరిన రెండు రోజుల్లో ఆయనకు టికెట్ ఎలా ఇస్తారంటూ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు శివరామరాజు. ఇక హిందూపురంలో ఓటమే ఎరుగని బాలకృష్ణకు శ్రీపీఠం పీఠాధిపతి, బీజేపీ నేత పరిపూర్ణానంద వణుకు పుట్టిస్తున్నారు. హిందూపురం అసెంబ్లీతోపాటు, లోక్‌సభ సీటు నుంచి పోటీ చేస్తున్న పరిపూర్ణానంద హిందూ ఓట్లను చీల్చితే.. బీజేపీతో పొత్తులో ఉండటం వల్ల మైనార్టీ ఓట్లు వైసీపీకి మళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో బాలకృష్ణకు టెన్షన్ పెరిగిందంటున్నారు. ఇక రాప్తాడులో పరిటాల సునీతపైనా రెబల్ పోటీకి దిగడంపై విస్తృత చర్చ జరుగుతోంది. విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత టీడీపీ రెబల్‌గా పోటీలో నిలిచారు. ఈమెకు గాజు గ్లాసు గుర్తు కేటాయించడంతో ఎన్నిక రసవత్తరంగా మారింది. విజయనగరంలో టీడీపీ తరఫున సీనియర్ నేత అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలోని బలమైన సామాజిక వర్గానికి చెందిన మీసాల గీత భారీగా ఓట్లు చీల్చే పరిస్థితులు ఉండటంతో ఆదితి అసెంబ్లీ ఆశలపై నీలిమేఘాలు కమ్ముకుంటున్నాయి. అదే విధంగా నెల్లూరు జిల్లా కావలిలో టీడీపీ రెబల్ పసుపులేటి సుధాకర్‌కు గాజు గ్లాసు గుర్తు కేటాయించడంతో సైకిల్ పార్టీకి సంకటంగా మారింది. ఇక టీడీపీ కూటమి పోటీ చేస్తున్న అనకాపల్లి ఎంపీ, పాయకరావుపేట అసెంబ్లీ స్థానాల్లో గ్లాసు గుర్తు వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఆయా నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్లకు గ్లాసు గుర్తు రాకుండా తీవ్ర ప్రయత్నాలు చేసిన సీఎం రమేశ్, టీడీపీ మహిళా అధ్యక్షురాలు అనితకు నిరాశే మిగిలింది. ఇవన్నీ ఒక ఎత్తైతే చిత్తూరు జిల్లాలోని సత్యవేడులో టీడీపీకి ఇద్దరు రెబల్ అభ్యర్థులు సవాల్ విసురుతున్నారు. మొత్తానికి రెబల్స్ దెబ్బతో కూటమి కుదేలయ్యే పరిస్థితే ఎక్కువగా కనిపిస్తోంది.

## సెల్ ఫోన్ లు చోరీ చేసి.. సుడాన్ లో అమ్మకాలు

హైదరాబాద్, మే 1, బిజీగా ఉన్న ప్రాంతాన్ని చూసుకుంటారు. అంతకుముందే అక్కడ రెక్కి నిర్వహిస్తారు. ఎవరైనా అమాయకంగా కనిపిస్తే చాలు.. వెంటనే అతని వద్దకు వెళ్తారు. "అన్నా ఈ దారి ఎటు వెళుతుంది అని అడుగుతారు.. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పే లోగానే సమయం ఎంతవుతోందనే ప్రశ్న ను సంధిస్తారు. చేతికి ఉన్న వాచి చూసి సమయం చెప్పేలోగానే.. జేబులో ఉన్న సెల్ ఫోన్ చోరీ చేసి పరారవుతారు. పోలీసులకు ఫిర్యాదు చేసేంత సమయం లోనే చోరీ చేసిన ఫోన్ ను నామరూపాలు లేకుండా చేస్తారు. ఇలా చోరీ చేసిన ఫోన్లన్నింటినీ ఇతర దేశాలకు సరఫరా చేస్తారు. చదువుతుంటే భయం కలుగుతున్నది కదూ.. ఈ కేసు దర్యాప్తు చేసిన పోలీసులకు కూడా సేమ్ అదే ఫీలింగ్ కలిగింది. మన దేశంలో వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా హైదరాబాదులో సెల్ ఫోన్లు చోరీ చేసి, ఇతర దేశాలకు తరలించే ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి 1.75 కోట్ల విలువైన 703 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.. ఈ నిందితుల్లో కొందరు సూడాన్ దేశానికి చెందినవారు. వీరు మరికొందరితో కలిసి ఒక ముఠాగా మారారు. నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని.. ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ ముఠా సభ్యులు రాత్రి సమయంలో రోడ్లపై వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకొని సెల్ ఫోన్లను చోరీ చేస్తున్నారు. "ఈ టైంలో బస్సు వస్తుందా? ఈ దారి ఎక్కడికి వెళ్తుంది? టైం ఎంత అవుతున్నది? కొంచెం ఈ అడ్రస్ చెప్తారా? ఫలానా ప్రాంతానికి వెళ్లాలంటే ఈ దారి మీదుగా సాధ్యమవుతుందా" అనే ప్రశ్నలు వేస్తూ.. వారితో మాటలు కలుపుతూ.. సెల్ ఫోన్లు చోరీ చేస్తున్నారు. అయితే సుడాన్ ముఠా చేతిలో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు మొత్తం పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నగర పరిధిలో పలు పోలీస్ స్టేషన్లలో ఇలాంటి కేసులు ఇటీవల పెరిగిన నేపథ్యంలో.. పోలీసులు దీనిని సవాల్ గా తీసుకున్నారు. చోరీ అవుతున్న సెల్ ఫోన్ల ప్యాట్రన్ ను పోలీసులు జాగ్రత్తగా పరిశీలించారు. దీని వెనుక పెద్ద ముఠా ఉందని గుర్తించారు. దీంతో రాత్రి సమయంలో.. పోలీసులు నిఘా పెట్టారు. అలా 12మంది హైదరాబాద్ వాసులు, ఐదుగురు సూడాన్ దేశానికి చెందిన వారని పోలీసులు అరెస్టు చేశారు. వాస్తవానికి నిందితులు ఒక ముఠాగా ఏర్పడి సెల్ ఫోన్లను చోరీ చేస్తున్నారు. సముద్ర మార్గం ద్వారా సూడాన్ దేశానికి తరలిస్తున్నారు. మరికొన్ని ఫోన్లను జగదీష్ మార్కెట్లో విక్రయిస్తున్నారు. దెబ్బతిన్న ఫోన్ లను డిస్మాంటిల్ చేస్తున్నారు. అయితే ఈ ఫోన్లను విక్రయించేందుకు హైదరాబాదు జగదీష్ మార్కెట్లో ఓ వ్యక్తి ఏకంగా ఒక కౌంటరే ఏర్పాటు చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది. నిందితులు తాము చోరీ చేసిన ఫోన్లను ఈ మార్కెట్ కు తీసుకొస్తున్నారు. ఇక్కడ ఆ ఫోన్లో డేటా మొత్తం తొలగించి.. వాటిని సుడాన్ దేశం తరలిస్తున్నారు. విమాన మార్గంలో తనిఖీలు ఎక్కువ కాబట్టి.. సముద్ర మార్గంలో ఆ దేశానికి పంపిస్తున్నారు. కాగా, పోలీసులు నిందితులను అరెస్టు చేసి 1.75 కోట్ల విలువైన 703 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు హైదరాబాదులో మాత్రమేనా? దేశంలో మరో ప్రాంతంలో ఏమైనా చోరీలు చేశారా? అనే కోణాలలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# ఈవీఎంలపై సుప్రీం తీర్పుతో స్పష్టత

కొన్ని 'ఈవీఎం'ల విషయంలో ఓట్ల ట్యాంపరింగ్ జరుగుతోందని, ఆ ఈవీఎం మెషన్‌లలో ఏ పార్టీ గుర్తు మీట నొక్కినా అధికార పార్టీ గుర్తుకే ఓట్లు పోల్ అవుతున్నాయని సుప్రీంకోర్టు న్యాయవాదులు చాలా కాలం నుండి అనేక ధర్మ సందేహాలను లేవనెత్తారు. ఈవీఎంల పనితీరుపై గందరగోళాన్ని తొలగించేందుకు మరింత స్పష్టత ఇవ్వాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచించింది. ఈవీఎంలు, వీవీప్యాట్లు, మైక్రోకంట్రోలర్‌కు సంబంధించి ఐదు సందేహాలను ధర్మాసనం లేవనెత్తింది. వీటికి ఎన్నికల కమిషన్ అధికారులు బదులివ్వగా, తీర్పును వాయిదా చేస్తున్నట్టు కోర్టు ప్రకటించింది. ఈవీఎంలలో పోలైన ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించడం ద్వారా సరిపోల్చాలని దాఖలైన పిటిషన్లను బుధవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం విచారించింది. ఈ పిటిషన్లను ఏప్రిల్ 18న విచారించిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. బుధవారం తీర్పు ఇవ్వాల్సి ఉండగా.. ఈవీఎంల పనితీరుపై మరిన్ని సందేహాలు ఉన్నందున ముందుగా స్పష్టత ఇవ్వాలని ఎన్నికల సంఘానికి సూచించింది. ఈవీఎంల పనితీరును ఇప్పటికే ఎన్నికల కమిషన్ అధికారులు కోర్టుకు నివేదించగా.. ఐదు సందేహాలను కోర్టు లేవనెత్తింది. 'మైక్రోకంట్రోలర్ కంట్రోలింగ్ యూనిట్‌లో ఉంటుందా? వీవీప్యాట్‌లో ఉంటుందా? అని ప్రశ్నించింది. మైక్రోకంట్రోలర్ ఒకసారి మాత్రమే ప్రోగ్రామ్ చేసేదేనని నిర్ధారిస్తారా ? సింబల్ లోడింగ్ యూనిట్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయి? అని ఈసీని అడిగింది. ఈవీఎంలను 30 రోజులు భద్రపరుస్తారా? 45 రోజులా? తదితర సందేహాలపై స్పష్టత ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈవీఎంలలో సాంకేతిక అంశాలలో తలెత్తే సమస్యల నివృత్తి కోసం వారు పోరాటం చేస్తూ చివరకు న్యాయం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ పిటిషన్‌పై చాలా కాలం గడిచాక మొన్న సుప్రీంకోర్టు తన తీర్పును వెల్లడించింది. అయితే, ఈ తీర్పులో ప్రజల్లో గల అనేక సందేహాలను, న్యాయవాదులు లేవనెత్తిన అనేక సాంకేతిక అంశాలను సుప్రీంకోర్టు పట్టించుకోకపోవడంతో అనేక ధర్మ సందేహాలు అలాగే మిగిలిపోయాయి. ఇటీవల కేరళలో ఈవీఎంల సామర్థ్యాన్ని నిరూపించడానికి ఒక ప్రయోగం నిర్వహించారు. అందులోనూ ఒక మీట నొక్కితే ఓటు మరొకరికి పడిన సాక్ష్యం వెల్లడైంది. అందుకే ఇలాంటి సాంకేతిక లోపాలను సరిదిద్దడానికి, ఈవీఎంలకు అనుసంధానమై ఉండే వీవీ ప్యాట్ పత్రాలన్నింటిని బేరీజు వేయాలని, లేదా పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాలను వినియోగించాలని, అదీ వీలుకాకపోతే, వీవీ ప్యాట్లలో ఏడు సెకండ్లు మాత్రమే వెలిగే కాంతిని ఎప్పుడూ వెలిగేలా చేయాలని న్యాయవాదులు సుప్రీంకోర్టులో కేసులు వేశారు. అయితే న్యాయవాదుల వాదనలు, ఇతర ప్రజా సంఘాలు చేసిన విజ్ఞప్తులను దేనిని కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సంజీవ్ కన్నా, దీపాంకర్ దత్తతో కూడిన బెంచ్ ఆమోదించలేదు. ఈ కేసులన్నింటినీ సుప్రీంకోర్టు గంపగుత్తగా కొట్టివేసింది. దీంతో ఈ అంశంపై ప్రజల ప్రశ్నలు, ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. సుప్రీం బెంచ్ విచారణ సమయంలో, ఆధునిక సాంకేతికత ఆధారంగా తయారైన ఈవీఎంల మీద అనుమానాలు వ్యక్తం చేసే ధోరణి సరైనది కాదు, పైగా ఎన్నికల కమిషన్ కూడా రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ కనుక తాము ఆదేశాలు ఇవ్వలేమనడం ఆశ్చర్యం కలిగించింది. సుప్రీంకోర్టే ఈ విషయంలో జోక్యం చేసుకోకపోతే దాని అవకతవకలను ఎవరు నిలువరించ గలరు? ఎన్నికల కమిషన్ తప్పు చేయదని నిర్ధారించడం ఎలా సమర్థనీయం? కార్యనిర్వాహక వర్గం ప్రభావంతో ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించనప్పుడు, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా లేనప్పుడు ఓటర్లు ఎవరికి మొర పెట్టుకోవాలి? ఈవీఎంల పనితీరులో ఓటర్లకు సందేహాలు కలిగినప్పుడు వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ఈసీకి లేదా? ఎన్నికల కమిషన్ అంతర్గత విషయాల్లో సమున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోలేమంటే ఓటర్లు ఎవరిని ఆశ్రయించాలి? అసలు ఎన్నికల సంఘం విధుల్లో జోక్యం చేసుకొనే అధికారం సుప్రీంకోర్టుకు లేదని న్యాయమూర్తులు నిర్ధారణకు వచ్చినప్పుడు కేసు ప్రాథమిక దశలోనే న్యాయవాదుల పిటిషన్లను తిరస్కరించకుండా ఇంతకాలం ఎందుకు వాదనలు, ప్రతివాదనలు జరిపారు? ఇది విలువైన కోర్టు సమయం వృధా చేయటమేగా? పోనీ, వీవీపాట్ల నుండి వెలువడే చిన్న ఓటర్ స్లిప్పులను ఓటరు చేతికి ఇస్తే అతడు చూసుకొని ఒక డబ్బాలో వేసే అవకాశం కల్పించాలన్న సూచనలను కూడా న్యాయమూర్తులు అంగీకరించలేదు. వాటిని లెక్కించడం మొదలుపెడితే దానికి వారం రోజుల సమయం పడుతుంది కనుక దాన్ని సైతం సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈవీఎం అనే పరికరం ఒకసారి మాత్రమే ప్రోగ్రాం చేసేది కాదు. దాని ఫలితాలను సాంకేతికంగా తారుమారు చేసే వీలు ఉందని, ఇది కేరళలలో రుజువైందని, ప్రసిద్ధ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ చేసిన వాదనలను కూడా సరైన కారణాలు చెప్పకుండానే సుప్రీంకోర్టు నిరాకరించింది. కావాలంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సమక్షంలో ఈవీఎం పనితీరును, ట్యాంపరింగ్ అవకాశాలను సాంకేతిక నిపుణుల ముందు, జర్నలిస్టుల ముందు పరీక్షకు ఆదేశాలు ఇవ్వొచ్చు కదా! కానీ, కోర్టు అలా చేయలేదు. ఈవీఎంలలోని లోపాలను లేవనెత్తడం అంటే... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యతిరేకించడమేనని ఎన్నికల సంఘం వాదనతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. మనుషుల ప్రమేయం లేని యంత్రాలు కచ్చితంగా ఫలితాలు అందిస్తాయని న్యాయమూర్తులు... ఈవీఎంలను సాంకేతికంగా సాఫ్ట్‌వేర్ సహాయంతో మార్పులు చేయవచ్చునన్న వాదనను కోర్టు అంగీకరించకపోవడం, మనిషి తయారు చేసిన పరికరాన్ని ఆ మనుషులే మార్చవచ్చునన్న తర్కాన్ని కోర్టు ఎందుకు పట్టించుకోలేదో తెలియదు. అయితే, ఈ తీర్పులో సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్ కు రెండు బాధ్యతలను అప్పగించింది. ఈవీఎంలలోకి పార్టీ చిహ్నాలను చేర్చిన తర్వాత ఆ చిహ్నాలను చేసిన విభాగాన్ని సీలు చేసి, 45 రోజుల దాకా భద్రంగా ఉంచాలని, అలాగే ఓటింగ్‌కు వినియోగించిన పరికరాలలోని సాఫ్ట్ వేర్ ను ఫలితాలు వెల్లడి అయిన తర్వాత వాటిని తయారు చేసిన ఇంజనీర్లు పరిశీలించి నిగ్గు తేల్చాలని కూడా ఆదేశించింది. అయితే, ఈ రెండు ఆదేశాలు అనుమానాలను తగ్గించడానికి ఉపయోగపడతాయే గానీ, ఆ అనుమానాలను సంపూర్ణంగా నివృత్తి చేయలేవు. ఇక మిగిలిందల్లా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి అప్రమత్తమై మెలగవలసిన బాధ్యత ఓటర్లదే.

## అమెరికా, యూకే తర్వాత మనమే

న్యూఢిల్లీ, మే 1, భారత్‌లో సైబర్ దాడులు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా యూఎస్, యూకే తర్వాత సైబర్ దాడులకు గురవుతున్న మూడో అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో దాదాపు 33 శాతంతో ఎక్కువ ప్రభావితమవుతున్న పరిశ్రమగా నిలిచిందని ఓ నివేదిక తెలిపింది. ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ జీస్కేలర్ తాజా నివేదిక ప్రకారం, గతేడాది కాలంలో గ్లోబల్ సైబర్ దాడులు 60 శాతం పెరిగాయి. 2023లో దేశీయంగా టెక్నాలజీ రంగం ఎక్కువ సైబర్ దాడులకు గురవగా, ఆ తర్వాత ఫైనాన్స్, బీమా రంగాలు ఎక్కువ ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. అంతేకాకుండా ఫైనాన్స్, బీమా రంగాల్లో అత్యధిక సైబర్ దాడి ప్రయత్నాలు జరిగాయని, ఇది మునుపటి ఏడాదితో పోలిస్తే 393 శాతం పెరిగినట్టు నివేదిక తెలిపింది. దేశంలో డిజిటల్ ఫైనాన్స్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి సైబర్ దాడి యత్నాలకు అవకాశాలు పెరుగుతున్నాయి. వీటి తర్వాత తయారీ పరిశ్రమలో సైబర్ దాడులు 2022 నుంచి 2023 నాటికి 31 శాతం పెరిగాయి. ఈ రంగంలో ఏఐ టెక్నాలజీ వినియోగం వృద్ధి చెందటంతో సైబర్ నేరగాళ్లు సులభ లక్ష్యాలుగా ఎంచుకుంటున్నారని నివేదిక అభిప్రాయపడింది. నివేదిక ప్రకారం, 2023లో సైబర్ స్కామ్‌లు ఎక్కువగా యూఎస్(55.9 శాతం), యూకే(5.6 శాతం, ఇండియా(3.9 శాతం) లక్ష్యంగా ఉన్నాయి. భారత్ మొత్తం 7.9 కోట్ల సైబర్ దాడులను ఎదుర్కొన్నదని నివేదిక స్పష్టం చేసింది. వినియోగదారుల డేటాను దొంగలించేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాలను కనుగొన్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు డిజిటల్ పర్సనల్ డేటా రక్షణ చట్టం అమలు వంటి చర్యలను భారత ప్రభుత్వం చేపడుతోందని జీస్కేలర్ ఆసియా పసిఫిక్, జపాన్ సీటీఓ సుదీప్ బెనర్జీ తెలిపారు. ఇక, అత్యధికంగా సిబర్ దాడులను ఎదుర్కొన్న వాటిలో టెలిగ్రామ్(7.93 లక్షలు) అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత ఫేస్‌బుక్(5.32 లక్షలు), వాట్సాప్(3.79 లక్షలు) ఉన్నాయి.

## ఎంజీఎంలో పనిచేయని ఫ్రీజర్లు...

వరంగల్, మే1, వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లోని మార్చురీలో ఫ్రీజర్లు పనిచేయడం లేదు. చల్లదనం కరవై.. ఎండల తీవ్రతకు అందులో ఉంచిన మృతదేహాలు కుళ్లిపోతున్నాయి. మార్చురీలో పనిచేసే వారి అవస్థ చెప్పనవసరం లేదు. దుర్వాసనకు మార్చురీ బయట ఉన్నవారు సైతం ముక్కుమూసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన వారికి ఇక్కడి మార్చురీలోనే శవపరీక్షలు చేస్తారు. ప్రతిరోజూ ఎంజీఎం ఆసు పత్రికి 6 నుంచి 10 వరకు మృతదేహాలు శవపరీక్ష కోసం తీసువస్తుంటారు. ఇలా రాత్రివేళ చనిపోయిన వారి మృతదేహాలను మరుసటిరోజు శవపరీక్ష చేసే వరకు మార్చురీ ఫ్రీజర్లలో నిల్వ చేస్తారు. మార్చురీలో శవాలు నిల్వచేసిన ఫ్రీజర్లు, ఇవి పని చేయకపోవడంతో వాటి తలుపులు తెరిచి ఉంచుతున్నారు సిబ్బంది. ప్రస్తుతం మార్చురీలో నాలుగు ఫ్రీజర్లు ఉండగా, అందులో మూడు శవాలు నిల్వ చేయగలిగినది ఒకటి. నాలుగు శవాలు పట్టేది ఒకటి. రెండు చొప్పున శవాలను నిల్వచేసే రెండు ఫ్రీజర్లు ఉన్నాయి. ప్రస్తుతం 45 డిగ్రీల పైన వేసవి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. ఫ్రీజర్లు పనిచేయక పోవడంతో రాత్రివేళ అందులో ఉంచిన మృతదేహాలు ఉదయం వరకు కుళ్లిపోయి దుర్గంధం వస్తోంది. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైల్వే ప్రమాదాల్లో గుర్తుతెలియని మృతదేహాల పరిస్థితి మరీ దారుణం.. పోలీసులు మూడురోజుల లుక్ అవుట్ నోటీసులు ఇచ్చినా ఎవరూ రానప్పుడు.. గుర్తుతెలియని శవాలను స్థానిక గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి అప్పగించి ఖననం చేయిస్తారు. అప్పటి వరకు మార్చ్యూరిలో ఉండాల్సిందే. ఈ కష్టాలన్ని తీరాంటే ప్రభుత్వం మంజూరు చేసిన రూ.85 లక్షలతో మార్చురిని పునరుద్దారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## భూమి హక్కు చట్టంపై దాడి స్పందన

అనకాపల్లి భూమి హక్కు విధివిధానాలపై మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మీడియా సమావేశం నిర్వహించారు. భూ యాజమాన్య హక్కు చట్టం పై రాష్ట్ర ప్రభుత్వం, వైసీపీ నాయకులు ఎన్నికల కమిషన్ ను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ చట్టాన్ని ఆమోదిస్తూ 2023 అక్టోబర్ నెలలోనే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 502 గా విడుదల చేసింది. ఈ చట్టంతో ప్రజలు తమ ఆస్తులపై ఉన్న హక్కును పూర్తిగా కోల్పోతారు. ప్రజల ఆస్తులను కాజేసేందుకే వైసీపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. ఇటువంటి చట్టాన్ని తీసుకువచ్చే తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ఓటమిపాలు అయింది, ఇక్కడ కూడా అదే పరిస్థితి జరుగుతుందని అన్నారు.

# లేడీ డాన్... మహాముదురు

హైదరాబాద్, మే1, పైకేమో సాంప్రదాయిని. లోపల మాత్రం యవ్వారం వేరే ఉంది. ఈజీ మనీకి అలవాటుపడిన ఓ కేలేడీ డాన్.. ఏకంగా ఇంట్లోనే జూదం దుకాణం ఓపెన్ చేసింది. వ్యాపారస్తులను టార్గెట్ చేసి వారిని గేమింగ్‌లోకి దింపుతోంది. పక్కా సమాచారం అందుకున్న హైదరాబాద్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారుఓ వ్యాపారవేత్త ఫిర్యాదుతో లేడీ డాన్ గుట్టురట్టయింది. ఖాజాగూడలో గుట్టుగా గేమింగ్ స్థావరాన్ని ఏర్పాటు చేసి.. డబ్బులు సంపాదిస్తోన్న మాధవీలత దందాకు పోలీసులు చెక్ పెట్టారు. మూడు ముక్కలాటలో లక్షలు పోగొట్టుకున్న మాధవీలత బాధితుల జాబితా పెద్దగానే ఉంటుందని అనుమానిస్తున్నారు. పక్కా సమాచారంతో మరీ ప్లాన్ చేసి ఛేజ్ చేశారు సైబరాబాద్ పోలీసులు. ఈజీ మనీకి అలవాటుపడి వ్యాపారస్తులను ఆటాడిస్తోన్న లేడీ డాన్ గుట్టురట్టయింది. వ్యాపారస్తులను టార్గెట్ చేసి వారిని గేమింగ్‌లోకి దింపుతోన్న లేడీ డాన్‌ను హైదరాబాద్ మహానగరంలోని మాదాపూర్ SOT టీమ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కమ్మంపాటి మాధవీలత బడా వ్యాపారులకు వల వేసి వారిని గేమింగ్‌లోకి దింపుతోంది. రాయదుర్గం పీఎస్ పరిధిలోని ఖాజాగూడలో గుట్టుగా ఈ గేమింగ్ స్థావరాన్ని ఏర్పాటు చేసింది. గత కొంత కాలంగా ఈ దందా నడుస్తోందివివిధ ప్రాంతాల నుంచి ఫంటర్స్‌ను పిలిపించి పెద్ద ఎత్తున గేమింగ్ నిర్వహిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగుతున్న మూడు ముక్కలాటలో ప్రతి ఆటకు వెయ్యి చొప్పున ఫీజు వసూలు చేస్తోంది. ప్రతీ రోజూ 100 నుంచి 150కిపైగా గేములు నిర్వహించి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదిస్తోంది. వారికి ఇంట్లోనే మద్యం కూడా సరఫరా చేస్తూ అసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతోంది. పలువురు బడాబాబులు గేమింగ్‌లో లక్షలు నష్టపోయారని తెలిసింది. ఇందుకు సంబంధించి మరిన్ని కేసులు కూడా పెరిగే అవకాశం ఉంది. ఓ వ్యాపారవేత్త ఫిర్యాదుతో ఈ లేడీ డాన్ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. మాదాపూర్ SOT టీమ్ ఖాజాగూడలోని గేమింగ్ స్థావరంపై దాడి చేశారు. ఈ దాడుల్లో భారీగా నగదు, 11 మొబైల్స్, ప్లేయింగ్ కార్డ్స్ పోలీసులు సీజ్ చేశారు. మాధవీలతతో పాటు 9 మందిని అరెస్ట్ చేసి వారిపై గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

## త్రిముఖ పోటీలో నిలిచేదిఎవరు...

కరీంనగర్, మే1 కరీంనగర్ లోక్ సభ స్థానానికి ఈసారి త్రిముఖ పోటీ నెలకొంది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాలు చేస్తున్నారు. కరీంనగర్ స్థానానికి ఈసారి 28 మంది బరిలో నిలిచారు. ఉద్యమాల పురిటి గడ్డ... తెలంగాణ పోరాటానికి ఆజ్యం పోసిన అడ్డా...ఐదేళ్లలో మూడుసార్లు కేసీఆర్ ను ఎంపీగా ఎన్నుకున్న లోక్ సభ నియోజకవర్గం కరీంనగర్. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సిట్టింగ్ ఎంపీగా బీజేపీకి చెందిన బండి సంజయ్ ఉండగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ స్వల్ప ఓట్ల తేడాతో చెరికొన్ని స్థానాలు గెలుచుకుని పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీజేపీకి స్థానం లేకుండా చేశాయి. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలు నువ్వా నేనా అన్నట్లు తలపడనున్నాయి. తాజా రాజకీయాలు రక్తికట్టిస్తున్నాయి. ఎత్తుకు పైఎత్తులతో దూకుడు పెంచిన రాజకీయ పార్టీల వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. మరి ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతుంది?.

ఉత్తర తెలంగాణకు మూలకేంద్రం.. రాజకీయ చైతన్యానికి నిలువెత్తు సాక్ష్యం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం. రాజకీయంగా కీ రోల్ పోషించే కరీంనగర్ లో ప్రజలు పరిస్థితులకు అనుగుణంగా తీర్పు ఇస్తారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గులాబీ దళపతి కేసీఆర్ ను ఐదేళ్లలో మూడుసార్లు ఎంపీగా ఎన్నుకున్న ప్రజలు, ప్రతి ఎన్నికల్లో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పార్లమెంట్ విషయానికొచ్చేసరికి అనుకున్న వ్యక్తికి అప్రతిహతంగా విజయాన్ని కట్టబెట్టి ఢిల్లీకి పంపించిన సందర్భాలున్నాయి. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా ప్రధాన పార్టీలు బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు తనయుడు రాజేందర్ రావు బరిలో నిలిచి సత్తా చాటేందుకు శక్తియుక్తులను ప్రదర్శిస్తున్నారు.ఐదు జిల్లాల్లో విస్తరించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలుస్తుంది. కరీంనగర్ జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, హన్మకొండ జిల్లాల పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో ఏర్పడిన ఈ పార్లమెంట్ నియోజకవర్గం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 19 సార్లు ఎన్నికలు జరుగగా 9 సార్లు కాంగ్రెస్, ఉపఎన్నికలతో కలిపి నాలుగు సార్లు బీఆర్ఎస్, మూడు సార్లు బీజేపీ, ఒకసారి టీడీపీ, మరోసారి తెలంగాణ ప్రజాసమితి గెలిచాయి. అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఉన్న ఈ నియోజకవర్గంలో ఈసారి ఎన్నికల్లో ట్రై యాంగిల్ ఫైట్ హాట్ టాపిక్ గా మారుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ మూడు పార్టీలు నువ్వా నేనా అన్నట్లు తలపడనున్నాయి.ప్రస్తుతం కరీంనగర్ ఎంపీగా బీజేపీకి చెందిన బండి సంజయ్ కొనసాగుతున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ స్థానాన్ని హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ చూస్తుంది. పదేళ్ళు అధికారం కోల్పోయిన కాంగ్రెస్, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతుంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 17.92 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. పురుషుల కన్నా మహిళా ఓటర్లు 50 వేలు అధికంగా ఉండడం విశేషం. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో నాలుగు కాంగ్రెస్, మూడు బీఆర్ఎస్ గెలుచుకుంది. వేములవాడ, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేయగా కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్ అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుంది. బీజేపీ హుజురాబాద్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. హుజురాబాద్, కరీంనగర్ లో బీజేపీ రెండో స్థానంలో నిలిచింది.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆధిక్యం

అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 13 లక్షల 76 వేల 685 ఓట్లు పోల్ కాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ కు 5249 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీఆర్ఎస్ కు 5 లక్షల 17 వేల 601 ఓట్లు రాగా కాంగ్రెస్ కు 5 లక్షల 12 వేల 352 ఓట్లు, బీజేపీకి 2 లక్షల 50 వేల 400 ఓట్లు లభించాయి. సిట్టింగ్ ఎంపీగా ఉన్న బీజేపీ నేత బండి సంజయ్ కి 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 4 లక్షల 98 వేల 276 ఓట్లు లభించగా నాలుగున్నర ఏళ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి రెండు లక్షల 50 వేల ఓట్లే దక్కాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు గెలుచుకున్నప్పటికీ, వారికి లభించిన ఓట్లు బీఆర్ఎస్ కంటే 5249 తక్కువగా ఉండడం, బీజేపీ సిట్టింగ్ ఎంపీగా బండి సంజయ్ కొనసాగుతుండడంతో పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్టీలు కరీంనగర్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాయి. బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ మళ్లీ పోటీ చేస్తుండగా బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ పోటీలో నిలిచారు. కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్ రావును నామినేషన్ ల చివరి రోజున అధికారికంగా ప్రకటించి బరిలో నిలిపారు. కాంగ్రెస్ అభ్యర్థికి కర్త కర్మ క్రియగా మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహరిస్తున్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కేసీఆర్ 2004 లో కాంగ్రెస్ మద్దతుతో తొలిసారి ఎంపిగా గెలుపొంది కేంద్ర కార్మిక మంత్రిగా కొనసాగారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యూపీఏ సర్కార్ నుంచి బయటకు వచ్చి ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో 2006లో జరిగిన ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి 2 లక్షల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తెలంగాణ ఉద్యమానికి ఊతమిస్తూ మరోసారి ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో ఉద్యమ బిడ్డగా 2008 ఉప ఎన్నికలో కేసీఆర్ ను మరోసారి కరీంనగర్ ప్రజలు గెలిపించి ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను చాటి చెప్పారు. 2009లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ 52 వేల ఓట్ల మెజారిటీతో టీఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ పై గెలిచారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ లో పొన్నం తన వాణి వినిపించి పెప్పర్ స్ప్రే దాడికి గురయ్యారు. అందరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వినోద్ కుమార్ ఎంపీగా గెలుపొందారు. అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ పై వినోద్ కుమార్ 2 లక్షల ఐదు వేల మెజారిటీ తో జయకేతనం ఎగురవేశారు. ఇక 2019 ఎన్నికల్లో బీజేపీ నుంచి బండి సంజయ్ బీఆర్ఎస్ నుంచి వినోద్ కుమార్, కాంగ్రెస్ నుంచి పొన్నం ప్రభాకర్ పోటీ చేయగా బీఆర్ఎస్ పై బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ 89 వేల 508 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం లక్షా 79 ఓట్లు పొంది మూడో స్థానానికి పరిమితం అయ్యారు.

### ఎవరేం తక్కువ కాదు

మూడు ప్రధాన పార్టీలు తక్కువే కాదన్నట్లు వ్యవహరించడంతో తాజా కరీంనగర్ రాజకీయాలు రక్తికట్టిస్తున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం సాగుతుంది. విమర్శలు.. ఆరోపణలు.. సవాళ్లు ప్రతిసవాళ్లతో ప్రజల్ని ఆకర్షించేందుకు కాంగ్రెస్( బీజేపీ(, బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. బహిరంగ సవాళ్లతో రాజకీయ దుమారం రేపుతున్నారు. వలసలను ప్రోత్సహిస్తూ రోజురోజుకూ ఎన్నికల వాతావరణాన్ని హీటెక్కిస్తున్నారు. రాజకీయ పార్టీల వ్యూహం ఎలా ఉన్నా..? చైతన్యం గల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు ఈసారి విలక్షణమైన తీర్పు ఇచ్చే పనిలో నిమగ్నమయ్యారు. రాజకీయ పార్టీల ఎత్తుగడలను గమనిస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టిన ప్రజలు, పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే మనకు మేలు జరుగుతుందో ఆ పార్టీకి పట్టం కట్టాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## కూటమిపై గాజు గ్లాసు ఎఫెక్ట్...

విజయవాడ, మే 1, న్నికలు అన్నాక వ్యూహాలు ఉంటాయి. ప్రతి వ్యూహాలు ఉంటాయి. నేరుగా ప్రజల మద్దతు కాదు. మరెన్నో అంశాలు ఎన్నికల్లో గెలుపోటములను ప్రభావితం చేస్తాయి. వాటిని పరిగణలోకి తీసుకోకపోతే ఆ రాజకీయ పార్టీలు మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇప్పుడు జనసేన తప్పిదంతో.. కూటమి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. రాజకీయం అంటేనే కుట్రలు, కుతంత్రాలు ఉంటాయి. తాము గెలవాలంటే కచ్చితంగా ప్రత్యర్థి ఓడిపోవాలి. దానికి ఒక్క ప్రజల మద్దతే కాదు. ఓట్లను అడ్డగోలుగా చీల్చాలి. తప్పుడు ప్రచారాలు చేయాలి. ఇటువంటి వాటిని ఎదుర్కొని నిలబడే వారే గెలుపును అందుకోగలరు. అయితే పరిస్థితి చేయి దాటాక గగ్గోలు పెడితే లాభం ఉండదు. ఇప్పుడు ఏపీలో జనసేన చేస్తున్నది ఇదే. గాజు గ్లాస్ గుర్తు విషయంలో చేజేతులా మీదకు తెచ్చుకున్నది జనసేన. ఎలక్షన్ కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈసీ వెబ్సైట్లో ఫ్రీ సింబల్స్ జాబితాను విడుదల చేసింది. అందులో గాజు గ్లాసు గుర్తు స్పష్టంగా కనిపిస్తోంది. జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేయడం ఖాయం. కానీ గుర్తింపు లేదు ఆ పార్టీకి. అందుకే కామన్ సింబల్ కేటాయించలేదు. అయితే రాజకీయ పార్టీల ప్రత్యేక వినతులకు ఈసీ స్పందిస్తుంది. కానీ ఎందుకో జనసేన వినతిని ఈసీ పరిగణలోకి తీసుకోలేదు. అయితే ఈ విషయంలో కూటమి పార్టీలు సైతం ఉదాసీనంగా వ్యవహరించడం మాత్రం తగదు. గుర్తులు కేటాయించే వరకు ఫ్రీ సింబల్స్ లో గ్లాస్ ఉందని తెలిసి కూడా.. ఈసీ వద్దకు వెళ్లి తమ అభ్యంతరాలు వ్యక్తం చేయలేకపోయారు. అది వైసీపీకి కలిసి వచ్చింది.

# చేవెళ్లలో సినీ సాహితికి గ్లాసు...

హైదరాబాద్, మే 1 ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. భానుడు భగ భగ మండుతున్నప్పటికీ, అభ్యర్థులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఊరూ వాడా తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ పలువురు సినీ తారలు ఎన్నికల బరిలో నిలిచారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ, నటి రోజా ఎన్నికల సంగ్రామంలోకి దిగారు. ఈ ముగ్గురు అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీకి దిగారు. ఇక తెలంగాణలోనూ ఓ సినీ నటి లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె మరెరో కాదు నటి సాహితీ దాసరి.'మా ఊరి పొలిమెర', 'పొలిమెర 2' సినిమాల్లో కీలక పాత్ర పోషించింది సాహితీ దాసరి. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగింది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది. ఆమె నామినేషన్ ను ఎన్నికల అధికారులు యాక్సెప్ట్ చేశారు. 29 ఏండ్ల సాహితీకి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. ఈ విషయాన్ని సాహితి సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. తనకు ఈసీ గాజు గ్లాస్ కేటాయించినట్లు వెల్లడించింది. అందరూ తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసింది. అయితే, గాజు గ్లాస్ సింబల్ ను చూసి చాలా మంది కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఆమె జనసేన నుంచి బరిలోకి దిగుతున్నారా? అని అపోహపడుతున్నారు. అయితే, తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగానే బరిలోకి దిగినట్లు తెలిపింది సాహితీ. ఈ గాజు గ్లాస్ గుర్తు ఆమెకు కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జనసేన కార్యకర్తలు కూడా తనకు ఓటు వేసే ఛాన్స్ ఉందంటున్నారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయా పార్టీల నుంచి బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి రంజిత్ రెడ్డి బరిలోకి దిగారు. బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పోటీకి దిగారు. వీరితో సాహితీ దాసరి పోటీ పడటం విశేషం. అత్యంత బలమైన అభ్యర్థుల మధ్య ఆమెకు ఎన్ని ఓట్లు పడే అవకాశం ఉంది? అనేది ఆసక్తికరంగా మారిందితొలుత షార్ట్ ఫిలిమ్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నది సాహితీ దాసరి. అనంతరం ప్రదీప్ 'పెళ్లి చూపులు' షోతో బాగా క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమా పరిశ్రమలోకి అడుగు పెట్టింది. 'మా ఊరి పొలిమేర', 'పొలిమేర 2', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్', 'సర్కారు నౌకరి', 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' సినిమాల్లో నటించింది. ప్రస్తుతం 'కంచు కనకమాలక్ష్మి' సహా పలు సినిమాల్లో నటిస్తోంది.

# మెదక్ జిల్లాల్లో స్వతంత్రుల దెబ్బ

మెదక్, మే 1 మెదక్, జహీరాబాద్ నియోజక వర్గాల్లో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసిన స్వతంత్ర అభ్యర్థులను తమ వైపు తిప్పుకునేందుకు మూడు ప్రధాన పార్టీలు గాలం వేస్తున్నాయి.స్వతంత్ర అభ్యర్థులు , చిన్న పార్టీల నుండి ఎక్కువ మంది బరిలో ఉంటే వారు తమ విజయావకాశాలను దెబ్బ తీస్తారని, వారిని ఎలాగైనా తమ పార్టీ లో చేర్చుకోవాలని మెదక్, జహీరాబాద్ నియోజకవర్గలా పరిధిలో మూడు ప్రధాన పార్టీలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి.రెండు లోక్ సభ నియోజక వర్గాలలో, మూడు ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ ఉండటంతో, స్వతంత్ర అభ్యర్థులను తమ పార్టీ లో చేర్చుకుంటే తమ అభ్యర్థుల విజయ అవకాశాలు పెరుగుతాయని ఆయా పార్టీలు భావిస్తున్నాయి.ఇప్పటికే మెదక్ నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన పృథ్విరాజ్ అనే వ్యక్తి, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, సంగారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.మెదక్ లోక్ సభ నియోజకవర్గానికి, మొత్తం 54 నామినేషన్లు రాగా, అందులో ఒక్కటి తిరస్కరించారు.ఒకరు కాంగ్రెస్ పార్టీ లో చేరటంతో, అతను సోమవారం నామినేషన్ ఉప సంహరించుకోనున్నారు. ఎన్నికల బరిలో 52 మంది ఉండటంతో వారంతా పోటీలో ఉంటే, నాలుగు ఈవీఎం లు ఉపయోగించాల్సి వస్తుంది. నాలుగు ఈవీఎంలు ఉపయోగించడం కూడా, తమ తమ అభ్యర్థుల విజయావకాశాలను దెబ్బతీస్తాయని, మూడు ప్రధాన పార్టీలు కూడా భావిస్తున్నాయి.ఆయా పార్టీల నాయకులూ తరచుగా ఫోన్ చేయటం, సంప్రదింపుల కోసం ఇంటికి తరచుగా వస్తుండటంతో, నామినేషన్ ఉప సంహరించుకోవడం ఇష్టం లేని స్వతంత్ర అభ్యర్థులు ఫోన్ స్విచ్ అఫ్ చేసుకునే వారికీ అందుబాటులో లేకుండా వెళ్లారని సమాచారం.జహీరాబాద్ నియోజకవర్గానికి కూడా 40 మంది నామినేషన్లు వేయగా, అందులో ఎన్నికల అధికారులు 14 నామినేషన్లు తిరస్కరించడంతో, ప్రధాన పార్టీల పని ఒకింత సులువు అయ్యిందని చెప్పొచ్చు. ఇక్కడ కూడా, ఇంకా 26 మంది బరిలో ఉండటంతో, మూడు ప్రధాన పార్టీలో కూడా స్వతంత్ర పార్టీ అభ్యర్థులను ఎలాగైనా తమ పార్టీలో చేర్చుకోవాలని తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేసాయి.26 మంది అభ్యర్థులు ఉంటె, రెండు ఈవీఎంలు ఉపయోగించాలిసిన పరిస్థితి వస్తుందని, అది తమ విజయావకాశాలను ప్రభావితం చేస్తున్నదని మూడు ప్రధాన పార్టీలు అంటున్నాయి.స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువమంది బరిలో ఉంటె, వారికీ కేటాయించిన గుర్తులు తమ గుర్తులను పోలి ఉంటే కూడా తమ తమ అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేస్తాయని ఆయా పార్టీ నాయకులూ భావిస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, నామినేటెడ్ పోస్టు ఇస్తామని స్వతంత్రులను తమ పార్టీలోకి వెల్కమ్ చెబుతుంటే, తమ పార్టీలో పదవులు ఇస్తామని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు స్వతంత్ర అభ్యర్థులను ఆకర్శించే ప్రయత్నం చేస్తున్నాయి.

# మాయమవుతున్న గుండ్లపోచంపల్లి రాతిచిత్రాలు

మెదక్, మే 1 మెదక్ జిల్లాలోని గుండ్లపోచంపల్లి సమీపంలో రాతి చిత్రాలను గుర్తించారు. రియల్ ఎస్టేట్ విస్తరణతో ఈ తరహా రాతిచిత్రాలు కనుమరుగయ్యే అవకాశం ఉందని చరిత్రకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ కు 25 కి.మీ.ల దూరంలో కొంపెల్లి గ్రామానికి చేరువలోవున్న గుండ్లపోచంపల్లికి 2 కి.మీ.దూరంలో ప్రభుత్వ అటవీ భూముల అంచున 3శిలాశ్రయాలలో కొత్తగా రాతిచిత్రాలు కనుగొనబడ్డాయి. ఈ చిత్రిత శిలాశ్రయాలు భౌగోళికంగా 17.5820 డిగ్రీల అక్షాంశాలు,78.4617 డిగ్రీల రేఖాంశాలపై, సముద్రమట్టానికి 545మీ.ల ఎత్తున వున్నాయి.గుండ్లపోచంపల్లికి చెందిన సాయికృష్ణ, దక్కన్ యూనివర్సిటి చారిత్రక పరిశోధక విద్యార్థి, యువ ఇంజనీర్ (ప్రస్తుతం ఏఎస్పైలో ఉద్యోగి, డాక్టరేటు సాధించాడు.) చరిత్రపై ఆసక్తితో తన అన్వేషణను తన ఊరి నుంచే మొదలుపెట్టి సఫలీకృతంగా ఈ మూడు చిత్రితశిలాశ్రయాలను కనుగొన్నాడు. కొత్త తెలంగాణ చరిత్ర బృందాన్ని తమ గ్రామానికి ఆహ్వానించి మాకు వాటిని చూపించాడు. ఈ చారిత్రక యాత్రలో చరిత్ర బృందం యొక్క సభ్యులు శ్రీరామోజు హరగోపాల్, వేముగంటి మురళీకృష్ణ, బెల్లంకొండ సంపత్ కుమార్, ఫారెస్ట్ గార్డ్, సాయికృష్ణ తోడుగా రాతి చిత్రాలు పరిశీలించారు.మొదటిలో మధ్యశిలాయుగం, నవీన శిలాయుగం సంధికాలానికి చెందిన రాతి చిత్రాలున్నాయి. చాలా అందంగా చిత్రించిన ఎరుపురంగు అడవిదున్నల చిత్రాలు ఆధునిక చిత్రకారుల పెయింటింగ్సునే సవాలు చేసేంత గొప్పగా కళాత్మకంగా వున్నాయి. రెండడుగుల ఎత్తు, మూడడుగుల పొడవున్న ఈ చిత్రాలు తెలంగాణ పూర్వయుగ చరిత్రకు కొత్తపేజీలు. ఇక్కడే కొన్ని రాతిపనిముట్లు లభించాయి. వాటిలో బూమరాంగు వంటి వంపుగల రాతిపనిముట్టు, పెచ్చురాళ్ళతో ఒకవైపు చెక్కిన గొడ్డళ్ళు, బొరిగెలవంటివి, రాతికత్తులు, మరొక నునుపైన రెండువైపులచెక్కిన రాతిగొడ్డలిముక్క (నవీనశిలా యుగానికి చెందినది)ఉన్నాయి.రెండవ శిలారాయి చాలా ముఖ్యమైనది. ఎక్కువ చిత్రాలు వేర్వేరుకాలాల్లో ఒకదానిపై మరొకసారి గీసిన రాతి చిత్రాలు చాలా వున్నాయి. ఒకచోట అందమైన మొదటి శిలాశ్రయంలోని అడవిదున్నలతో పోలికలున్నచిత్రణతో మూపురమున్న ద్విశూలం వంటి వంపు కొమ్ములతో ఒక ఎద్దు ఉంది. ఇక దాని పక్కన గొప్ప చిత్రకారుని చేతిలో రూపుదిద్దుకున్న చిత్రం వంటి రెండెద్దులబొమ్మ, ఒక ఎద్దు వెనక మరొక ఎద్దు వాటి కొమ్ములు మధ్యలో అగుపిస్తుంటాయి. అదొక జమిలి ఎద్దుల బొమ్మ లెక్క కనిపిస్తుంది. వీటికి దగ్గరలో ఒక దుప్పిబొమ్మ చిత్రించిన తీరు మనోహరంగా ఉంది.ఈ పెద్ద చిత్రాల కాన్వాసులో మరొకచోట సన్నని గీతల ఏనుగు బొమ్మవుండడం విశేషం. మెదక్ జిల్లా అస్తలాపూర్ తర్వాత ఏనుగు కనిపించడం ఇక్కడే. చిత్రాల అంచులతో అంతటా ఈటెలు,తాళ్ళవలలు ధరించిన వేటగాళ్ళబృందాలు కని పిస్తున్నాయి. అవి కొంచెం ఎక్కువగా అయి వున్నాయి. ఇంకొక చోట సామూహికనృత్యం చేస్తున్న ముగ్గురు ఆదిమానవుల దృశ్యం గొప్పచిత్రం. వాళ్ళ పక్కన పడివున్న జంతుదేహాలు కనిపిస్తున్నాయి.ఈ శిలాశ్రయం వద్ద పరిశోధన జరిపితే ఆదిమానవుల పనిముట్లు దొరికే అవకాశముంది. మొదటి శిలాశ్రయం 10 అడుగుల ఎత్తు లోపలే వుంది. ఈ రెండో శిలాశ్రయం 20 అడుగుల ఎత్తులో వుంది. మూడో శిలాశ్రయంలో రాతిచిత్రాలన్నీ మాసిపోయివున్నాయి. పెద్దవి, పొడవైన కొమ్ములున్న మగజింక(ఇర్రి)వంటి జంతువు చిత్రించబడి వుంది. మరికొన్ని జింకలవంటి అస్పష్టచిత్రాలు అక్కడ అగుపిస్తున్నాయి. ఈ శిలాశ్రయం 30 అడుగుల ఎత్తులో వుంది.ఈ చిత్రిత శిలాశ్రయాలు మూడుయుగాల ప్రతినిధులు. మూడో శిలాశ్రయం ప్రాచీనశిలాయుగానికి, మధ్యశిలాయుగానికి కూడా చెందినది. ఇక్కడి బొద్దుగీతల బొమ్మలు చాలా రఫ్ గా వున్నాయి. అంత ఎత్తున ఆదిమానవుల నివాసమున్నది మధ్యశిలాయుగాలకు ముందుననే. దట్టమైన అడవిలో క్రూర జంతువులనుండి రక్షణకై ఇంత ఎత్తులలో వుండడం సహజంగా మధ్యశిలాయుగంనాటి లక్షణం. రెండవ శిలాశ్రయంలోని బొమ్మలు రెండుతరాలకు చెందినవిగా అగుపిస్తున్నాయి. సన్నని గీతలబొమ్మలు, వీటిలో ఆడవాళ్ళ బొమ్మలు లేవు. వేట దృశ్యాలు వీటి ప్రత్యేకత. చాల్కోలిథిక్ పీరియడ్లో వేసిన బొమ్మల వలె జననేంద్రియాల చిత్రణ లేదు వీటిలోవేసిన బొమ్మల మీదనే బొమ్మలు వేసివున్నాయంటే తర,తరాలుగా ఆదివాసుల ఆవాసంగా ఈ ప్రదేశముండివుంటుంది. రెండోతరం బొమ్మలన్నీ, కళాత్మకత వుట్టిపడుతున్నాయి. రెండెద్దుల బొమ్మలోని చిత్రకళానైపుణ్యం ఆదిమానవుల ఈస్థటిక్సుని తెలియచేస్తున్నది. మొదటి శిలాశ్రయం రాతిపనిముట్లవల్ల మధ్యశిలాయుగానిదని, రాతిచిత్రాల వల్ల నవీనశిలాయుగానిదని తెలుస్తున్నది. ఒకేచోట ఆదిమానవుల సాంస్కృతిక వైభవాన్ని చూడగలగడం ఒక అద్భుతం, అపూర్వం.రోజురోజుకూ రియల్ ఎస్టేట్ విస్తరణ సాగుతుండటంతో ఈ తరహా రాత్రి చిత్రాలు కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వీటి రక్షణ కోసం కేంద్రమంత్రి నుంచి స్థానిక రెవెన్యూ అధికారుల వరకు విజ్ఞప్తులు చేసినా ఫలితం మాత్రం శూన్యంగా ఉందని వాపోయారు.

## ఓయో లాడ్జిలో లవర్స్
## ప్రియుడు అనుమానాస్పద మృతి

హైదరాబాద్ ప్రియురాలితో కలిసి ఓయో లాడ్జీలో బస చేసిన యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన ఎస్సార్నగర్ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై శ్రావణ కుమార్ వివరాల ప్రకారం..మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన హేమంత్ (28) ఇటుకల వ్యాపారి అదే ప్రాంతానికి చెందిన యువతి(27)తో ఏడేళ్ల కిందట పరిచయం ఏర్పడగా.. అది ప్రేమగా మారింది. ఇద్దరూ కలిసి సోమవారం నగరంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరై రాత్రి ఎస్సార్ నగర్ లోని ఓయో టౌన్ హౌస్ లో గది తీసుకొని బస చేశారుమద్యం తాగి రాత్రి 2 గంటల ప్రాంతంలో హేమంత్ బాత్రూంకు వెళ్లాడు. ఎంతకు బయటకు రాకపోవడంతో యువతి వెళ్లి చూడగా అపస్మారకస్థితిలో హేమంత్ వున్నాడు.

# పట్టుకోసం కాంగ్రెస్.. గుర్తింపు కోసం..బీఆర్ఎస్

ఖమ్మం, మే 1 ఖమ్మంలో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు ధీమాతో ఉన్నారు. ఖమ్మం ఖిల్లాపై జెండా ఎగుర వేయాలని మూడు పార్టీలు పోటీ పడుతున్నాయి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో త్రిముఖ పోటీ అనివార్యమైంది. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నడుమ పోటాపోటీ పోరు సాగనుంది. మూడు పార్టీల అభ్యర్థులు నియోజకవర్గాన్ని చుట్టేస్తూ ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా ఖమ్మం సీటును దక్కించుకోవాలని ఎత్తులు వేస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ సీటుని తిరిగి కైవసం చేసుకోవాలని ఆరాటపడుతుండగా బీజేపీ ఈసారి ఖమ్మంలో పట్టు సాధించాలని పాకులాడుతోంది.రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటం ఖమ్మంలో ఎంపీ సీటును గెలుచుకునేందుకు కాంగ్రెస్ కు కలిసి వచ్చే అంశంగా మారుతుంది. అలాగే అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి వరంగల్ కి చెందిన మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి కుమారుడు కావడంతో పాటు అంగ, అర్థ బలం రెండూ కలిగి ఉన్నారు.

దీంతో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాల్లో తొమ్మిది నియోజకవర్గాలను కాంగ్రెస్, సీపీఐ కూటమి గెలుచుకుంది. కాగా భద్రాచలంలో గెలిచిన ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం ఇటీవల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలైన ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, మధిర, అశ్వారావుపేటల్లో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ పాతిక వేల పైచిలుకు భారీ మెజారిటీతోనే గెలవడం తాజాగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి కలిసి వచ్చే అంశంగా మారింది. అంతేకాకుండా ఎంపీ సీటు కోసం పార్టీలో జరిగిన అంతర్గత పోరులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్టు పట్టి మరీ స్వయానా తన వియ్యంకుడైన రామసహాయం రఘురామ్ రెడ్డికి టిక్కెట్ ఇప్పించుకున్నారు. పొంగులేటి గత ఎన్నికల్లో కేసీఆర్ తో సవాల్ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్యేలను గెలిపించుకుని పంతం నెగ్గించుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపు బాధ్యతను పొంగులేటి తన భుజస్కంధాలపై వేసుకోవడం అభ్యర్థికి మరింత అండగా మారింది. కాగా రాష్ట్ర కేబినెట్ లో కీలకంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం గెలుపునకు దోహదపడే అంశాలుగా కనిపిస్తున్నాయి.అధికారం కోల్పోయి రోజు రోజుకూ పలుచన పడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ఖమ్మం స్థానం సిట్టింగ్ సీటు కావడంతో కొత్తవి కాకపోయినా కనీసం సిట్టింగ్ సీట్లను అయినా కాపాడుకోవాలన్న తలంపుతో బీఆర్ఎస్ పార్టీ కుస్తీ పడుతుంది. ఈక్రమంలో ఖమ్మం స్థానాన్ని మళ్లీ దక్కించుకోవాలన్న అధినేత ఆదేశాల మేరకు స్థానిక గులాబీ నేతలు పడరాని పాట్లు పడుతున్నారు. సోమవారం గులాబీ బాస్ కేసీఆర్ ఖమ్మంలో బస్ యాత్ర(ను సైతం చేపట్టనున్నారు. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే స్థానాన్ని కూడా బీఆర్ఎస్ దక్కించుకోలేకపోయింది. దీంతో ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు ఒక్క ఎమ్మెల్యే బలం కూడా లేకపోవడం గులాబీ పార్టీ బలహీనతను స్పష్టం చేస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం నుంచి మంత్రిగా పని చేసిన పువ్వాడ అజయ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయి ప్రజా మద్దతు కోల్పోవడం కూడా అభ్యర్థి నామాకి ఇబ్బందికర పరిస్థితిని తెచ్చిపెట్టాయి. అలాగే క్షేత్ర స్థాయిలో పార్టీకి అండగా ఉంటున్న జిల్లాలోని స్థానిక ప్రజా ప్రతినిధులైన జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్ లోకి వరుస కడుతున్న పరిస్థితి ఎంపీ అభ్యర్థి బలాన్ని రోజు రోజుకూ నిర్వీర్యం చేస్తున్నాయి. దీంతో బీఆర్ఎస్ కు ఖమ్మం సిట్టింగ్ స్థానంలోనూ ఎదురీత తప్పనట్లే కనిపిస్తోంది.ఇప్పటి దాకా జిల్లాలో ఒక్క సర్పంచ్ స్థానాన్ని కూడా కైవసం చేసుకోని బీజేపీ ఏకంగా ఈసారి ఖమ్మంలో కాషాయ జెండా ఎగరేస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తోంది. బలమైన కేడర్, జిల్లాలో స్థానికంగా పార్టీ నిర్మాణం లేకపోయినా ఖమ్మం ఖిల్లా పై తమ జెండా ఎగరేస్తామని ఆ పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు( గట్టిగా చెబుతున్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సారథ్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపిస్తాయని తాండ్ర తన ప్రచార పర్వాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. మొత్తంమీద ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 45 మంది అభ్యర్థులు బరిలో నిలవగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నడుమే త్రిముఖ పోటీ స్పష్టంగా కనిపిస్తోంది.

# జోరుగా మైకుల హోరు...
## పతాకస్థాయికి చేరిన ప్రచారం

వరంగల్, మే 1 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.....ప్రధాన రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. అన్ని పార్టీలు ప్రచారంలో ఆరాటం, ఆర్భాటం , పోరాటం ప్రదర్శిస్తున్నాయి. ప్రచారానికి తమ స్టార్ క్యాంపెయినర్లను బరిలోకి దింపుతున్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ.....ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉన్న నేతలను ప్రచారాలకు దింపుతున్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సైతం జిల్లాలో పర్యటిస్తూ.... పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్పంచుకుంటున్నారు. ఇప్పటికే వరంగల్ జిల్లాలో కేటీఆర్ పర్యటన పూర్తి చేయగా..... పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అంతకుముందు వరంగల్ లోక్ సభ నియోజకవర్గ ముఖ్య నేతలతో మాజీ మంత్రి హరీష్ రావు సమావేశం అయ్యారుహనుమకొండలోని కెప్టెన్ లక్ష్మీ కాంతరావు నివాసంలో బస చేయనున్నారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారం రోజుల వ్యవధిలోనే వరంగల్ పార్లమెంటరీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ రెండో బహిరంగ సభ నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు ఒకే లోక్ సభ నియోజకవర్గ పరిధిలో రెండు బహిరంగ సభలు జరగలేదు. అయితే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారట. అందులో భాగంగానే ఈనెల 30వ తేదీన రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందుకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.మరోవైపు వరంగల్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని కోరుతూ..... మే 3న హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్నారు. ఇప్పటికే ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారు కాగా...... అందుకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర బీజేపీ నేతలు పర్యవేక్షిస్తున్నారు. నరేంద్ర మోదీతో పాటు జాతీయస్థాయి నేతలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొంటారని సమాచారం. వరంగల్ సెగ్మెంట్ పై బీజేపీఆశలు పెట్టుకుంది. ఆరూరి రమేష్ నామినేషన్ కు ఉత్తర్ ప్రదేశ్ సీఎం పుష్కర్ సింగ్ హాజరయ్యారు. ఇక నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఫైనల్ గా ఎంత మంది అభ్యర్థులు బరిలో నిలుస్తారు? ఒక్కో సెగ్మెంట్ కు ఎంత మంది ఫైనల్ గా పోటీ పడుతున్నారు అనేది రేపటితో క్లారిటీ రానుంది. మొత్తానికి సరిగ్గా 10 రోజుల పాటు ఎన్నికల ప్రచారం రాష్ట్రంలో జోరుగా సాగనుంది.

# భువనగిరలో క్రాస్ ఓటింగ్ టెన్షన్...

నల్గొండ, మే 1 తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు రక్తి కడుతున్నాయి. ఇటీవల ఓ బహిరంగ సభలో టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఓ ఆరోపణ చేశారు. రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లలో కనీసం నాలుగు చోట్ల బీఆర్ఎస్, బీజేపీతో కుమ్మక్కయ్యింది. ఆ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు బీఆర్ఎస్ తెరవెనుక సహకారం అందిస్తోంది. దీనికోసం తమ పార్టీ నుంచి డమ్మీ అభ్యర్థులను బరిలోకి దింపింది అన్నది ఆ సంచలన ఆరోపణ. కానీ, బీఆర్ఎస్ వైపు నుంచి ఈ ఆరోపణలను తిప్పికొట్టే ప్రయత్నం పెద్దగా ఏదీ జరగలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇలా చేసిన ఆరోపణల్లోని నాలుగు లోక్ సభా నియోజకవర్గాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని భువనగిరి పార్లమెంటు స్థానం ఒకటి.భువనగిరి ఎంపీ సీటు విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థి ఎంపిక నుంచి మొదలు.. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం దాకా బీఆర్ఎస్ లో పెద్దగా ఉత్సాహం కనిపించడం లేదు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నియోజకవర్గంలో ఇప్పటికే రోడ్ షో కూడా జరిపి ప్రచారం చేసినా, కేడర్ లో జోష్ నింపడంలో కేసీఆర్ పర్యటన పెద్దగా ఉపయోగపడలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సీటు నుంచి టికెట్ ఆశించిన తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలక్రిష్ణారెడ్డికి టికెట్ ఇచ్చి ఉంటే, 2014 విజయం సాధించిన సీటును తిరిగి దక్కించుకునేందుకు అవకాశం ఉండేదని, కనీసం గట్టి పోటీ ఇవ్వగలిగేదన్న విశ్లేషణలు ఉన్నాయి. కానీ, ఎంపీ సీటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇబ్రహీంపట్నం మినహా మిగిలిన ఆరు సెగ్మెంట్లకు ఏమాత్రం పరిచయం లేదని క్యామ మల్లేష్ యాదవ్ కు టికెట్ ఇవ్వడంతో ముందే ఓటమిని అంగీకరించిందా అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో, ఓటర్లను కలుసుకోవడంలో, పర్యటనల్లో వెనకబడి ఉన్నారు. ఆయనకు సహకరిస్తున్న నియోజకవర్గ నాయకత్వం కూడా పెద్దగా లేదు. దీంతో ఎక్కడా బీఆర్ఎస్ ప్రచార హవా కనిపించడం లేదు.ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక జనగామలోనే పార్టీ ఎమ్మెల్యేగా ఉండగా, ఆలేరు, భువనగిరి, ఇబ్రహీంపట్నం, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ ఆరు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల మెజారిటీనే ఏకంగా 2.73 లక్షలు కావడం గమనార్హం. 18 లక్షల దాకా ఓట్లున్న భువనగిరి ఎంపీ సీటును దక్కించుకోవాలంటే పోలైన ఓట్లలో కనీసం 6 లక్షల మార్కు చేరుకోవాలన్న అంచనాలు ఉన్నాయి. భువనగిరి ఎంపీ సీటును దక్కించుకున్న బీఆర్ఎస్ కు 4.48 లక్షలు ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన ఆ పార్టీకి 5.27 లక్షలు వచ్చాయి. ఈ సారి కనీసం 6లక్షల పైచిలుకు ఓట్లు వస్తే గెలిచే అవకాశాలు తక్కువ. ఇప్పటికే పోటీ బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ మధ్య జరుగుతుందని బాగా ప్రచారం అయిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఒక విధంగా ఆత్మరక్షణలో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం, ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం వంటి కాంగ్రెస్ కు పాజిటివ్ అంశాలు. కేంద్రంలో తిరిగి బీజేపీ అధికారంలోకి వస్తుందని, మోడీ మూడో సారి ప్రధాని అవుతారని మోడీ చరిష్మాపై ఆధారపడుతున్న బీజేపీ అంచనాల్లేకుండా బరిలోకి దిగినా ప్రచారంలో ఊపుమీదుంది. బీజేపీ అభ్యర్థి 2014లో ఎంపీగా గెలిచి ఉండడం, 2019 లో స్వల్ప ఓట్ల తేడాతోనే ఓడిపోయి ఉండడం, ఎంపీ నియోజకవర్గంలో పరిచయాలు బాగా కలిగి ఉండడం బీజేపీకి పాజిటివ్ అంశాలుగా ఉన్నాయి. కానీ, బీఆర్ఎస్ కు అనుకూలమైన వాతావరణమే లేదన్న అభిప్రాయం బలంగా ఉంది.ఈ ఎన్నికల్లో భువనగిరిలో వెనుకబడిపోయినట్లు కనిపిస్తున్న బీఆర్ఎస్ ఓట్లు బీజేపీ అభ్యర్థికి క్రాస్ అవుతాయన్న ప్రచారం రెండు మూడు రోజులుగా ఊపందుకుంది. బీజేపీ అభ్యర్థి గతంలో బీఆర్ఎస్ కు చెందిన వాడు కావడం, ఇదే నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచి ఉండడం, ఆయన సామాజిక వర్గం గౌడ్లకు అత్యధిక ఓట్లు ఉండడం, బీఆర్ఎస్ అభ్యర్థికి నియోజకవర్గంలో పెద్దగా ఎక్స్ పోజర్ లేకపోవడం, కాంగ్రెస్ ను నిలవరించడానికి బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ప్రచారం జరుగుతోంది.

# కాంగ్రెస్ లో చేరిన మందమర్రి సింగిల్ విండో చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ సాల్వాజీ ప్రభాకర్ రావు



మందమర్రి సింగిల్ విండో చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ సాల్వాజీ ప్రభాకర్ రావు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి ఈరోజు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు మేలు చేస్తాయని అలాగే కాకా కుటుంబం నిరంతరం సేవ చేయడమే వారి లక్ష్యం అని వారు అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వాటర్ సప్లై అలాగే ట్యాంకర్లు మోటర్లు స్కూల్ బెంచీలు ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారి తనయుడు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి గారు ఎమ్మెల్యే అయినాక చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పదంలోకి దూసుకెళ్తుందని అలాగే వారి తనయుడు గడ్డం వంశీకృష్ణ గారు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్ బత్తుల రమేష్ మండ భాస్కర్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్ గోగుల రాజయ్య సట్ల రవీందర్ రాచర్ల రవికుమార్ ఎండి సుకుర్ యువజన కాంగ్రెస్ నాయకులు సజ్జు కనకంరాజు వడ్లూరు సునీల్ కుమార్ విజయ్ మహిళా నాయకురాల్ రాధా స్రవంతి ఆలం శంకరు మంకు రమేష్ కడలి శ్రీనివాసరావు పిండి ఐలయ్య రమేష్ రాజు క్రాంతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## బాత్రూంలో జారిపడి మహిళ మృతి

వికారాబాద్ జిల్లా తాండూరు లో విషాదయం నెలకొంది. స్నానానికని వెళ్లి బాత్రూంలో కిందపడి మహిళా మృతి చెందింది. స్థానికుల సమాచారం తో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతురాలు అవుసుల వెంకటేశ్వరి (32) గా గుర్తించారు. తాండూర్ పట్టణం గంజి సమీపంలోని గృహ సమాదాయంలో ఘటన జరిగింది.

## సికింద్రాబాద్ లో చరిత్రను తిరగరాస్తాం.... మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం నాడు సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తలసాని మాట్లాడుతూ అన్ని విధాలుగా ప్రజలకు అండగా ఉంటూ అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ వెంటే ప్రజలు ఉన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. ఆరు గ్యారెంటీ లలో 5 హామీలు అమలు చేస్తున్నాం అని ప్రకటించడం అవాస్తవం. 5 హామీలు అమలు చేస్తున్నట్లు నిరూపించాలి. అధికారంలోకి వచ్చి 5 నెలలు కావస్తున్నది... ఇప్పటి వరకు ఏం చేశారో చెప్పాలి. అన్ని వర్గాల పండుగలను కేసీఆర్ ప్రభుత్వం లో ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్, రంజాన్ పండుగలను నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం మొఖం పెట్టుకొని క్రిస్టియన్, ముస్లీం లను ఓట్లు అడుగుతారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే పద్మారావు అంటే ఒక బ్రాండ్ ఆయన గెలుపు తధ్యం... ఎవరు ఆపలేరని అన్నారు.

## కాంచిట్ చౌరస్తా లో గోకుల్ ఆల్లం చాయ్ త్రాగిన హరీష్ రావు

సిద్దిపేట లో ఉదయాన్నే చాయ్ ఎక్కడ దొరుకుతుంది అంటే.. చెప్పే అడ్రస్ గోకుల్ అల్లం టి ఎంతో ఫెమస్... సిద్దిపేట లో ఉదయం వాకింగ్ వెళ్లే ప్రతి ఒకరు అక్కడ చాయ్ తాగాల్సిందే.... చాయ్ ప్రియులు ఉదయం ఎక్కడ ఉంటారు అంటే గుకుల్ టి పాయింట్ ఒక కేరాఫ్ అడ్రెస్... అలాంటి చాయ్ పాయింట్ లో ఉదయాన్నే హరీష్ రావు ప్రత్యక్ష మాయ్యారు... అక్కడ ఉండే వాళ్ళని అశ్చర్య పోయారు...!! అక్కడ చాయ్ త్రాగుతూ కాసేపు ముచ్చటించారు... చాయ్ ప్రత్యేకత గురించి మాట్లాడారు...– సిద్దిపేట నే ప్రత్యేకత అలాంటి సిద్దిపేట లో ఎన్నో ప్రత్యేకతలకు వేదిక అయింది అని హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు... సిద్దిపేట ప్రజలు కుటుంబం గా భావించే హరీష్ రావు గారు ఇలాంటి సమయం... ఇలాంటి ఆత్మీయ కలయిక గొప్ప సందర్భం అని అభిప్రాయపడ్డారు...

## కోటి ఆరు లక్షలు పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

రంగారెడ్డి సైబరాబాద్ ఎస్వోటీ టీమ్స్ మరియు సైబరాబాద్ లోని వివిధ పోలీస్ స్టేషన్స్ సిబ్బంది తో కలిసి 6 ప్రదేశాలలో బ్యాంకు లకు నగదు తీసుకువెళ్లే 6 వాహనాలలో తనిఖీలు నిర్వహించగా ఎన్నికల సంఘం నిర్దేశించిన సరైన క్యూఆర్ కోడ్లు మరియు ఇతర విధానాలు పాటించకుండా రూ. 1,06,62,730/-. రవాణా చేస్తుండగా పట్టుకోవడం జరిగింది

## తెలంగాణ ప్రజలకు రేవంత్ క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్ అమిత్ షా ఫేక్ వీడియో కేసులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు సమన్లు పంపడంపై తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణ సీఎం స్వయంగా ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తుంటే, తనకు నోటీసులు అందలేదు. అక్కడ కూడా తనకు నోటీసు వచ్చిందని అబద్దం ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారూ. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు.

## కొండా విశ్వేశ్వర రెడ్డిని గెలిపించాలి

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని హరిత రిసార్ట్స్ లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఎంఆర్ పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.మాదిగలను కాంగ్రెస్ మోసం చేసింది చరిత్ర సాక్ష్యం... బీఆర్ఎస్ మోసం చేసింది చరిత్ర సాక్ష్యం... కానీ మాదిగలను హక్కున చేర్చుకున్న పార్టీ బీజేపీ. మాదిగలు కాంగ్రెస్ లో ఉన్న... బీఆర్ఎస్ లో ఉన్న ఏ పార్టీలో ఉన్న కమలం పువు గుర్తు పై ఓటేయాలని కోరారు. కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాల్సిన అవసరం ఉంది. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ ప్రభుత్వం సానుకూలంగా ఉంది.... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితేనే వర్గీకరణ సాధిస్తాం. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ఓటేసి గెలిపించాలని కోరారు.

## యూనివర్సిటీలను భ్రష్టు పట్టించిన కేసీఆర్

హైదరాబాద్ ప్రభుత్వ యూనివర్సిటీలను భ్రష్టు పట్టించింది కేసీఆర్ అని ఓయూ జేఏసీ చైర్మన్ లోకేష్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూలో వాటర్ కరెంట్ కొరత ఉందని మాజీ సీఎం కేసీఆర్ ట్విట్టర్ చేయడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓయూ లో వేసవి సెలవుల సందర్భంగా ఓయూ అధికారులు ఒక సర్కులర్ జారీ చేశారు. ఆ సర్కులర్ తప్పుపడుతూ కెసిఆర్ ట్విట్టర్ చేశారు 9 సంవత్సరాలు కేసీఆర్ రాష్ట్రాన్ని పాలించి ఏ రోజు కూడా ఓయూ గురించి మాట్లాడని కెసిఆర్ ఈరోజు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగం పెంచింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు, ఓయూ రిజిస్టర్ పోటీ పరీక్షల కోసం ప్రిపరేషన్ అవుతున్న విద్యార్థుల కోసం నీటి కొరత విద్యుత్ కొరత ఉండదని ఈరోజు సర్కులర్ జారీ చేశారు. కెసిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారు 17 లోక్ సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా టిఆర్ఎస్ పార్టీ గెలవదు ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## రాయుడుపోడు లో వంగా గీతా ప్రచారం

పిఠాపుర కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో యు. కొత్తపల్లి మండలం రాయుడుపోడు గ్రామంలో వైయస్సార్సీపీ అభ్యర్థి వంగా గీతా విశ్వనాథ్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో అందించే సంక్షేమ పథకాలు మళ్లీ పొందాలంటే జగన్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలుపరిష్కరిస్తామన్నారు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి నేను మీకు అందుబాటులో ఉంటానన్నారు చుట్టుపక్క గ్రామాల్లో ఉన్న నాయకులు జగన్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలన్నారు పేదవాడు కల నిజం కావాలంటే జగన్ ప్రభుత్వం రావాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కార్మికుల హక్కులు ఎర్రజెండా తోటే సాధ్యం



నెక్కొండ మే 1తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు )నెక్కొండ మండల శాఖ మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి( సిఐటియు )జెండా ఆవిష్కరణ చేసి అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం మన ప్రేమికుడు సమ్మయ్య సహకారంతో పంచాయతీ ఆవరణలో కానుగ మొక్క నాటడం జరిగినది చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం ప్రాణాలర్పించిన రోజు మేడే అని గత 138 సంవత్సరాలకు పూర్వమే కార్మికులు శ్రమదోపిడికి గురవుతూ పనికి తగ్గ వేతనం లేని సమయం 18 గంటల పని విధానం తీవ్ర ఒత్తిడి తట్టుకోలేక రెండు లక్షల మంది కార్మికులు ఏకమై పోరాటం చేసి తమ ప్రాణాలనులైతం లెక్కచేయకుండా రక్తంలో పడి పుట్టిన జెండా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించిన జెండాఎర్రజెండా కార్మికులకు కనీస వేతన చట్టాలు పిఎఫ్ ఈ ఎస్ఐ గ్రాడ్యుటి సౌకర్యాలు చెందాలంటే పోరాటమే సరైన మార్గమని భారతదేశంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చింది కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అందుకు కార్మిక వర్గం అంతా మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధమై కార్మిక చట్టాలను కాపాడుకోవాలని అది సిఐటియు ఎర్ర జెండా తోటే సాధ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రలోభాలకు పాల్పడుతున్న బద్వేల్ వైసీపీ నేతలు మెప్మా యానిమేటర్లతో రహస్య సమావేశం

కడప బద్వేల్ వైకాపా నేతలు ప్రలోభానలకు తెర లేపారు. డ్వాక్రా సంఘాల ఓట్లు వైసీపీకి పడేలా చూడాలంటూ యానిమేటర్లకు వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధా, అడా చైర్మన్ గురు మోహన్ ఆదేశాలు ఇచ్చారు. విషయం తెలుసుకుని మీటింగ్ దగ్గరికి బిజెపి జిల్లా అధ్యక్షుడు మీటింగ్ దగ్గరికి వెళ్లిన బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషన్ రెడ్డి, టిడిపి బద్వేల్ పట్టణ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి వెళ్లారు. దాంతో యానిమేటర్లు ముఖానికి ముసుగులు కట్టుకొని అక్కడి నుంచి పారిపోయారు. కోడి ఉల్లంఘన పాల్పడుతున్న వైసీపీ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలంటు కూటమి నేతల డిమాండ్ చేసారు.

## టిడిపి పార్టీలోకి ఊపందుకుంటున్న వలసలు

రామచంద్రాపురం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి పార్టీలోనికి వలసలు జోరు అందుకుంటున్నాయి .అందులో భాగంగా రామచంద్రపురం పట్టణంనకు చెందిన ప్రముఖ వైసిపి నాయకులు చిలుకూరు వీర వెంకట సత్యనారాయణ రామకృష్ణ సోదరులు అధ్వర్యయం లోవైసిపి పార్టీని విడిచి నియోజవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి శుభాకాంక్షలు సమక్షంలో సుమారు 90 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా సుభాష్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం సుభాష్ మీడియాతో మాట్లాడుతూ కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు ఇప్పటివరకు ముఖ్యంగా భావన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు త్వరలో కూటమి విజయం సాధించి వస్తుంది ఇప్పటివరకు అన్ని వర్గాల వారిని తీవ్ర ఇబ్బంది పెట్టిన వైసీపీని గర్భంలో ప్రజలు కలుపుతారు. ఎస్సీ బీసీలను గోరంగా దెబ్బతీసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దొరుకుతుంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి కూటమికి మద్దతు పలుకుతున్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యంగా జూన్ 4వ తేదీన ఎన్నికల పలితల్లో 140 సీట్లను పైబడి కూటమి విజయం సాధిస్తుంది. గతంలో జగన్మోహన్ రెడ్డి కోడి కత్తి డ్రామా ఆడారు ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడుతున్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైసిపి నాయకులు రేవు శీను బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రచారంలో నందమూరి రామకృష్ణ

పామర్రు నిమ్మకూరు లో నందమూరి బసవతారకం విగ్రహానికి పూలమాలలు వేసి తనయుడు నందమూరి రామకృష్ణ నివాళులర్పించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం ప్రారంభిస్తున్నాను. తొలుత నిమ్మకూరులో తల్లిదండ్రుల విగ్రహానికి నివాళులర్పించి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నాను. రాష్ట్రంలో టిడిపి వస్తేనే అభివృద్ధి సాధ్యం. జగన్ మేనిఫెస్టోలో ఏమీ లేదు. చంద్రబాబు పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారు. చంద్రబాబును గెలిపించి పూర్వ వైభవం చూడాలని పిలుపునిచ్చారు

## ఐదుగురు గంజాయి విక్రేతల అరెస్టు

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు లో గతరాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 1.9 కిలోల ఎండు గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయిస్తున్న ఐదు మంది నిందితులను అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నారు.పటాన్ చేరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పద్మశాలీల ఆత్మీయ సమావేశంలో ఈటల

సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఇక్కడ అధికారంలో లేదు. కేంద్రంలోకి వెళ్లి కొట్లాడితే రూపాయి వచ్చే పరిస్థితి లేదని మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. బోయిన్ పల్లిలో పద్మశాలీల ఆత్మీయ సమావేశంలో ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓటేయలేదు, కెసిఆర్ అహంకారం ఏంది, ఈ కుటుంబ పాలన ఏంది, చెప్పే మాటకు చేసే పనికి పొంతన లేదు అని ఆగ్రహించి కేసీఆర్ ను ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని తెలిపారు. కేసీఆర్ లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తా అని నాలుగున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ చేయలేకపోయారు. గ్రామాల్లోకి వెళ్తే రానివ్వరన్న భయంతోనే ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న భూములమ్మి ఆ డబ్బులు తీసుకొని వచ్చి కడితే వడ్డీకి సరిపోయింది తప్ప అసలు ఇంతవరకు బ్యాంకులకు చేరలేదని వెల్లడించారు.. లక్ష రూపాయలు కేసీఆర్ రుణమాఫీ చేయలేనప్పుడు, రేవంత్ రెడ్డి రెండు లక్షలు ఎలా మాఫీ చేస్తారని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఐదు వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చుపెట్టగలగే శక్తి ఈ రాష్ట్ర ఖజానాలో లేదని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో తప్పకుండా రెండు ఓట్లు బిజెపికి వేసి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## నార్సింగీ లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్

రంగారెడ్డి రాజేంద్రనగర్, నార్సింగీ లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ పోలీసులు నిర్వహించారు. సన్ సిటీ, హైదర్ షాకోట్ ప్రాంతాలలో ఆపరేషన్ కొనసాగింది. నైజీరియన్స్ ఇండ్లలో సోదాలు జరిగాయి. ప్రతి ఒక్క ఇంట్లో ఉన్న నైజీరియన్ ను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. వారి పాస్ పోర్ట్, విసాను పరిశీలిస్తున్ఆరు. విసా గడువు ముగిసినా అక్రమంగా రాష్ట్రం లో ఉంటున్నట్లు గుర్తించారు. డ్రగ్స్ ఉన్నాయా అనే దాని పై పోలీసులు దృష్టి సారించారు. సన్ సిటీ అడ్డాగా చేసుకున్న నైజీరియన్స్. ఇక్కడి నుండే డ్రగ్స్ సరఫరా అవుతున్న విషయం తెలిసిందే. నైజీరియన్స్. చాలా సార్లు డ్రగ్స్ తో పట్టుబడ్డారు. ఉదయం 5 గంటల నుండి సర్చ్ ఆపరేషన్ కొనసాగింది.

## చెర్లోపల్లిలో మోహిత్ రెడ్డి ప్రచారం

చంద్రగిరి గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. చంద్రగిరి నియోజకవర్గం చెర్లోపల్లి ,పుదీపట్ల పంచాయతీ లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మోహిత్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు,ఈ ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ చేసిన అభివృద్ధి వివరిస్తూ, తను ఎమ్మెల్యేగా గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తానంటున్నారు మోహిత్ రెడ్డి. ఎన్నికల బ్యాలెట్ లో ఒకటో నెంబర్ వైసిపి ఫ్యాన్ గుర్తుకు వచ్చిందని చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు.జగన్ పాలనలో నిర్వీర్యమైపోయిన వర్గాలన్నింటికీ జీవం పోసేలా తమ మేనిఫెస్టో ఉందన్నారు.

# సినిమా





## నాకు ఇండస్ట్రీలో సరైన గుర్తింపు రాలేదు..




టాలీవుడ్ సినీ ప్రేక్షకులకు ఇలియానా గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. దేవదాస్ అనే సినిమాతో హీరోయిన్గా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. అతి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. సన్నజాజిలాంటి తన నడుముంపు అందాలతో తెలుగు ప్రేక్షకులందరికీ కూడా ఫిదా చేసేసింది. తన కొంటె చూపులతో ఎంతోమంది మనసులను కొల్లగొట్టింది ఈ ముద్దుగుమ్మ . తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్సులు దక్కించుకొని ఎన్నో సూపర్ హిట్లను ఖాతాలో వేసుకుంది. ఇండస్ట్రీలో దాదాపు దశాబ్ద కాలం పాటు స్టార్ హీరోయిన్గా హవా నడిపించింది. కానీ ఆ తర్వాత కాలంలో మాత్రం ఈ అమ్మడికి ఒక్కసారిగా అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో బాలీవుడ్ లో పాగా వేయాలని అనుకుంది. అక్కడ అవకాశాలు తలుపు తట్టాయి. కానీ ఎందుకో అక్కడ అదృష్టం కలిసి రాలేదు. దీంతో అమర్ అక్బర్ ఆంటోనీ సినిమాతో తెలుగులోకి మళ్ళీ రీఎంట్రీ ఇచ్చిన ప్రేక్షకుల నుంచి మాత్రం ఆదరణ కరువైంది. ఎందుకంటే సన్నజాజిలా ఉన్న ఈ ముద్దుగుమ్మ.. బొండు మల్లెల మారింది. దీంతో బొద్దుగా మారిన ఇలియానాను ఆదరించలేకపోయారు తెలుగు ప్రేక్షకులు. ఇక తర్వాత లవ్ బ్రేకప్ తో డిప్రెషన్ లోకి వెళ్లిపోవడం.. పెళ్లి కాకుండానే బిడ్డకు జన్మనివ్వడం ఇలా తరచూ వార్తల్లోనే నిలుస్తూ వస్తుంది వచ్చింది ఇలియానా. ఇటీవలే తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇండస్ట్రీలో తనకు రావలసిన గుర్తింపు రాలేదని.. అందుకు కారణం కూడా తెలియదు అంటూ హీరోయిన్ ఇలియానా అన్నారు.

## నా ఇష్టం అంటున్న మలయాళ బ్యూటీ...!



ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు. మోహనన్ కుమార్తె మాళవికమోహనన్.మలయాళ చిత్రం 'పట్టం పోలే' (2013)తో తెరంగేట్రం చేశారు. విక్రమ్‌తో కలిసి నటించిన పాన్ ఇండియా చిత్రమే 'తంగలాన్. 'పేట', 'మాస్టర్', 'మారన్' వంటి డబ్బింగ్ చిత్రాలతో టాలీవుడ్ ఆడియన్స్‌ను పలకరించిన ఆమె నేరుగా తెలుగులో నటిస్తున్న చిత్రం 'రాజాసాబ్'.ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్నారు.నటనకు కాస్త బ్రేక్ ఇచ్చి, సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించాలని ప్లాన్ చేసుకుంటున్న నటి మాళవిక మోహనన్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం తంగలాన్ లో నటిస్తుంది.ఎప్పటికప్పుడు హాట్ హాట్ లుక్స్‌తో నెటిజన్లను కట్టిపడేస్తుంటుంది.మాళవిక మోహనన్ ప్రస్తుతం తెలుగులో ప్రభాస్-మారుతి కాంబోలో వస్తున్న హార్రర్ కామెడీ ప్రాజెక్ట్ రాజాసాబ్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.సోషల్ మీడియా వేదికగా నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు తనదైన స్టైల్లో ఆన్సర్ ఇచ్చింది. తాజాగా ఈ భామ అస్క్ మాళవిక సెషన్‌లో పాల్గొంది. ఈ సందర్భంగా ఫాలోవర్లు, అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చింది. మీకు ఎలాంటి డ్రీమ్ రోల్‌లో నటించాలని ఉందని ఓ నెటిజన్ అడిగాడు. దీనికి మాళవిక స్పందిస్తూ.. నేను గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటించాలనుకుంటున్నా. ఓ యువతిని కూల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. నిజమేనా..? ఇప్పుడు నేను యాక్షన్ సీక్వెన్లలో ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నా.

## ఫ్యాన్స్‌ని ఊరిస్తున్న మరో అప్‌డేట్!



హరిహర వీరమల్లు సినిమాకు మొదట్లో ఎంత హైప్ వచ్చిందో అంతే వేగంగా అంచనాలను ఈ సినిమా తగ్గించేసుకుంది. సినిమా దర్శకుడు క్రిష్ ఎలాగైనా ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో క్లిక్కయ్యేలా చేయాలని చాలా గట్టిగానే ప్రయత్నాలు చేశాడు. కానీ షూటింగ్ మాత్రం చాలాసార్లు వాయిదా పడుతూ వస్తోంది.ఒకవైపు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బాగా బిజీగా ఉండడం అలాగే స్క్రిప్ట్ విషయంలో కూడా హఠాత్తుగా మార్పులు చేయడం వలన ఈ సినిమాకు చాలా సార్లు బ్రేకులు పడ్డాయి. ఒకానొక టైంలో మూవీ ఆగిపోయిందని డైరెక్టర్ క్రిష్ చేతులెత్తేశాడని వార్తలు వచ్చాయి. కానీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా నిర్మాత రత్నం మాత్రం అసలు ఈ మూవీని వదలడం లేదు. కచ్చితంగా సినిమాను గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అని ఇప్పటికీ ప్రయత్నం చేస్తూ ఉన్నాడు.ఇక పవన్ కళ్యాణ్కళ్యాణ్ ఎన్నికల తరువాత ఈ సినిమాపై ఫుల్ ఫోకస్ పెట్టే అవకాశం ఉంది.అసలు ఎవరు ఈ సినిమా గురించి మర్చిపోకుండా చేయాలి అని నిర్మాత సోషల్ మీడియాలో ఏదో ఒక విధంగా ఈ మూవీ గురించి హడావుడి చేస్తూనే ఉన్నారు. ఇక డైరెక్టర్ ఈ సినిమా నుంచి తప్పుకున్నారా అనే సందేహాలు అయితే చాలాసార్లు వినిపించాయి. ఎందుకంటే అతను హఠాత్తుగా హీరోయిన్ అనుష్కతో కొత్త సినిమా స్టార్ట్ చేయడంతో హరిహర వీరమల్లు సినిమా మరో డైరెక్టర్ చేతిలోకి వెళ్లిపోతుందేమో అనే విధంగా గాసిప్స్ వినిపంచాయి.అయితే ఇందులో ఏమాత్రం నిజం లేదని నిర్మాత రత్నం అప్పట్లోనే ఒక క్లారిటీ ఇచ్చాడు.

## మెప్పించే యాక్షన్ ఎంటర్‌టైనర్



మెప్పించే యాక్షన్ ఎంటర్‌టైనర్"బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదరు శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్‌లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈనెల 31న సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. సరికొత్త కంటెంట్‌తో ఈ సమ్మర్‌లో అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఈ సినిమా ఎంటర్‌టైన్ చేయనుందని, ఈ సమ్మర్‌లో మరో బ్లాక్‌బస్టర్ మూవీ అవుతుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేశారు. ఆనంద్ దేవరకొండ, ప్రగతి శ్రీవాస్తవ, కరిష్మా, వెన్నెల కిషోర్, జబర్దస్త్ ఇమాన్యుయల్ తదితరులు నటిస్తున్నారు.

## అక్కడ కూడా సూపర్ బిజినెస్?



స్టార్ డైరెక్టర్ సుకుమార్ అల్లు అర్జున్ తో చేస్తున్న పుష్ప 2 సినిమాకు సంబంధించిన బిజినెస్ డీల్స్ చాలా వరకు క్లోజ్ అయ్యాయి.ఇక ఓవర్సీస్ లో కూడా పుష్ప 2 సినిమాకు ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పుష్ప పార్ట్ 1 నష్టాల పాలు చేసినా కూడా పుష్ప 2 సినిమాకు నార్త్ అమెరికాలో కూడా మంచి డీల్ సెట్ అయినట్లుగా తెలుస్తోంది. బన్నీ కెరీర్ లోనే అత్యధిక స్థాయిలో బిజినెస్ చేస్తున్న సినిమాగా పుష్ప సెకండ్ పార్ట్ రికార్డులు క్రియేట్ చేస్తోంది.ఇక నార్త్ అమెరికాలో కూడా ఊహించని స్థాయిలో ఈ సినిమాకు మంచి డీల్ సెట్ అయినట్లు సమాచారం తెలుస్తుంది. ప్రత్యాంగిరా సినిమాస్ అనే డిస్ట్రిబ్యూషన్ సంస్థ పుష్ప 2 సినిమా నార్త్ అమెరికా రైట్స్ సొంతం చేసుకుంది. రీసెంట్ గా ఈ సంస్థ టిల్లు స్క్వేర్ సినిమా నార్త్ అమెరికా హక్కులను సొంతం చేసుకుని భారీ లాభాలు పొందింది. ఇక ఇప్పుడు అల్లు అర్జున్ బిగ్ బడ్జెట్ సినిమాను కూడా సొంతం చేసుకోవడంతో ఆ సంస్థ పేరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిపోయింది. నార్త్ అమెరికాలో పుష్ప ది రూల్ సినిమాను చాలా గ్రాండ్ గా విడుదల చేయాలని ఆ సంస్థ ప్రయత్నాలు చేయనున్నట్లు సమాచారం తెలుస్తుంది. ఇక పుష్ప సెకండ్ పార్ట్ కు సంబంధించిన మొదటి సాంగ్ కూడా అతి త్వరలోనే విడుదల కాబోతోంది. రీసెంట్ గా ఒక ప్రోమోని కూడా విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రోమోకి నెగటివ్ టాక్ వచ్చింది. కానీ పూర్తి పాట విడుదల అయితే గాని ఎలా ఉంటుందో చెప్పలేం. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇక సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుండగా ఫాహద్ ఫాసిల్ పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నాడు.

## బ్రహ్మాచారి రిలీజ్‌కి రెడీ



బ్రహ్మాచారి రిలీజ్‌కి రెడీఅద్వితీయ ఎంటర్‌టైనర్స్ బ్యానర్‌పై రాంభూపాల్ రెడ్డి నిర్మాతగా నర్సింగ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'బ్రహ్మాచారి'. ఏఎన్నార్, కమల్ హాసన్ లాంటి మహామహులు నటించిన 'బ్రహ్మాచారి' టైటిల్‌తో వచ్చిన సినిమాలు బాగా సక్సెస్ అయినట్లే తెలంగాణ యాసలో వస్తున్న పర్‌ఫెక్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందింది. యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే మల్లేశం హీరోగా నటించిన ఈ చిత్రం ఈనెల 10న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర్‌శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని చిత్ర యూనిట్‌కు విషెస్ తెలియజేశారు. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, సీనియర్ డైరెక్టర్ చంద్ర మహేశ్ తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. హీరో గుంట మల్లేశం మాట్లాడుతూ, 'నేను ఒగ్గుకథ కళాకారుణ్ణి. అలాంటి నన్ను నర్సింగ్ ఆర్టిస్ట్ చేశాడు. ఇలాంటి మంచి కామెడీ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు. ఈనెల 10న విడుదలయ్యే ఈ సినిమా ఎలా ఉంటుందో చెప్పేందుకు ఇదొక శాంపిల్ మాత్రమే. మా సినిమా టీమ్‌ను ఆశీర్వదించాల్సిందిగా ప్రేక్షకులందరినీ కోరుతున్నా' అని అన్నారు. 'ఈ సినిమా తీయడానికి కథ చెప్పేటప్పుడు చాలా నేచురల్‌గా అనిపించింది. ఊళ్లో రచ్చబండ వద్ద మాట్లాడుకునేలా ఉంది. సినిమా తీశాక చాలా అద్భుతంగా వచ్చింది. ఈ చిత్రాన్ని నాలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నాం. ఈ సినిమా మంచి హిట్ అయితే మరిన్ని సినిమాలు తీసే ప్రోత్సాహం లభిస్తుంది. ప్రేక్షకులంతా ఈ సినిమాను హిట్ చేయాలని కోరుతున్నా' అని నిర్మాత రాంభూపాల్ రెడ్డి చెప్పారు.



# క్రీడలు



## ఢిల్లీని కట్టడి చేసిన 'వరుణ్'



వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచి జోరుమీదున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు కోల్‌కతా నైట్‌రైడర్స్ కళ్లెం వేసింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీని కేవలం 153పరుగులకే పరిమితం చేసిన కోల్‌కతా.. ఆ లక్ష్యాన్ని 16.3ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఢిల్లీని కట్టడి చేయడంలో వరుణ్ చక్రవర్తి(3/16) కీలకపాత్ర పోషించగా.. వైభవ్ అరోరా(2/29), హర్షిత్ రాణా(2/28) తమవంతు సహకారం అందించారు. ఇక ఛేదనలో కోల్‌కతా ఓపెనర్ సాల్ట్(68బీ 33బంతుల్లో 7ఫోర్లు, 5సిక్సర్లు) అర్ధసెంచరీతో మెరిసాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వరుణ్ చక్రవర్తికి లభించింది. అంతకుముందు సొంత వేదికపై భారీస్కోర్ చేయడంలో ఢిల్లీ విఫలమైంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ జట్టు కోల్‌కతా బౌలర్ల ధాటికి 20 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 153పరుగులు చేసింది. తొలుత పేసర్లు టాపార్డర్‌ను కూల్చగా.. మిస్టరీ వరుణ్ చక్రవర్తి(3/16) ఇక తన వంతు అన్నట్టు మిడిలార్డర్ పని పట్టాడు. అయితే.. చివర్లో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (35నాటౌట్) బ్యాట్ ఝుళిపించడంతో ఢిల్లీ పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. ఢిల్లీకి తొలినుంచే కష్టాలు మొదలయ్యాయి. వైభవ్ అరోరా, స్టార్క్ నిప్పులు చెరగడంతో ఓపెనర్ పృథ్వీ షా(13), చిచ్చరపిడుగు జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(12), షారు హోప్(7), యువకెరటం అభిషేక్ పొరెల్(18)లు డగౌట్‌కే చేరారు. ఆ తర్వాత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తొలి బంతికే కెప్టెన్ రిషభ్ పంత్(27)ను బోల్తా కొట్టించాడు. వాళ్లంతా పెవిలియన్‌కు క్యూ కట్టారు. దాంతో, వంద లోపే సగం వికెట్లు కోల్పోయింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న ట్రిస్టన్ స్టబ్స్(4), అక్షర్ పటేల్(15)లు సైతం స్వల్ప స్కోర్‌కే పెవిలియన్ చేరారు. ఇంప్యాక్ట్ ప్లేయర్ కుమార్ కుశగ్ర(1)ను ఔట్ చేసిన చక్రవర్తి ఢిల్లీ భారీ స్కోర్ ఆశలకు గండి కొట్టాడు. అయితే.. రసిక్ దార్(8) అండగా కుల్దీప్(35) చివరి దాకా నిలబడి పంత్ సేనకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. కోల్‌కతా బౌలర్లు వరణ్ చక్రవర్తికి మూడు, అరోరా, హర్షిత్ రాణాకు రెండేసి వికెట్లు దక్కాయి.

## ఉబెర్ కప్ చివరి లీగ్‌లో భారత మహిళల ఓటమి



ఉబెర్ కప్ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఆతిథ్య చైనా చేతిలో ఓటమిపాలైంది. ఇప్పటికే రెండు వరుస విజయాలతో క్వార్టర్స్‌కు చేరిన మహిళల జట్టు మంగళవారం జరిగిన గ్రూప్-ఎ చివరి లీగ్ మ్యాచ్‌లో చైనా చేతిలో 5-0తో చిత్తుగా ఓడింది. తొలి సింగిల్స్‌లో ఈషారాణి 12-21, 10-21తో టాప్‌సీడ్ చెన్ యుఫీ చేతిలో కేవలం 33 నిమిషాల్లోనే పరాజయాన్ని చవిచూసింది. మహిళల డబుల్స్‌లో ప్రియా-స్మృతి 13-21, 12-21తో, మూడో సింగిల్స్‌లో అన్మోల్ 9-21, 1-4తో వెనుకబడి ఉన్న దశలో గాయంతో మ్యాచ్‌ను వైదొలిగింది. రెండో డబుల్స్‌లో మ్యాచ్‌లో సిమ్రన్-రితిక 9-21, 10-21తో లీ-షెంగ్-టాన్ నింగ్ చేతిలో ఓటమిపాలవ్వగా.. చివరి సింగిల్స్ మ్యాచ్‌లో తాన్వీ శర్మ 7-21, 16-21తో వాంగ్ ఝి చేతిలో ఓడింది. దీంతో భారత్ గ్రూప్-ఎ నుంచి 2వ స్థానంలో నిలిచి క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. ఇక థామస్‌కప్‌లో పురుషుల జట్టు గ్రూప్-సిలో మూడో, చివరి లీగ్‌లో పటిష్ట ఇండోనేషియాతో బుధవారం(మే 1న) తలపడనుంది.

## నీలో ఈ టాలెంట్ కూడా ఉందా..
## కుల్దీప్ ఫ్యాన్స్ ఫిదా?




ఇండియన్ ప్రీమియర్ లీగ్ అనేది ప్రతి ఒక ఆటగాడికి తమ టాలెంట్ ఏంటో నిరూపించుకునేందుకు ఒక మంచి వేదికగా కొనసాగుతూ ఉంటుంది. ఐపీఎల్ లో రాణించిన ఆటగాళ్లకు ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్లో కూడా మంచి అవకాశాలు లభిస్తూ ఉంటాయి అన్న విషయం తెలిసిందే.దీంతో యువ ఆటగాళ్ల దగ్గర నుంచి అటు స్టార్ ప్లేయర్ల వరకు అందరూ కూడా అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ సత్తా ఏంటో నిరూపించుకోవాలని అనుకుంటూ ఉంటారు ఇంకొంతమంది ఇక అందరికీ తెలిసిన టాలెంట్ కాకుండా తమలో దాగి ఉన్న కొత్త టాలెంట్ ని అందరికీ పరిచయం చేయాలని భావిస్తూ ఉంటారు అని చెప్పాలి. ఈ క్రమంలోనే జట్టులో స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా కొనసాగుతున్న వారు ఒక్కోసారి ఏకంగా బౌలర్లుగా మారి రాణించడం చూస్తూ ఉంటాం. ఇంకొన్నిసార్లు ఏకంగా బౌలర్లుగా కొనసాగుతున్న వారు బ్యాటింగ్ చేసి మెరుపు ఇన్నింగ్స్ లతో అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తూ ఉంటారు. ఇక ఇలాంటిది ఏదైనా జరిగింది అంటే చాలు వరల్డ్ క్రికెట్లో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఐపీఎల్ లో కోల్కతాతో జరిగిన మ్యాచ్లో కూడా ఇలాంటిదే ఒకటి రిపీట్ అయింది ఢిల్లీ జటులో ఉన్న బీకర బ్యాట్స్మెన్లు అందరూ విఫలమైన వేల ఒక బౌలర్ ఆ జట్టును ఆదుకున్నాడు. సాధారణంగా అయితే అతను స్పిన్ బౌలింగ్ తో వరుసగా వికెట్లు పడగొడుతూ జట్టు విజయాలలో కీలకపాత్ర వహిస్తూ ఉంటాడు. కానీ ఇప్పుడు బౌలర్ గా కాదు ఏకంగా స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా అవతారమెత్తాడు. అతను ఎవరో కాదు కుల్దీప్ యాదవ్. కేకేఆర్ తో మ్యాచ్లో బౌలర్ కుల్దీప్ అద్భుత ఇన్నింగ్స్ ఆడిన తీరుపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. 111 పరుగులకు ఎనిమిది వికెట్లు కోల్పోయినప్పుడు బ్యాటింగ్ కి వచ్చిన కుల్దీప్ యాదవ్ 26 బంతుల్లో ఐదు ఫోర్లు ఒక సిక్సర్ సహాయంతో 35 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు ఇక అత్యధిక ఫోర్లు ఇతనివే కావడం గమనార్హం. దీంతో అందరూ అతనిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. నీలో ఈ యాంగిల్ ఉందని అసలు ఊహించలేదు అంటూ అభిమానులు సైతం కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం.

## కెప్టెన్‌గా రోహిత్ శర్మ
## టి20 ప్రపంచకప్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ



వెస్టిండీస్-అమెరికా వేదికగా జూన్‌లో జరగనున్న ఐసిసి టి20 ప్రపంచ కప్‌కు భారత జట్టు సిద్ధమైంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) 15మంది ఆటగాళ్లతో కూడిన జట్టుతోపాటు మరో ముగ్గురిని రిజర్వ్‌గా ఎంపిక చేసింది. బిసిసిఐ మంగళవారం ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జాబితాలో యజ్వేంద్ర చాహల్, సంజు శాంసన్, రిషబ్ పంత్ చోటు దక్కించుకోగా.. మ్యాచ్ ఫినిషర్ రింకు సింగ్ రిజర్వ్ ఆటగాడిగా ఎంపికయ్యాడు. శివమ్ దూబే అనూహ్యంగా తుది 15మంది ఆటగాళ్ల జాబితాలో చోటు దక్కించుకోగా.. శుభ్‌మన్ గిల్ రిజర్వ్‌లోకి వెళ్లిపోయాడు. ఇక కారు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి దాదాపు రెండేళ్ల తర్వాత బ్యాట్ పటిన వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు తుది 15మంది ఆటగాళ్లలో చోటు దక్కింది. ఈ సీజన్ ఐపిఎల్‌లో ఢిల్లీ తరఫున పంత్ 8మ్యాచుల్లో 158.51 స్ట్రయిక్‌రేట్‌తో 251 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. ఇక స్పిన్నర్ల కోటాలో కుల్దీప్, చాహల్‌తోపాటు పేసర్ల విభాగంలో బుమ్రా, సిరాజ్‌తోపాటు అర్ష్‌దీప్‌కు చోటు దక్కింది. రాజస్తాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంజు శాంసన్ దుర్భేధ్యఫామ్‌లో ఉండడంతో అతడు మరోసారి జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. హార్దిక్, జడేజా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్ కోటాలో ఎంపికయ్యారు.

## నరైన్ టీమ్ మీటింగ్స్ కి రాడు..
## శ్రేయస్ అయ్యర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్?



ప్రస్తుతం ఇండియాలో ఎక్కడ చూసినా ఇండియన్ ప్రీమియర్ లీగ్ హడావిడి కనిపిస్తుంది. ప్రేక్షకులందరూ అదిరిపోయే ఎంటర్టైన్మెంట్స్ పొందుతున్నారు. అయితే ఈ ఐపీఎల్ సీజన్లో కొన్ని టీమ్స్ అంచనాలకు మించి రాణిస్తూ ఉన్నాయి అని చెప్పాలి.అలాంటి టీమ్స్ లో అటు కోల్కతా నైట్ రైడర్స్ జట్టు కూడా ఒకటి. గత కొన్ని సీజన్స్ నుంచి కూడా కోల్కతా నైట్ రైడర్స్ జట్టుకు ఐపీఎల్ లో టైటిల్ గెలవడం అందరని ద్రాక్ష లాగే మారిపోయింది. అయితే జట్టులో ఆటగాళ్లను మార్చిన జట్టు కెప్టెన్ ని మార్చిన అదృష్టం కలిసి రావడం లేదు. కానీ ఈసారి మాత్రం ఎంతో పటిష్టంగా కనిపిస్తుంది కోల్కతా జట్టు. ఒకప్పుడు కెప్టెన్ గా కోల్కతా జట్టుకి టైటిల్ అందించిన గౌతమ్ గంభీర్ ఇక ఇప్పుడు ఆ జట్టుకు మెంటర్గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలోనే గౌతమ్ గంభీర్ రాకతో ఇక కోల్కతా జట్టులో ఎంతగానో దూకుడు పెరిగిపోయింది అని చెప్పాలి. ఇక ప్రతి మ్యాచ్ లో కూడా అద్భుతమైన ప్రదర్శన చేస్తూ ఆకట్టుకుంటుంది కోల్కతా జట్టు. మరి ముఖ్యంగా అటు బౌలర్ సునీల్నరైన్ ను ఓపెనర్ గా పంపించి సాహసం చేశాడు గౌతమ్ గంభీర్. చివరికి ఈ ప్లాన్ తో సక్సెస్ అయ్యాడు. ఓపెనర్ గా బరిలోకి దిగుతున్న సునీల్నరైన్ బ్యాటింగ్ లో సృష్టిస్తున్న విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటివరకు 9 మ్యాచులు ఆడిన కోల్కతా జట్టు ఆరు విజయాలతో పాయింట్స్ పట్టికలో రెండవ స్థానంలో కొనసాగుతుంది ఒకరకంగా కోల్కతా జట్టు విజయాలలో అటు ఓపెనర్లు కీలకపాత్ర వహిస్తున్నారు అని చెప్పాలి. కాక ఇలా ఈ ఐపీఎల్లో తమ జట్టు ఓపెనర్ల ప్రదర్శన పై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

## వైస్ కెప్టెన్ గా పాండ్యా కాదు ఎవరంటే?



జూన్ నెలలో ప్రారంభం కాబోయే టి20 వరల్డ్ కప్ నేపథ్యంలో భారత జట్టులోకి ఎవరు సెలెక్ట్ కాబోతున్నారు అనే విషయంపై ఉత్కంఠ నెలకొంది అన్న విషయం తెలిసిందే.అయితే తమ అభిమాన క్రికెటర్లు సెలెక్ట్ కావాలని ఏకంగా ఫ్యాన్స్ అందరూ కూడా పూజలు చేస్తూ ఉండడం కూడా చూస్తూ ఉన్నాం. అయితే ఐపీఎల్లో బాగా రాణించిన ఆటగాళ్లకి వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది అన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇక ఈసారి ఐపీఎల్ సీజన్లో ఎంతో మంది ఆటగాళ్ళు అదరగొడుతున్నారు. ఇప్పటికే భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్లు మాత్రమే కాదు కొత్తగా ఐపీఎల్లోకి ఎంటర్ ఇచ్చిన ప్లేయర్లు సైతం తమ ప్రతిభతో ఆకట్టుకుంటున్నారు. దీంతో ఎవరికి టి20 వరల్డ్ కప్ లో ఎవరికి చోటు దక్కుతుంది అన్నది మాత్రం హాట్ టాపిక్ గా మారిపోయింది అని చెప్పాలి. అయితే ఇదే విషయం గురించి ఎంతోమంది మాజీ ప్లేయర్లు కూడా స్పందిస్తూ.. ఇక తమ అభిప్రాయం ప్రకారం వరల్డ్ కప్ టీంలో ఎవరు ఉంటారు అనే విషయంపై రివ్యూలు ఇవ్వడం కూడా చేశారు. అయితే కెప్టెన్గా రోహిత్ శర్మ ఉండగా ఇక వైస్ కెప్టెన్ గా ఎవరిని ఎంపిక చేస్తారో అన్నది హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే గతంలో వైస్ కెప్టెన్ గా వ్యవహరించిన హార్దిక్ పాండ్యా ఇక ఇప్పుడు ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్నాడు. దీంతో అతని స్థానంలో ఎవరిని జట్టులోకి తీసుకొని వైస్ కెప్టెన్సీ ఇస్తారు అన్నది హాట్ టాపిక్ గా మారింది . అయితే %%20వరల్డ్ కప్ జట్టులో అసలు చోటు దక్కుతుందా లేదా అని ఆలోచిస్తున్న ప్లేయర్ కూ ఏకంగా వైస్ కెప్టెన్సీ కూడా దక్కబోతుందట. అతను ఎవరో కాదు.. దాదాపు రెండేళ్ల గ్యాప్ తర్వాత.. ఇటీవల అజూశ్రీలోకి వచ్చి అదరగొడుతున్న రిషబ్ పంత్ కి వైస్ కెప్టెన్సీ వచ్చే అవకాశాలు ఉన్నాయని క్రిక్ బజ్ తెలిపింది ఈ లీడర్షిప్ రోల్ కోసం అతను పాండ్యతో పోటీ పడుతున్నాడని తెలిపింది. అయితే ప్రస్తుతం ఐపిఎల్ లో బ్యాటింగ్, కీపింగ్ లో కూడా రిషబ్ పంత్ రానిస్తున్నాడు.

# నేడు జమ్మికుంటలో...

# గులాబీ దళపతి కెసిఆర్ రోడ్ షో

## రోడ్ షో కి సర్వం సన్నద్ధం

## గులాబీ మయమైన జమ్మికుంట

## క్యాడర్లో జోష్ నింపుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.




జమ్మికుంటప్రజాబలం ప్రతినిధి మే 01గులాబీ దళపతి కేసీఆర్ గురువారం జమ్మికుంటకు రానున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన విషయం తెలిసిందే. కెసిఆర్ రోడ్ షో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జరగనుంది. సాయంత్రం 6 గంటలకు బస్సు యాత్ర జమ్మికుంటకు చేరుకుంటుంది. రోడ్ షో అనంతరం కెసిఆర్ వీణవంకలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంట్లో బస చేస్తారు. కెసిఆర్ రోడ్ షో ను పురస్కరించుకొని జమ్మికుంటలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. జమ్మికుంట గులాబీ మయమైంది. విద్యుత్ దీపాలు, ఫ్లెక్సీలు, తోరణాలతో జమ్మికుంటను నింపేశారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చే వాహనాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ గ్రామం నుండి డప్పు చప్పులతో నృత్యాలతో ఉత్సాహంగా తరలివచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ అన్ని తానై.. ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# తెలంగాణ పదోతరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు మొదటి స్థానంలో నిలువగా శుభా కాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క



ములుగు ప్రజాబలం ప్రతినిధి 01 మే 2024 తెలంగాణ పదోతరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు మొదటి స్థానంలో నిలువగా శుభా కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ గారు: -దచీశీఅవగ తెలంగాణ పదోతరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు మొదటి స్థానంలో నిలువగా శుభా కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు

నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత నిర్మల్ జిల్లా విద్యార్థులు రాష్ట్రములో మొదటి స్థానం లో నిలువగా శుభా కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్న వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో నిర్మల్ జిల్లా ప్రథమ స్థానం లో నిలువడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ గారికి జిల్లా

విద్యాశాఖ అధికారికి జిల్లా లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురికాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి అని మీరు చదువే చదువు సమాజానికి సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా చదవాలని మంత్రి గారు సూచించారు ఉన్నతమైన చదువులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని దేశ భవిష్యత్ ఈనాటి విద్యార్థిని విద్యార్థులపై ఆధారపడి ఉందని మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి వర్యులు సీతక్క గారు సూచించారు.

# పెద్దంపల్లెలో మే డే వేడుకలు.



జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి మే 01 జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామంలో మే డే వేడుకలు అట్టహాసంగా జరుపుకోవడం జరిగింది. 2024 మే ఒకటో తారీకు కార్మికుల దినోత్సవం సందర్భంగా పెద్దంపల్లి హమాలి కార్మికులు అందరూ ఐకమత్యంగా ఒక కొత్త యూనియన్ను ఏర్పరచుకోవడం జరిగింది. హమాలీ కార్మికులు యూనియన్ గా ఏర్పడ్డాక మొదటిసారి పెద్దంపల్లి గ్రామంలో సిఐటియు జెండా ఎగురవేసి మేడే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్త యూనియన్ ప్రెసిడెంట్ గా కాశిరెడ్డి స్వామి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా తిప్పారపు సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డె మమత ప్రసాద్, ఇల్లందుల రామరాజు ,మామిడి తిరుపతిరెడ్డి ,హమాలీ కార్మికులు రాజు, యుగేందర్, కిషోర్, శ్రీను, మొగిలి ,రాములు సుధాకర్, గోపాల్ ,మధు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్పై బిజెపి గోబెల్స్ ప్రచారం చేస్తోంది

# మండిపడ్డ బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు



సిద్దిపేట మే 1 బిఆర్ఎస్పై బిజెపి గోబెల్స్ ప్రచారం చేస్తోందని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు మండిపడ్డారు. గతంలోనూ దుబ్బాక నుంచి నకిలీ వీడియోలు చేసి వదిలారని, బిజెపి అబద్ధాలు విని, వీడియోలు చూసి ప్రజలు మోసపోవద్దని సూచించారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికలప్పుడు రఘునందన్ రావు అబద్దాలు చెప్పి గెలిచారని దుయ్యబట్టారు. రఘునందన్ రావు తప్పుడు మాటలు మానుకోవాలని చురకలంటించారు. మెదక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి హరీష్ రావు ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటలోని కోమటి చెరువు సమీపంలో ఉన్న పార్క్ వాకింగ్ వచ్చిన వారితో హరీష్ ముచ్చటించారు. వాకింగ్ అనేది ఆరోగ్యకరమైన అలవాటు అని, వాకింగ్ తో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఆయన వివరించారు. ప్రజలకు సేవ చేసేందుకు వెంకట్రామిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు.

# నాటి బిఆర్ఎస్ కెసిఆర్ కి నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డికి తేడా ఏమీ లేదు.

## జమ్మికుంట సభలో సీఎం రేవంత్ రెడ్డి ది రాజకీయ ఉపన్యాసం .

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....




జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి మే 01 జమ్మికుంట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనికిమాలిన రాజకీయ ఉపన్యాసం చేశారనీ, రిజర్వేషన్ల అంశంపై అవాస్తవాలను ప్రచారం చేయడానికి సీఎం బ్రాండ్ అంబాసిడర్ గా మారారని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. జమ్మికుంటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులాలను రెచ్చగొడుతున్నాడనీ, రిజర్వేషన్ల అంశంపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఏం మాట్లాడారు, వాస్తవమేందో

ఆవాస్తవమైందో తెలుసుకోలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉండడం దురదృష్టకరమన్నారు.

సోషల్ మీడియాలో వచ్చిన మార్ఫింగ్ ఆడియో వీడియో ను పట్టుకొని సీఎం వేలాడుతున్నారన్నారనీ, ఈ తప్పుడు ప్రచారంలో ఆయన భాగస్వామ్యం అయినందుకే. ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారనీ తెలిపారు.

ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి స్వార్థ రాజకీయాల కోసం బిజెపి పై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలు అమలు చేయడం చేత కాక కాంగ్రెస్ ప్రభుత్వం పనికిమాలిన రాజకీయాలను చేస్తుందనీ, ముఖ్యంగా జరగబోయే ఎన్నికల కోసం ప్రజలను తప్పుదారి పట్టించడానికి మార్గాలను వెతుక్కుంటుందన్నారు. 60 ఏళ్ళు కాంగ్రెస్ చేసిన పనికిమాలిన రాజకీయాలతోనే దేశం సర్వనాశనమైందనీ, తన గోతి తానే తవ్వుకుందనీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరించే పరిస్థితి తెచ్చుకుందన్నారు. ప్రధానంగా ఇందిరాగాంధీ కాలంలో ఎమర్జెన్సీ ని విధించి రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ఉందని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఎన్నికల్లో పోటీ చేస్తే ఓ డగొట్టిన చరిత్ర కాంగ్రెస్కే ఉందన్నారు. మతపరమైన రిజర్వేషన్లపై బిజెపి మాట్లాడితే మాట్లాడితే దాన్ని తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని బిజెపి గౌరవిస్తుందని, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకొని బిజెపి మోదీ ప్రభుత్వం అనేకకార్యక్రమాలను చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను గుండు అర గుండు అని వ్యాఖ్యానించడం ఆయన సంస్కారానికినిదర్శనమన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని,

ఎన్నికల సందర్భంగా రైతుల రుణమాఫీ విషయంలో చెప్పిందొకటి నేడు జరుగుతుందో ఒకటన్నారు. వంద రోజుల్లో అమలు చేయని వాళ్ళు ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని రైతాంగాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారనీ, ఎన్నికల తర్వాత రైతు రుణమాఫీ ఎగనామం పెట్టే పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉందన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామంటే కాంగ్రెస్ పార్టీయే అడ్డుకుందన్నారు. ప్రస్తుతం తాలు,తరుగు, తేమ .పేరిట వడ్ల కొనుగోళ్లలో రైతాంగాన్ని కాంగ్రెస్ దోచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోరే రవీందర్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఠాగూర్ రాజేష్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, కొమ్ము అశోక్,కైలాసకోటి గణేష్, పరిపాటి కొండల్ రెడ్డి,తుర్పాటి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్జి రామకృష్ణ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి పోలీసులు మాత్రం యాక్షన్ తీసుకోవడం లేదని ఆయన ఆరోపణలు

అమరావతి మే 1: మాజీ జడ్జి రామకృష్ణ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లా బి కొత్తకోటలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వేడకోడవళ్లతో మాజీ జడ్జి రామకృష్ణ ఇంట్లోకి ప్రవేశించారు. కిటికీలు, కారు అద్దాలను ధ్వంసం చేసి బీభత్సం సృష్టించారు. గతంలో ఆయన ఇంటిపై దాడి చేశారు. దీంతో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తన ఇంటిపై దాడి చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన ఫిర్యాదు చేశారు. ఇప్పుడు కూడా వైసిపి కార్యకర్తులు చేసి ఉంటారని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. రామకృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మాత్రం యాక్షన్ తీసుకోవడం లేదని ఆయన ఆరోపణలు చేశారు.

# అస్సాంలో మాఫియా రాజ్యం నడుస్తోంది

# కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ

ధుబ్రి(అస్సాం) మే 1 అస్సాంలో మాఫియా రాజ్యం నడుస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ అనేక కుంభకోణాలలో కూరుకుపోయారని ఆమె ఆరోపించారు. లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ధుబ్రిలో ఒక సభలో ఆమె ప్రసంగిస్తూ తెలంగాణలో అసదుద్దీన్ ఒవైసీతో బిజెపికి సంబంధాలు ఉన్న తరహాలోనే ఐఎయుడిఎఫ్కు చెందిన బద్రుద్దీన్ అజ్మల్తో బిశ్వ శర్మకు రహస్య ఒప్పందం ఉందని ఆమె తెలిపారు.ఈ ఇద్దరు ముస్లిం నాయకుల లక్ష్యం కాంగ్రెస్ను ఓడించడమేనని ఆమె అన్నారు. జెడిఎస్కు చెందిన కర్నాటక ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించి తాజాగా వెలుగుచూసిన అశ్లీల వీడియోలను ప్రస్తావిస్తూ అలాంటి వ్యక్తి తరఫున బిజెపి ప్రచారం చేస్తోందని, అతను దేశం విడిచి పారిపోతుంటే బిజెపి ప్రభుత్వం అడ్డుకోలేదని ఆమె విమర్శించారు.ఎన్నికల బాండ్ల వివాదంపై బిజెపిని తీవ్ర స్థాయిలో ఆమె విమర్శించారు. కేవలం 10 ఏళ్లలో ప్రపంచంలోనే అతి సంపన్న పార్టీగా బిజెపి మారిందని కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లు పాలించినా అంత సంపాదించలేకపోయిందని ఆమె విమర్శించారు. సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధాని నరేంద్ర మోడీకి పట్టడం లేదని, ఆయన తన అహంకార వైఖరితో సామాన్యుల సమస్యలను అర్థం చేసుకోవడం లేదని ప్రియాంక ఆరోపించారు. అస్సాంలో నిరుద్యోగిత అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యమంత్రికి, మంత్రులకు సొంత ప్రయోజనాలు తప్ప ప్రజల బాధలు పట్టడం లేదని ఆమె విమర్శించారు.

# మణికొండ పంచవటి కాలనీలో

# అగ్ని ప్రమాదం


హైదరాబాద్ మే 1 మణికొండ మున్సిపాలిటీలో అగ్ని ప్రమాదం జరిగింది. పంచవటి కాలనీలో రోడ్డు పక్కనే ఉన్న గుడిసె, పాన్ షాప్ రోడ్ నెంబర్ 16లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఫిలింనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.అగ్ని ప్రమాదంలో గుడిసె, పాన్ షాపు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# చైనా గ్వాంగ్డాంగ్ ప్రాంతంలో జాతీయ

# రహదారిపై భూమి కుంగి 19 మంది మృతి

బీజింగ్ మే 1 చైనా దేశంలోని గ్వాంగ్డాంగ్ ప్రాంతంలో జాతీయ రహదారిపై ఒక్క సారిగా భూమి కుంగిపోవడంతో 19 మంది మృతి చెందారు. మీజౌ-డాబు కౌంటీ నగరాల మధ్య జాతీయ రహదారి మధ్యలో రోడ్డు కుంగిపోవడంతో 18 వాహనాలు పడిపోయాయి. వాహనాల పొగలు వెలువడడంతో 70 మంది తీవ్రంగా గాయపడ్డారు. రెస్క్యూ సిబ్బంది, పోలీసులు, ప్రభుత అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 19 మంది మృతి చెందగా మరో 49 మంది చికిత్స తీసుకుంటున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సిసి కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. గ్వాంగ్డాంగ్ ప్రాంతంలో వరదలు, సుడిగాలులు చోటుచేసుకోవడంతో వాతావరణ మార్పులు జరిగాయి. దీంతోనే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు

# తెలంగాణ భవన్ 'మే' డే వేడుకల్లో కేటీఆర్.






తెలంగాణ ఉద్యమంలో కార్మిక వర్గం పాత్ర మరవలేనిది.

సింగరేణి కార్మికులు కూడా తెలంగాణ ఉద్యమంలో తమ సత్తా చాటారు.

సింగరేణి, ఆర్టీసీ కార్మికులు తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అంటున్నాడు.

కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయటం రేవంత్ రెడ్డి జేజమ్మ తో కూడా కాదు.

కాళేశ్వరం ప్రాజెక్ట్, బీఆర్ అంబేద్కర్ సచివాలయం, యాదాద్రి ఆలయం నిర్మాణంలో కార్మికుల శ్రమ ఉంది.

కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలె.

ఉద్యమంలో కేసీఆర్ గారు బొంబాయి, దుబాయ్, బొగ్గు బాయి అని కార్మికులను ఉద్దేశించే అన్నారు.

కార్మికుల విషయంలో కేసీఆర్ గారి హృదయం చాలా గొప్పది.

కరోనా సమయంలో కార్మికులు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు ఎంతో ఇబ్బంది పడ్డారో మరిచిపోవద్దు.

ఇదే మోడీ కాదా? కార్మికులను చావ గొట్టింది? కార్మికుల కోసం రైళ్లు పెట్టమంటే మానవత్వం లేకుండా చేసింది ఈ మోడీ కాదా?

మళ్లీ సిగ్గు లేకుండా బీజేపోళ్లు అంటారు. మోడీ కారణంగానే మనం బతికి ఉన్నామంటా?

మోడీయే వ్యాక్సిన్ కనుగొన్నాడు అని కిషన్ రెడ్డి అంటాడు.

అసలు మనల్ని చావగొట్టనందుకే ఆయనకు ఓటు వేయాలంట.

మోడీ దేవుడని ఇంకొడు అంటాడు. దేనికి దేవుడు?

కార్మికులను, కర్షకులను చావ గొట్టిన్నందుకా? దేనికి మోడీ దేవుడు.

ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు తగ్గితే ఎందుకు పెట్రోల్, డిజీల్ ధరలు పెరిగినయ్.

రాష్ట్రాలకు వాటా ఇవ్వకుండా ఉండేందుకు ప్రత్యేక సెస్ లు వేసిండు.

సెస్ ల పేరు చెప్పి ప్రజల తోలు పిండి వసూలు చేసింది రూ. 30 లక్షల కోట్లు.

ఈ డబ్బులు ఏం చేసినవ్ అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేస్తున్నావ్ అంటే చెప్పడు.

ఈ 30 లక్షల కోట్ల రూపాయల నుంచి రూ. 14 లక్షల కోట్ల రూపాయలను అదానీ, అంబానీ లాంటి పెద్ద పారిశ్రామిక వేత్తలకు రుణ మాఫీ చేసిండు.

నేను చెప్పింది అబద్దమైతే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.

ఉచితాలు ఇస్తే అనుచితం అంటాడు మోడీ. కానీ బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రం రుణమాఫీ చేస్తాడు.

రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తా అంటే వద్దు అంటాడు. మొత్తం రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తే లక్షా 50 వేల కోట్లు అవుతది.

మోడీ కార్పొరేట్లకు చేసిన రుణమాఫీ డబ్బులతో పదేళ్లు దేశం మొత్తం రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొచ్చు.

కరోనా సమయంలో నాకు బాగా గుర్తు. కార్మికులను కేసీఆర్ గారు%ౌ%నా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు అని అన్నారు.

కరోనా కష్టకాలంలో ఒక్కో కార్మికునికి 5 వందలు ఇచ్చి, భోజనం పెట్టి%ౌ%ఉచిత రైళ్లు ఏర్పాటు చేసి మంచితనాన్ని చాటుకున్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏలు, పంచాయితీ సెక్రటరీలు, సెర్ఫ్ ఉద్యోగాలు, హోంగార్డులు, సింగరేణి కార్మికులు, చేనేత, గీతా కార్మికులకు ఎంతో మేలు చేసింది. భారీగా జీతాలు పెంచింది.

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం లో వీలినం చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా 73 శాతం జీతం పెంచారు.

దేశంలో 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రమే వారికి బీడీ ఫించన్ ఇవ్వటం జరిగింది.

కరెంట్ మంచిగ ఇవ్వటం కారణంగా కార్మికులకు మంచి ఉపాధి దొరికింది.

రైతుల ఆదాయం డబుల్ చేస్తా అన్నాడు మోడీ. కానీ కాలేదు.అదే ఆయన దోస్త్ అదానీ ప్రపంచ కుబేరుల్లో 609 వ స్థానం నుంచి రెండో స్థానానికి చేరిండు.

మహిళలకు, కార్మికులకు, రైతులకు ఒక్క పైసా పనిచేసినట్లు చెప్పే దమ్ము బీజేపోళ్లకు ఉందా?

ఏమైనా అంటే జై శ్రీరాం. మనం యాదగిరి గుట్ట కట్టలేదా? రాజకీయాలను మతాన్ని వాడుకున్నామా?

పదేళ్లు అధికారంలో ఉన్న చేసిన పని చెప్పుకోలేని దద్దమ్మలు బీజేపోళ్లు.

చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు జీఎస్టీ వేసిన మొదటి ప్రభుత్వం బీజేపీ.

రేవంత్ సర్కార్ కూడా వచ్చిన నాలుగు నెలల్లోనే చేనేత కార్మికులకు చీరల ఆర్డర్లు బంద్ పెట్టిన్రు.

వాళ్లకు గత ప్రభుత్వం చేసిన మేలు మొత్తం లేకుండా చేశారు.

మళ్లీ మా సిరిసిల్లలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునేలా చేసిండు.

ఫ్రీ బస్సు తప్పుకాదు. కానీ దాని ఆధారంగా ఉపాధి కోల్పోయే ఆటోడ్రైవర్లకు మేలు చేయాలి కదా?

ఈ ప్రభుత్వం వచ్చాక దాదాపు 50 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్లను రోడ్డున పడేశారు.

నేను ప్రాతినిధ్యం వహించే సిరిసిల్లనే కార్మికుల అడ్డా. కచ్చితంగా కార్మికులకు నేను అండగా ఉంటాను.

పార్టీ కార్మిక విభాగాన్ని నేనే చూసుకుంటా. భవిష్యత్ లో చాలా ఉద్యమాలు చేద్దాం.

పార్లమెంట్ ఎన్నికల్లో సామాజిక న్యాయాన్ని పాటించింది బీఆర్ఎస్ మాత్రమే.

మొత్తం 17 స్థానాల్లో ఐదు రిజర్వేషన్ స్థానాలు ఉన్నాయి. అందులో రెండు ఎస్టీలు, మూడు ఎస్సీలకు ఉన్నాయి.

అందులో ఒకటి బంజారా బిడ్డకు, ఒకటి ఆదివాసి బిడ్డకు ఇచ్చాం.

మూడు ఎస్సీ స్థానాల్లో కూడా సామాజిక న్యాయాన్ని పాటించాం.

మొత్తం 12 స్థానాల్లో 50 శాతం సీట్లు బీసీలకు ఇచ్చాం. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మేమే ఎక్కువ మంది బీసీలకు సీట్లు ఇచ్చాం.

ప్రభుత్వ రంగ సంస్థలు అడ్డికి పావుషేరుకు అమ్మవద్దంటే బీఆర్ఎస్ ఉండాలె.

ఇద్దరు ఎంపీలు ఉన్నప్పుడే తెలంగాణను సాధించాం.

మీరు 10-12 సీట్లు ఇస్తే మళ్లీ కేసీఆర్ గారు రాష్ట్రంలో రాజకీయాలను శాసించే పరిస్థితి ఉంటది.

కార్మికులు, ఆటో డ్రైవర్లు గట్టిగా అనుకుంటే 12 సీట్లు రావటం కష్టం కాదు.

హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతం చేయవద్దంటే బీఆర్ఎస్ ఉండాలె.

గోదావరి నీళ్లను మన అవసరాలు తీరకుండా మళ్లిస్తామంటే అడ్డుకోవటానికి బీఆర్ఎస్ ఉండాలె. రిజర్వేషన్లు, ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన రిజర్వేషన్లను రద్దు కాకుండా ఉండాలంటే బీఆర్ఎస్ ఉండాలె.

బీజేపీ గెలిస్తే సింగరేణి, మహారత్నాలు ఇలా అన్ని అమ్మేస్తాడు.

కులాలు, మతం, జాతి పేరిట కొట్లాడుకుంటే మన దేశం ముందుకు పోము.

వాటిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసే సన్నాసులకు కచ్చితంగా బుద్ధి చెప్పాలె.

అరచేతిలో వైకుంఠం చూపిన రేవంత్ రెడ్డి, పదేళ్లు మోసం చేసిన బడే భాయ్ కి బుద్ధి చెప్పాలె.

మనం చేసిన పనులు చెప్పుకోలే. సోషల్ మీడియా లో ఎవడెవడో తప్పుడు ప్రచారం చేస్తే తలపాడు చేసుకున్నాం.

## బీఆర్ఎస్ బిజెపిలు వికలాంగ ద్రోహులు

**లోక్ సభ ఎన్నికల్లో వాటికి తగిన గుణపాఠం చెప్పాలి**
**వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**
**రామ సహాయం రఘురామారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి**
**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్**



ఖమ్మం ప్రతినిధి మే 1 (ప్రజాబలం) ఖమ్మం బిజెపి బిఆర్ఎస్ లు వికలాంగ ద్రోహులని వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఆరోపించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జిల్లాలో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులకి,వితంతువులకి, వృద్ధులకు, గీత కార్మికులకు మొట్ట మొదటిసారిగా పెన్షన్లను అందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని గుర్తు చేశారు. వికలాంగులకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమని అంతే కాకుండా వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు 35 కేజీల అంత్యోదయ కార్డు ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. వికలాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ప్రత్యేకంగా లోక్ సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆరు అంశాలను వికలాంగుల కోసం ప్రకటించారని కాంగ్రెస్ ను గెలిపిస్తే ఆరు అంశాలు కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు వికలాంగుల పై వివక్ష ను తొలగించడానికి ఆర్టికల్ 15, 16నీ సవరించి రాజ్యాంగ సవరణ ద్వారా అదనపు అంశాలు చేర్చి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఛత్తీస్ ఘడ్లో కాంగ్రెస్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇచ్చిన మాదిరి దేశవ్యాప్తంగా వికలాంగుల కి రిజర్వేషన్లు ఇస్తామన్నారు బ్రెయిలీ స్క్రిప్ట్, సైన్ లాంగ్వేజ్ లను అధికారిక బాషాలుగా గుర్తిస్తామని తెలిపారు.వికలాంగుల హక్కుల చట్టం 2016 నీ సంపూర్ణంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రైవేటు,ప్రభుత్వం భాగస్వామ్యంతో వికలాంగుల జీవన భద్రత %డ% సంరక్షణ కి అనేక పథకాలు అమలు చేస్తామన్నారు అంగ వైకల్యం ఉన్న విద్యార్థులకి మెరుగైన విద్యను,ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకి ప్రత్యేక విద్యను మెరుగు గా అందించడం కోసం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లు సైతం ప్రారంభించి విద్యను మెరుగు పరుస్తామని తెలియజేశారు. 10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి బిజెపి, బీఆర్ఎస్ లు వికలాంగులకు చేసింది ఏమీ లేదని అన్నారు. కెసిఆర్ ఏనాడు ముఖ్యమంత్రి హోదాలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం హాజరు కాకుండా వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో మిత్రులు బొమ్మ కంటే మహేందర్ రావుల రామ్మోహన్ ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ని ఎత్తేసి శ్రీ శిశు సంక్షేమ శాఖల విలీనం చేసిన నీచపు చరిత్ర కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి వికలాంగుల అభివృద్ధికి దోహదం చేయాలని ఆయన కోరారు. అనంతరం నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వికలాంగుల సంక్షేమానికి రాజకీయ ఎదుగుదలకు హక్కుల సంరక్షణకు దివ్యమైన ఔషధం అని తెలిపారు. పెరిక కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప నిర్ణయం అని అందుకే పెరికలకి మద్దతు కాంగ్రెస్ అని అన్నారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు మొండి చేయి చూపిందని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వీరన్న విజయ సంకల్పయాత్ర-1 చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, విజయ సంకల్ప యాత్రకు చేయడంతో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం తధ్యమని దీమా వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు కుంచెం ఉప్పలయ్య జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగము వికలాంగుల మోటర్ వాహనాలతో భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీని కార్పొరేషన్ చైర్మన్ వీరయ్యతో పాటు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కాంగ్రెస్ జెండా ఊపి ప్రారంభించారు.




## కురుమ యాదవుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ కే
## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



ఖమ్మం ప్రతినిధి మే01(ప్రజాబలం) ఖమ్మం జిల్లా కురుమ, యాదవుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, సింగరేణి పి ఎస్ ఎస్ డైరెక్టర్ దేగల ఉపేందర్, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య యాదవ్ తెలిపారు సింగరేణి మండల కేంద్రంలో యాదవ ప్రముఖుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కురుమ యాదవులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయకపోగా కల్లబొల్లి మాటలతో, గతంలో జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో మాయమాటలతో మోసం చేసి ఓట్లు వేయించుకోవడం జరిగిందని , దాదాపు 50 లక్షల జనాభా ఉన్న కురుమ యాదవులకు కేవలం 3 లక్షల మందికి కంటి తుడుపుగా గొర్రెలు ఇప్పించి, అది కూడా దళారీలు, అధికార పార్టీ నాయకులు, అధికారులు కలిసి గొర్రెలు ఇప్పించడంలో మోసం చేయడం జరిగిందని విమర్శించారు. కురుమ యాదవులకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేసిందని, గొర్రెలకు భీమా చేయించింది, గొర్రెల సంఘాలు ఏర్పాటు చేసింది, ఎన్సీడీసీ స్కీముని ఏర్పాటు చేసింది, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరి కి ఒక లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా ఇప్పించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, బి ఆర్ఎస్ ప్రభుత్వంలో గత పథకాలు నెర వేర్చకపోగా వాటిని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే కురుమ యాదవులకు అభివృద్ధి జరుగుతుందని బి ఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే మురిగిపోయినట్లేనని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ నాయకులు దాసరి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ యువజన అధ్యక్షులు ఆవుల వెంకటేశ్వర్లు, బండారు మోహన్ రావు, పచ్చిపాల వెంకట్ యాదవ్, మద్దె బోయిన మల్లేష్ , పచ్చిపాల యుగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## కుల,మత,ప్రాంతాలుగా,కార్మిక వార్గన్ని చీల్చే కుట్ర

రాజమండ్రి మే 1 కుల, మత,ప్రాంతాలుగా, కార్మిక వార్గన్ని చీల్చే కుట్ర జరుగుతుందని, బ్రాహ్మణీయ,మనువాద,దళారి దోపిడీ పాలక వర్గాల కుట్రలను తిప్పి కొట్టాలని సిపిఐ ( యం ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు.అంతర్జాతీయ శ్రామిక కర్మికా 138 వ మే డే వారోత్సవాల్లో ఎఈబజ( శ్రామిక స్పందన) పిలుపులో భాగంగా రాజమండ్రి లో జరిగిన కార్యక్రమం లో జరిగిన కార్మిక ర్యాలీ,బహిరంగ సభలో సిపిఐ( యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక చరిత్రలో కార్మికుల హక్కుల కోసం రక్తం చిందించి హక్కులను సాధించిన రోజే మే డే అని చికాగో నగరంలో హే మార్కెట్లో మరణించిన కార్మికులకు విప్లవ జేజేలు తెలియ జేశారు ,ప్రస్తుతం అమెరికా సామ్రాజ్య వాదం,కార్పొరేట్ కంపెనీలకు వ్యే తిరేకంగా ప్రపంచ కార్మిక వర్గం సామ్రాజ్యం వదం,కార్పొరేట్ కంపెనీల దోపిడికై మరియు సమసమాజం నిర్మాణం కోసం మీా ఎల్ టెంట్ పోరాటాలు నిర్వహించాలి అన్నారు ,ఒక్క పక్క ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్య వాదం తన ఆయుధాల వ్యాపారం ,తృతీయ ప్రపంచాల దేశాలు తమ చెప్పు చేతుల్లో ఉంచుకునేదుకే దేశాల మధ్య అంతర్యుద్ధం కొనసాగిస్తూ లక్షల మంది అమాయక ప్రజలను ఉద్దలతో పొట్టన పెట్టుకుంటూనే ఉన్నారు ,వియత్నాం,కొరియా, ఇరాక్,లిబియా,యుగోస్లేవియా,అపగనిస్తాన్ మరో పక్కఉక్రెయిన్, రష్యా,ఇజ్రాయేల్,పాలిస్తాన్ మధ్య భయంకర ఉద్దం జరుగు తుందన్నారు.ఈ ఉద్దాలు అని ప్రపంచ పోలీసు ,ప్రపంచ మార్కెట్ తన గుప్పిట్లో ఉంచుకోవడం కోసం అమెరికా సామ్రాజ్య వాదనీ కొనసాగిస్తున్న ఉన్మాదం వీటికి వ్యతిరేకంగా ప్రపంచ కామ్యూనిస్ట్ లు ఐక్య ఉద్యమాలను నిర్మించాలన్నారు ,నరేంద్రమోడీ తన త్యాప దార్లు అందరూ అమెరికా సామ్రాజ్య వాద కంపిణీల కోసమే పనిచేస్తున్నారన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ కార్పొరేట్ కంపెనీలకు అమ్మివేయడం ,అపారమైన ముడిసరుకు కల్గిన అడవులను పెద్ద కంపిణీలకు దారాదత్తం చేయడంఅడవులలో ఉంటున్న ఆదివాసీలను మావోయిస్టుల పెర్ల మీద చంపి వ్యేయడం జైలో వ్యేయడ నీ హక్కుల కోసం పోరతున్న ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తల ను దేశద్రోహం,నక్సలైట్ కేసులు నమోదు చేసి జైల్లో నిర్భందినీ చడం దారుణమని విమర్శించారు.

# సమస్యలపై పార్లమెంట్ ను స్తంభింప జేశా

**ఈ గడ్డ వాసనలో పెరిగిన వాడిని, ఇక్కడే చదువుకున్నా**

**ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉంది**

**కొత్తగూడెం అభివృద్ధి లో తన ముద్ర పుష్కలం**

**భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం 120 లేఖలు రాశా౹ పార్లమెంట్ ను స్తంభింప జేశా**

**జిల్లా గొంతుకనై పార్లమెంట్ లో గళమెత్తా, మీ వాడిని ఆశీర్వదించండి**

**కార్మిక, శ్రామిక వర్గానికి నామ నాగేశ్వరరావు మేడే శుభాకాంక్షలు**

**కొత్తగూడెం ప్రకాశం, ప్రగతి మైదానం , సెంట్రల్ పార్క్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్మాహించిన**

**బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారు**

**బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు**







ఉమ్మడి ఖమ్మం ప్రతినిధి మే 1 (ప్రజాబలం) ఉమ్మడి ఖమ్మం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్, ప్రగతి మైదానం, సెంట్రల్ పార్క్ లో మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక వర్గానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్దించారు ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని వ్యక్తి గతంగా కలిసి తన కారు గుర్తు పై ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు తాను రాజకీ యాల్లోకి రాకముందు పాల్వంచ కేటీపీఎస్ లో పనిచేసిన రోజులను, ఆనాడు కార్మికుల తో , తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి ఉన్న పరిస్థితులను అవగతం చేసుకుని, గతస్మృతులను వారితో పంచుకున్నారు .ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు తనను ఆశీర్వదించి మంచి మెజార్టీ తో గెలిపించి పార్ల మెంటుకు పంపిస్తే పార్లమెంట్ సాక్షిగా ఖమ్మం జిల్లా గొంతుకను వినిపించానని తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, జిల్లా జిల్లా సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావించి సాధించానని చెప్పారు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెండింగ్ విభజన సమస్యలపై గళమెత్తా నని చెప్పారు పార్లమెంటులో రాష్ట్రం నుంచి ఉన్న బిజెపి , కాంగ్రెస్ సభ్యులు ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడలేదని చెప్పారు .కనీసం తాను సాగిస్తున్న పోరాటానికి కూడా సహకరించ లేదని తెలిపారు ఎంపీలందరూ లో తాను అత్యధిక రోజులు పార్లమెంటు హాజరై అందరికంటే ఎక్కువ సంఖ్యలో ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా పుట్టిన జిల్లా ఖ్యాతిని దేశం నలు మూలల వ్యాపింప జేశానని తెలిపారు తాను పార్లమెంట్ లో ఉన్న ఎప్పుడు ఖమ్మం జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు ఈ జిల్లా వాడినైన తనకు పాల్వంచ, కొత్తగూడెం తో ఎంతో అవినాభావ సంబంధం ఉందని, ఈ ప్రాంతంలోనే తాను చదువు కున్నానని చెప్పారు. పాల్వంచలో టెన్త్ వరకు, కొత్తగూడెంలో ఇంటర్ చదివానని , ఇక్కడి ప్రజలతో తనకు అనుబంధం ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు కాపాడగలిగే సత్తా ఒక్క బి ఆర్ ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని చెప్పారు తెలంగాణ ప్రయోజనాలు నెరవేరాలి అన్న ఈ ప్రాంత సమస్యలు పరిష్క రిస్కారం కావాలన్నా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి కెసిఆర్ కు సంపూర్ణ మద్దతుగా నిలవాలని నామా నాగేశ్వరరావు కోరారు భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం పార్లమెంట్ సాక్షిగా ఎంతో పోరాటం చేశానని కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయమై 120 లేఖలు రాసి కేంద్ర మంత్రులను కలిశానని, ధర్నాలు చేసి పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని నిలదీశానని గుర్తు చేశారు అలాగే ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో తన ముద్ర ఉందని చెప్పారు .జాతీయ రహదారి నిర్మాణం లోనూ ,నూతన కలెక్టరేట్ నిర్మాణం లోనూ ,సింగరేణి సమస్యల పరిష్కారంలో పెద్ద ఎత్తున పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీయడం జరిగిందని చెప్పారు. సింగరేణి సంస్థను కేంద్ర కబంధహస్తాల నుంచి కాపాడటం కోసం పార్ల మెంటును స్తంభింపజేసి పార్లమెంట్ లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా లు కూడా చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ ను ప్రైవేటు పరం కాకుండా కాపాడుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ విషయంలోనూ తన ముద్ర ఉందని నామా గుర్తు చేశారు .కొత్త జిల్లా అయిన కొత్తగూడెంలో నవోదయ విద్యాలయం కోసం అలుపెరగని పోరాటం చేశానని నామ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహా లక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకులు మోరే భాస్కర్, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కొట్టు వెంకటేశ్వ రరావు విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకు బాపన ప్రేమ్ దీప్, పాల్వంచ పట్టణ నాయకులు రమణమూర్తి నాయుడు, రేగడి మధు, జవహర్, సింధు తపస్వీ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలే సైన్యం వాళ్ళ ఓట్లే ఆయుధం



రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 01 మే 2024:చెవేళ్ళ పార్లమెంట్ అంతర్భాగమైన మణికొండ ఓటర్ మహాశయులకు "నమస్కారం" ప్రజలే సైన్యం వాళ్ళ ఓట్లే ఆయుధంగా మీ యొక్క అమూల్యమైన ఓటు బ్యాలెట్ లో 1వ నంబర్ వద్ద గల కార్ గుర్తు పై బటన్ నొక్కి అందరి వాడు అయిన బీ.సీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని బీ.ఆర్.ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, మాజీ ఎం.పీ.పీ తలారి మల్లేశ్, పార్టీ అధ్యక్షుడు బుద్ధోల్ శ్రీరాములు, 8వ వార్డు కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్ ల ఆధ్వర్యంలో గడప గడపకు బీ.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని నెక్నెంపూర్, అలకపూర్ తదితర ప్రాంతాలలో తలపెట్టి కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేయడం జరిగింది.

## ఒకటే లెక్క కేంద్రం లో కాంగ్రెస్ పక్క.

## హఫీజ్ మొల్సబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.



70ఏళ్ల భారత దేశం లొ పరిపాలన ఓ లెక్క,9ఏళ్ల మోడీ గారి పరిపాలన ఓ లెక్క, దేశ జనాభ 142కోట్లు ఉంటే దేశం అప్పు 145లక్షల కోట్ల అప్పు చేసిన ఘనత మోడీ గారిది, యాడికి పోయంది ఈ అప్పంతా, ఎక్కడికి పోయినది ఈ లెక్కంతా అంటే సమాధానం మోడీ వద్ద లేదు. సంక్షేమం జరగ లేదు, అభివృద్ధి జరగ లేదు, ఉపాధి దొరకలేదు. విద్య రంగం బాగుపడలేదు, వైద్య రంగం కుంటూ పడింది, ప్రజలకు ధరలు అందుబాటులో లేవు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి, ప్రభుత్వ రంగా సంస్థలు అమ్మ బడుతున్నాయి, ప్రజలు పేదరికం లోకి నెట్ట బడుతున్నారు, కానీ మోడీ మిత్రులు మాత్రం దానికులు అవుతున్నారు, కాబట్టి దేశ ప్రజలు ఈ సారి ఎన్నికల్లో గుణపాఠం చెప్పా దానికి సిద్దంగా ఉన్నారు,

## పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శం



నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం మండల నాయకులు వేముల సైదులు అన్నారు. ఈరోజు కక్కిరేణి గ్రామంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులతో కలిసి మేడే కార్యక్రమం నిర్వహించిన అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య గారి 111వ జయంతి కార్యక్రమాన్ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజలే తన బిడ్డలనుకొని ప్రజాసేవ కోసం పిల్లల్ని సైతం కనకుండా కడవరకు నమ్మిన సిద్ధాంతం కొరకు పోరాడిన కమ్యూనిస్టు నాయకుడు అనీ వారసత్వముగా గా వచ్చిన భూమిని సైతం ప్రజలకు పంచి పెట్టిన ప్రజా సేవకుడు ఎలాంటి ఆడంబరాలకు పోకుండాసైకిల్ పై పార్లమెంట్ కీ వెళ్లి ప్రజా సమస్యల పై ప్రశ్నించిన ప్రజా గొంతుకగా నిలిచి నేటి సమాజంలో అడుగడుగునా అవినీతి కమ్ముకున్న సమాజంలో సుందరయ్య నీ లాంటి నేతలు ఎందరయ్య"అని ప్రశ్నించారు వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నేబోయిన యాదయ్య ,గ్రామ హామాలి సంఘం అధ్యక్షులు తెడ్ల బోర్ర య్య , వేముల వెంకన్న , కోళ్ల గణేష్ , నల్ల ముత్తయ్య , బేక్కంటి రమేష్ , సైదులు , నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా జర్నలిస్ట్ జానిపాషా



ఖమ్మం ప్రతినిధి మే01 (ప్రజాబలం) ఖమ్మం జర్నలిస్టు జానీ పాషాను టేబుల్ టెన్నిస్ అసోసియేషన్లో ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలసాని విజయకుమార్, ఓలేటి సాంబ మూర్తిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగంలో ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న జర్నలిస్ట్ జానీపాషాకు ఈ పదవి వరించడంతో పలువురు హర్ష%శీ% వ్యక్తం చేస్తున్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com